REGD. No. H 18

విడిప్రతి 0-25 పై.

16-6-67 శుక్రవారం

DEVELOP YOUR BODY
★
Use "Chest Expanding Springs"
Ask for all sorts of
"Best Sports Goods"
★
MURTHY AGENCIES
67, Trunk Road [Pogathota]
NELLORE

జయభేరి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 24



16-6-67 నుండి

'TOP-KAPI'
నగలదొంగలు

కలర్‌పిక్చర్

తిరుగుబాటువర్గ ప్రత్యర్థి
తిరుగా మంత్రివర్గ విస్తరణ?

శాసనసభ ప్రస్తుత సమావేశం ముగిసేలోగా
ఇద్దరిని కొత్తగా చేర్చుకునే అవకాశం
బసిరెడ్డి, భానోజీరావుగార్లకు మంత్రిత్వ యోగం?
పార్టీ ఉపనాయకత్వానికి మూర్తిరాజు తిరస్కృతి
ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి ఇంతవరకు కార్యదర్శులు లేరు—
రోడ్డు రవాణా సంస్థకు అధ్యక్షుడూ నియమింపబడలేదు!!

రాష్ట్ర కాంగ్రెస్‌లో ప్రైకి కనిపించినంతటి ప్రశాంతత లేదనడానికి, కాంగ్రెస్ శాసనసభాపార్టీ ఉపనాయకత్వ పదవికి నియమింపబడిన మూర్తిరాజుగారు, ఆగౌరవాన్ని తిరస్కరించడం ఒక తార్కాణం.

క్రితంసారి పార్టీ సమావేశం జరిగినప్పుడు, పార్టీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసే అధికారం పార్టీ నాయకునికి ప్రస్తుతం ఏర్పాటైంది. దీన్ని పురస్కరించుకునే క్రితంవారం బ్రహ్మానందరెడ్డిగారు పార్టీ కార్యవర్గానికి కొందరిని నియుక్తులను చేశారు. ఉపనాయకులుగా నియుక్తులైన ఇద్దరిలో శ్రీ మూర్తిరాజు ఒకరు.



పార్టీ ఉపనాయకత్వాన్ని
తిరస్కరించిన శ్రీ మూర్తిరాజు

తమకీవదవి బాధ్యతనువహించడమిష్టం లేదని ఏర్కొంటూ మూర్తిరాజుగారు బ్రహ్మానందరెడ్డిగారికొక సుదీర్ఘమైన లేఖ వ్రాశారు. ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు ముఖ్యమంత్రి, తమ పరిపాలనా వ్యవహారాలను, పార్టీ వ్యవహారాలను నిష్పక్షపాతంగాను, విచక్షణారహితంగాను నిర్వహించి పార్టీలో సమైక్యత నెలకొనడానికి బ్రహ్మానందరెడ్డిగారు కృషిచేస్తారని ఆశించామని, గత ఐదారుమాసాల్లో జరిగిన సంఘటనలేపి ఇందుకనుగుణంగా లేవని మూర్తిరాజుగారు తమలేఖలో పేర్కొన్నారని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రిగారి నాయకత్వం పట్ల తిరుగుబాటువర్గం నాయకులు సాధారణంగా అవలంబిస్తూ వచ్చిన దోరణికిది అనుకూలంగానే వుందని వేరే చెప్పనక్కరలేదు. రాష్ట్రపతి పదవికై జరిగిన పోటీంగులో కాంగ్రెస్‌వాదులేపలువురు, అందులో ముఖ్యమైన అనుయాయులుకూడా, కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పోటు చేసినసంగతి అందరికీ తెలిసిందే. దాని మూలంగా పార్టీలో క్రమశిక్షణ యేలా లోపించిందో ద్యోతకమవుతుంది. ఇవన్నీ ప్రస్తుతం మంత్రివర్గాన్ని తొలగింపజేయ తిర్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేని లోటు భానోజీరావుగారిని చేర్చుకుంటే తొలగిపోతుంది. ఇవే మాదుగులనుంది ఎన్నికైన రమాదుమారిదేవి పేరుకూడా ఈసందర్భంలో కొంతకాలం వినవచ్చింది. జూన్ 17 నుంది ప్రారంభంకానున్న శాసనసభసమావేశం ముగిసేలోగా, కొత్త మంత్రుల ప్రమాణస్వీకరణ జరిగిపోవచ్చునని అనుకుంటున్నారు.

అనుయాయులు అధికంగావుంటే వారిని సంతృప్తిపరచడం కష్టం. ప్రైగా ఒకొక్కరు ఒకొక్కవుద్దేశంతో నాయకుని పంచన చేరుతూవుంటారు. వీరి పరస్పర రాగద్వేషాలు నవతుల సంబంధంలాంటిదంటే అతిశయోక్తికాదు. బ్రహ్మానందరెడ్డిగారివట్ల నిజంగా జాలిపడాలేమో. ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘానికి ఇంతవరకు ప్రధాన కార్యదర్శులూ లేరు. రోడ్‌రవాణాసంస్థకు అధ్యక్షుడూలేడు. బాదీబోర్డుకు కాట్టం శ్రీ రామమూర్తిగారిని అధ్యక్షుడుగా నియమించి బ్రహ్మానందరెడ్డిగారు ఇతరొదరిలోనో అసంతృప్తిని జనింపజేశారు. ఇలాంటప్పుడు కాలీను కాలీలుగానే కొంతకాలం కొనసాగిద్దామని బ్రహ్మానందరెడ్డిగారు నంకల్పించినట్లు తెలుస్తున్నది.

క్రితంవారం ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లివచ్చారు. వచ్చిన తరువాత వీరిని కలుసున్న విలేఖరులకు వీరి ఢిల్లీ పౌత్యం సద్యఃఫలితాన్ని ఇచ్చినట్లు పౌత్యకం కాలేదు. రిజర్వుబ్యాంకు ఓవర్ డ్రాఫ్టును తీర్చడానికి కేంద్రప్రభుత్వం రూ. 47 కోట్లు స్వల్పకాల ఋణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికిచ్చింది. దీన్ని తీర్చడానికి కొన్నిటిపై కట్టవలసివుంది. వాటిని కొంతకాలం వాయిదా వేయడానికి, ప్రణాళికలోనం మరికొంత ఆర్థికసహాయం చేయమని అడగడానికి, కేంద్ర ఋణాలపై వడ్డీలను తొలగించమని అర్థించడానికి ముఖ్యమంత్రి ప్రధానంగా ఢిల్లీ వెళ్ళారు. ఇవేవీ ఉపప్రధానమంత్రి మొరార్జీభాయికి అంగీకారయోగ్యంగాఉన్నట్లు కనిపించడంలేదు. ప్రణాళికానిర్వహణకై ఇస్తామన్న సహాయానికిమించి మరొందుకైనా నిధులు కావాలంటే, రాష్ట్రప్రభుత్వాలు స్వశక్తిపైనే ఆధారపడవలసివుంటుందని మొరార్జీభాయి యెప్పుడో స్పష్టపరచారు. తమ రాష్ట్రంలో బియ్యం సబ్సిడీధరకు అమ్మడానికి సహాయపడమని అన్నాదొరై అడిగినప్పుడుకూడా అయన ఈ సమాధానమే చెప్పాడు. ఇతర ముఖ్యమంత్రులడుకూడా ఈవిషయం ఈపాటికి స్పష్టపడివుంటుంది. ఏ పరిస్థితుల్లోను రాష్ట్రాలమధ్య రాజకీయ కారణాలపైన వివక్షణచూపే స్థితిలో కేంద్రంలేదు. కేంద్రం వహించిన ఈ వైఖరిమూలంగా ఈ సంవత్సరం మన ఆర్థికాభ్యున్నతి కార్యక్రమం స్తంభించిపోయింది. రూ 70 కోట్లకుపైగా వ్రణాళికేతర ఖర్చుకాకపోవచ్చును. వాగార్జున సాగర్‌కి అదనంగా రూ. 10 కోట్లు, శ్రీశైలం, కొత్తగూడెం మొదలైన ఇతరప్రాజక్టులకు అదనంగా నిధులులభించడం కంటే హీనవ్యయమే. ఈసంవత్సరం, వచ్చే రెండు సంవత్సరాలకు ఏటా కేటాయించే రూ. 8 కోట్లుకాక అదనంగా రూ. 40 కోట్లు యిచ్చినట్లయితే, ఈప్రాజక్టు మొదటిదశ పూర్తిచేయగలమని ప్రభుత్వం కాపాడుతున్నది. ఈ కోరికతీరేమార్గం కనిపించడంలేదు. వ్రణాళిక సంగతేమిటని ఒక విలేఖరి అడిగితే "ఏమీ ఉత్సాహం కలగడంలేదు బ్రదర్" అన్నారు ముఖ్యమంత్రి!

— —

శుభోదయ ఆటోమొబైల్స్

10/306-బి, రైల్వేఫీడర్‌సారోడ్డు,

నెల్లూరు

అంబేజిడర్ మోటారుకార్లు — బెడ్‌ఫోర్డులారీ — బస్ — చేసెస్‌లు అమ్ముటకు మేము నెల్లూరుజిల్లాకు సబ్‌డీలర్సుగా నియమింపబడినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

★ ★ ★ ★

కార్లు - స్కూటర్లు - వ్యాగన్లు - సూతనవద్ధతులలో అతిత్వరితముగ సర్వీసుచేసి యివ్వబడును.

మిద్దెయిల్లు ఆమ్మకము

పెద్దయిల్లు డోర్ నె. 72 రు, గోవురం పిది – రంగనాయకులపేట – నెల్లూరు. బహిరస్థలము - దేవళము - రైల్వేస్టేషన్ సమీపము. కొనదలచినవారు యింటివద్ద విచారించవచ్చును.

కె. టి. అళ్వారు.

రంగనాయకులపేట — నెల్లూరు

గడియారం పోయింది

మొన్న ఉదయం టౌన్‌హాలువద్దనుండి క్రుంకురోడ్డువిందుగా రిక్షాలోపోతుంటే బేటి గడియారం (Ladies Roled Gold Belfent Wrist Watch) పోయింది. దొరికినవారు దయచేసి "జమీందారైతు"కు చేర్చంది - బహుమానం యిస్తాను.

అన్నపూర్ణాదేవి,

జమీందారైతు — నెల్లూరు

విజయ ప్యూపిల్స్ ట్యుటోరియల్ కాలేజి

348, జవహర్‌లాల్ రోడ్డు – నెల్లూరు.
(వి. ఆర్. కాలేజి సమీపములో)

S. S. L. C., Matric,
P. U. C., VII Form.

విద్యార్థులు 1967 సెప్టెంబరు- అక్టోబరు; 1968 మార్చి పరీక్షలకు హాజరగుటకు సవినివద్ధతులలో నివుణులైన అధ్యాపకులద్వారా శిక్షణొనంగబడును.

బాలికలకు ప్రత్యేక వసతులు గలవు. వీరి నదుపాయములకు ఉపాధ్యాయినులు శ్రద్ధవహింతురు.

ప్రవేశములు మొదలుపెట్టబడినవి. వివరములకు త్వరపడుడు.

మా విజయా కాలేజీమీ విజయానికే నిలయం

శ్రీమతి జె విజయేశ్వరి
Head of the girls Section

శ్రీ కె. రాజరత్నం. B. A, L T.
(Rtd Headmaster
C. A. M. High School,)
PRINCIPAL.

కాకినాడ ప్రి॥ సబుజడ్జి కోర్టులో

S. C. 8 of 61. E. P. 3 of 67.

అంబటి సోమరాజు - సాకిన - గుడివాడ
—వాది – డిక్రీహోల్డరు.

యద్ధ నత్యానందం - సాకిన - గుడివాడ
—ప్రతివాది – జె. డెట్టరు.

ఈ నెంబరు డిక్రికాకి ఇ. పి. 381/1964 నెంబరున బవ్వలయిన వ్యతివాది తాలూకు దిగువ షెడ్యూలు స్థిరాస్తిని 28-6-1967 తేదిన పగలు 11 గంటల లగాయతు పై కోర్టువారి యెదుట యాలము వేయనడును. పాడుకొనదలచినవారు వాదిఅడ్వకేటుగారి ఆపీసులో ఉచితముగా నముకాయిషీ పొందవచ్చును.

షెడ్యూలు :—

తూర్పు గోదావరిజిల్లా, పెద్దాపురం తాలూకా, పెద్దాపురం నబు రి. లో చేరిన గుడివాడ గ్రామంలోని సర్వే నె. 72 రు, యి 16-50 సెంట్లులో యి 0-06 సెంట్లు (242.81 చ. మీ.) స్థలము. అందులో వున్న బంగళా, పెంకుటియిల్లుకు హద్దులు: [తూ] నక్కా మాధవరావు పెంకుటి యిల్లు గ. 15½ లు (14.16 మీ.) [ద] రాజవీధి గ. 10 లు (9.14 మీ.) [వ] రాజవీధి గ. 15½ లు (14.16 మీ.) [వు] రాజవీధి గ. 10 లు (9.14 మీ.) యీ హద్దులమధ్య స్థలం. అందలి పెంకుటిల్లు.

వాది కిమ్మతు రూ. 1500/- లు.
అఫివాగారికిమ్మతు రూ. 1525/- లు.

—చల్లా సీతారామయ్య—అడ్వకేటు.

జమీందారైతు

శ్రీ ప్లవంగ జ్యేష్ఠ శుద్ధ నవమి ★ శుక్రవారం 16-6-1967

అనాగరికం, ఆటవికం!

చైనా కడకు మిట్టు మర్యాద, నభ్యత నంస్కారంలేని అనాగరిక ఆటవిక ప్రవృత్తిగల్గిన దేశంగా తయారైంది. పిచ్చిబుట్టి, శివమెత్తి తల విరియబోసుకొని విలయతాండవంజేసే వీరభద్రుడకు చేరుకున్నట్లున్నది.

వనవిహారంబోయిన చైనా లోని మన దౌత్యాధికారులిరువురిని గూఢచారులుగా జమకట్టింది; అప్పటికెడ్‌గార్డులు వారిని చుట్టుముట్టి హెరావోచేస్తే, వారిపీద చర్యదీనుకోవడం బదులు, వీరిరువురిని బహిష్కరించింది; స్వదేశానికి రావడానికి విమానాశ్రయంచేరిన ఆ ఇద్దరు వారిని రెడ్‌గార్డు రాక్షసబృందంచేత తిట్టి, తన్ని, వానరభటనచేసి, అవమానపరచి పంపించింది. కనీన దౌత్యమర్యాదలు కూడా తుంగలోత్రొక్కి, నభ్యప్రపంచం ముఖాన వుమ్మివేస్తుందనే సిగ్గుకూడా లేకుండా ప్రవర్తించింది ఈ నిర్హేతుక నిష్కారణ ఆటవిక ప్రవర్తనవెనుక దాగివున్న కారణమేమిటో తెలియదు. మరో మారు ఇండియామీద దండెత్తటకు ఇది నాందీప్రస్తావనా?

చైనాలో భారతీయ దౌత్యధికారులకు జరిగిన అవమానం, యావత్తుకంతకూ జరిగిన పరాభవంగా భారతీయులు భావిస్తున్నారు. రోషోద్రేకాలతో, ప్రతీకారేచ్ఛతో యావత్‌జాతి పటపటమని పండ్లు కొరుకుతున్నది. భారతదేశంచే బహిష్కరింపబడిన ఢిల్లీలోని ఇరువురు చైనా దౌత్యాధికారులప్రవర్తనమరీమరీజాతినిరెచ్చగొడుతున్నది. దౌత్యాధికారులను దేశంనుండి బహిష్కరించడం చాలదని అభిప్రాయపడుతున్నది. చైనాకు బుద్ధివచ్చే చర్య పైదైనా తీసుకోవడం అవసరమని గాఢంగా అభిప్రాయపడుతున్నది. అది అనాగరికదేశంతో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవడం కావచ్చు, లేక మరేదైనా కావచ్చుగాని; వారి భాషలోనే వారికితగిన బవాబు చెప్పాలని కోరుతున్నది. భారత ప్రభుత్వం ఈ వర్యాయం బలహీనమైన వైఖరిని అవలంబించదని ఆశిస్తాము. చైనీయుల అనాగరిక, ఆటవిక ప్రవృత్తిని గర్హిస్తున్నాము.

— —

విద్యుచ్ఛక్తి సరఫరా: రైతుల ఆవేదన

వేనవికి, విద్యుచ్ఛక్తికి రైతులంటే ఎందువల్లనో తగనికోవం! రైతాంగంపై వేనవి విరుచుకపడ్డప్పుడే, విద్యుచ్ఛక్తికూడా ఫీష్మించుకొని కూర్చుంటుంది. రెండూ దేరి రైతును అగ్నిపరీక్షకు గురిచేస్తాయి; అనుక్షణము అందోళనను కల్గిస్తాయి. లేకుంటే ఎండలు తీక్షణమయినప్పుడే విద్యుచ్ఛక్తి సరఫరాకుకూడా అంతరాయం కలుగవలెనా?

ఈ సందికలోని పల్లెల శీర్షిక చూడండి– రావూరు, గూడూరు రైతాంగం ఆవేదన తెలుస్తుంది. రావూరుతాలూకానుండి ఇంకా ఇద్దరు ముగ్గురు రైతులుకూడా వ్రాశారు. దీనినిబట్టి పరిస్థితి ఎంతఅధ్వాన్నంగావుండేది అవగాహన చేసుకోవచ్చు.

అధికోత్పత్తికి రైతాంగం ఎంతో వుత్సుకతనుచూపుతున్నది. అందుకు మార్గాలను అన్వేషిస్తున్నది. బావులుత్రవ్వడం, ఫిల్టర్ పాయింట్లు వేసుకొని, గొట్టపుబావులు దింపుకొని – ఒకటికి రెండు మూడు వంటలు వండించుటకు నిరంతరం కృషి జేస్తున్నది. భూమిని బీడుగా పెట్టడం, సంవత్సరంలో ఒక్కవంట మాత్రమే వండించడం నామోషీగా భావిస్తున్నది. అప్పనప్పజేసి సిబిసొకర్యం కల్గించుకుంటున్నది; విద్యుచ్ఛక్తి నదుపాయాన్ని ఒనగూర్చుకుంటున్నది. ఎంతో వ్యయప్రయాసలకోర్చి తోటలు, పొలాలు సాగుచేస్తున్నది. అలాంటప్పుడు విద్యుత్ సరఫరా లేక తమకృషి అంతా నేలపాలై పోతున్నప్పుడు, తమ కష్టమంతా నిష్ప లమై పోతున్నప్పుడు, తమ పెట్టుబడి అంతా నష్టమైపోతున్నప్పుడు, తాము సాగుచేసిన పైర్లు మలమల మాడిపోతున్నప్పుడు రైతాంగం అందోళన చెందడంలో, ఆవేదన చెందడంలో; ఆ అందోళన ఆవేదనల్లో అధికారపట్ల ఆగ్రహపడడంలో అనహజత్వంలేదు; ఆశ్చర్యంలేదు.

రావూరు, గూడూరు పరిస్థితినిగూర్చి విచారించాము. గూడూరు సబ్ స్టేషన్ తలకుమించిన భారమైపోయింది. అందువల్ల రావూరు, కోట వ్యవసాయానికి; గూడూరు మైనింగుకు ఎనిమిదేసి గంటల వంతున కేటాయించి సరఫరా చేస్తున్నారు. అందులో రావూరుకు రాత్రివూట సరఫరా అవుతున్నది. గూడూరు సబ్ స్టేషన్ శక్తి పెంచబడుతున్నది. వారం రోజులలోనే ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా మామూలుగా రోజంతాజరిగే విధంబుంది– ఇదీ అధికారవర్గాలనుండి తెలుస్తున్న సమాచారం. గూడూరు సబ్ స్టేషన్‌లోని ట్రాన్సుఫార్మర్ ఒకటి కావలికి తరలించబడిందని, విద్యుచ్ఛక్తి శాఖాధికారుల ఈ తొందరపాటువల్లనే ఆ ప్రాంతంలో కొరత ఏర్పడిందని కోటనమితి అధ్యక్షుడు వెలిబుచ్చున్నాడు. కావలిలో ట్రాన్సుఫార్మర్ చెడిపోయి, ఐదు గంటకు సరఫరాలేక రైల్వే రాకపోకలకే అంతరాయంకలిగే ప్రమాదస్థితి ఏర్పడగా, గూడూరు ట్రాన్సుఫార్మర్‌ను అక్కడకు విధిగా తరలించవలసి వచ్చిందని అధికార సమాధానం. పిమ్రైతేనేమి రావూరు, గూడూరు రైతులు విద్యుచ్ఛక్తి కోతతో తీవ్రమైన కష్టనష్టాలకు గురియైనారు; నోటి వద్దకు వచ్చిన ఆహారద్రవ్యాలు నేలపాలై పోయాయి.

ఆ ప్రాంతాలలోనేకాదు, నెల్లూరుప్రాంతం కూడా విద్యుత్ సరఫరా విషయానికి గురియవుతున్నది. మరీ వారంరోజుల నుండి సరఫరా అస్థిమితంగావుంది. వేనవిపున్నపైర్లకు, వేయబోయే పైర్లకు కూడా ఈ నమ్మకంలేని సరఫరా నష్ట దాయకంగావుంది. పెన్న నుదాయే విద్యుత్ లిగలు ఇవ్వటి సరఫరాకంటే ముందిన సరఫరాను తరింపజేసేని, నెల్లూరులో సరఫరాకంటే వాడకం ఎక్కువగావున్నదని, నెల్లూరులో సబ్ స్టేషన్ నిర్మాణం తరిగిశేషవ్ వేనవిలో ఈ దుస్థితి తప్పదని తెలుస్తున్నది. నెల్లూరు సబ్‌స్టేషన్ నిర్మాణానికి వచ్చిన లక్షలరూపాయల స్కీము తయారై, అమోదానికై విద్యుచ్ఛక్తిబోర్డుముందు వున్నదనికూడా తెలుస్తున్నది.

చిల్లర అవసరాలకు తగిన వుత్పత్తి వుండికూడా నెల్లూరు మండలీయులు, ముఖ్యంగా పెన్న దక్షిణప్రాంతీయులు విద్యుచ్ఛక్తికి అగచాట్లువడవలసిరావడం శోచనీయమైన విషయం. గత సంవత్సరం జలవిద్యుత్ ప్రాజెక్టులు విఫలమై, రాష్ట్రావసరాలకు నెల్లూరు థర్మల్‌స్టేషన్ విద్యుత్తు తీసుకోబడి, కొరత ఏర్పడింది. ఈ సంవత్సరం సరఫరాచేసే వరికరాల కొరతవల్ల విహితం కలుగుతున్నది. ఒక మోటారు అమర్చుకోడానికి రైతు కొన్నివేలు వెచ్చించవలసి వుంటుంది. అందరూ చేతిలో ధనంవుండి అమర్చుకోరు; అవసరపు పంటలతో తిర్చుకోగలమనే ఆశతో అప్పోసప్పోచెచ్చి పెడ్తారు. విద్యుత్తును నమ్ముకొని సాగుచేస్తారు. మంచి సమయంలో, అత్యవసర సమయంలో అది విఫలమైనప్పుడు రైతు ఎంత క్రుంగిపోతాడో ఆలోచించండి. ఒక్కరైతేకాదు, ప్రతిఒక్క రంగంలోని, ప్రతిఒక్కరిస్థితీ ఇంతే. విద్యుచ్ఛక్తిమీద ప్రజలు అంతగా ఆధారపడివున్నారు. అలాంటప్పుడు, అంతరాయంలేకుండా సరఫరా జరుగుటకు అవసరమైనచర్యలు ప్రభుత్వం తీసుకోలేకపోతే, రైతులనష్టం-ప్రజలకు ఇబ్బంది–అధికోత్పత్తికి విఘాతము కలుగడమేకుంది, వుత్పత్తి అయ్యే విద్యుత్తు ఉష్కదండగగదా! విద్యుచ్ఛక్తి విస్తరణకు పూనుకునేముందు, వున్నది నక్రమంగా సరఫరా అయ్యేట్లు చూడడం అవసరం. విద్యుచ్ఛక్తిబోర్డు, ప్రభుత్వముకూడా విద్యుత్ సరఫరా విషయంలో నెల్లూరు మండలీయులు అనుభవిస్తున్న బాధలను గమనించి, వీటి నివారణకు తీసుకోవలసిన చర్యలను సత్వరం అమలుజరపాలని కోరుతున్నాము. తగిన సాధనసంపత్తిని సమకూర్చునిదే, స్థానికాధికార్లు ఎంతశ్రద్ధగలవారైనా నిస్సహాయులవుతారు.

— —

ఈ వారం విశేషాలు



లెఫ్టకమ్యూనిస్టు అరాచకచర్యల వుద్భోవది రాష్ట్రాన్ని అల్ల కల్లోలం చేస్తున్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ

మనం మొన్నటి అరబ్ – ఇజ్రాయిల్ యుద్ధంలో ఎంత పవ్వలో కాలువేసి వారికి పరాభవంగా కడకు ఈజిప్టు-అరబ్ రాజ్యాలు గుర్రాన్ని, గాడిదను వాకిగాట కట్టివేసి మనకు బుద్ధిచెప్పారు!

మొన్నటి యుద్ధసందర్భంలో అమెరికాతో ఈజిప్టు దౌత్యసంబంధాలు తెగ తెంపులు చేసుకొని, అమెరికాలో తమ వ్యవహారాలు, ప్రయోజనాలు చూచేందుకు ఇండియాను 'గార్డియన్'గా వుండమని కోరింది. దాంతో మన ప్రభుత్వం వుబ్బి తబ్బిబ్బైపోయినట్లయింది కానిలండన్‌తో యిట్లనే దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్న ఈజిప్టు, సిరియాలు యివ్వడు పాకిస్తాన్‌ను 'గార్డియన్'గా వుండమని కోరాయి! గాడిదను, గుర్రాన్ని వొకే గాట కట్టవేయడమంటే యిదిగాక యింకేమవుతుంది? మనం నాబర్‌వైపు గొంతుదించుకుని మాట్లాడి మానం పోగొట్టుకున్నాం. దానికి ప్రతిఫలం-పాకిస్తాన్‌తోనమానంగా ఇండియాను గౌరవించడం! అంతే! బాగా! మన విదేశాంగ విధానానికి యింతకంటే పెద్ద చెంపదెబ్బ యింకొకటెందుకు?

' ' '

తనదాకా వస్తేకాని తెలియదంటారు పెద్దలు. పశ్చిమబెంగాల్‌లో 'హెరావో' వుద్యమాలను ప్రోత్సహిస్తూ, అరాచకానికి పాపులతీస్తూ, 'హెరావో జనకుడు'గా బట్టబయలైన జ్యోతిబసు, ఆయన మంత్రివర్గ సహచరులు ఇప్పుడు ఆ హెరావో బాధితులయ్యారు. ఆ హెరావోలు ఎంత ఘోరంగా వుంటాయో, ఎంత అరాచకంగా వుంటాయో, ఎంత అమానుషంగా వుంటాయో, ఎంత అనాగరికంగా వుంటాయో, ఎంత ఆటవికంగా వుంటాయో, ఎంత రాక్షసంగా వుంటాయో, ఎంత పైశాచికంగా వుంటాయో, ఎంత నీచంగా వుంటాయో, ఎంత హేయంగా వుంటాయో, ఎంత జుగుప్సాకరంగా వుంటాయో, ఎంత భయంకరంగా వుంటాయో, ఎంత దుర్మార్గంగా వుంటాయో, ఎంత పాశవికంగా వుంటాయో, ఎంత దుర్మార్గంగా వుంటాయో, ఎంత అమానవీయంగా వుంటాయో, ఎంత అసహ్య

పగవానికైనావద్దు ఇంతటి పరాభవం!

అరబ్-ఇజ్రాయిల్ గుణపాఠం ఏమిటి?

రష్యామాంద్యానికి కారణం ఏమిటి?

తోకా! తోకా! అకాకా!

పగవానికైనావద్దు అంతటి పరాభవం!

ఇజ్రాయిల్ నాశనమే తన సంకల్పమని నాజర్ నుడివిన క్షణంలోనే అతడి వ్యక్తిత్వ ప్రపంచదృష్టిలో బుగ్గిలోకలిసింది. ప్రపంచమంతా కార్యకలాపాలు, ఏకప్రపంచాభివృద్ధి, ప్రపంచశాంతి వగైరా వ్యవహారాలు నడిచే కాలంలో ఒకర్నొకరు నాశనంచేసుకోవడం అసంభవం.

నాడు సూయజ్‌పై బ్రిటన్-ప్రాన్సులకు తోడుదొంగగా తయారయి ఇజ్రాయిల్ ఈజిప్టు దుంపతెంచవలెనని సంకల్పించింది. దాని సంకల్పం నెరవేరిందా?

అట్లే నేడు నాజర్‌సంకల్పం భగ్నమైపోయింది.

సిరియా ఇజ్రాయిల్‌పై చేసిన దాడులతో ఈసారి ఈ రభస ఆరంభమైనది. సిరియాపై ఇజ్రాయిల్ పగ తీర్చుకున్నది.

తాను ముందుగా దెబ్బతీయకపోతే కూలిపోకతప్పదనే భయంకొద్దీ జాగ్రత్తపడి ఇజ్రాయిల్ దెబ్బతీసి దూసుకపోయింది.

తన భద్రస్థావరాన్ని గ్యారంటీ చేయకపోతే ఆక్రమించిన భూభాగాన్ని వదలడానికిలేదని ఇజ్రాయిల్ అంటున్నది.

అందుకు అమెరికా తోడు పలుకుతున్నది.

• • •

ఐతే, రష్యా ఏమంటున్నది? నాజర్ పాగరణగితే చూస్తూ వూరుకున్నది. సిరియాపై ఆక్రమణమానుకుని ఇజ్రాయిల్ వెనక్కువెళ్లవలెనంటున్నది.

లోకవృత్తం

భద్రతామండలిలో యుద్ధవిరమణచర్చ సాగినపుడు జూన్ నాల్గవతేదినాటి స్థావరాలకు వుభయపక్షాలు తమ శక్తులను వుపసంహరించుకోవలెనని రష్యా కోరింది.

ఇంతకుపూర్వం అమెరికాను బెదిరించింది: 'నీవు దూకితే నేను దూకుతా!' ఇప్పుడు ఇజ్రాయిల్‌నీమను బెదిరిస్తున్నది: 'సిరియానుంచి వెళ్ళు. ఖబడ్దార్!'

• • •

రష్యాపాత్ర అరబ్బులకు ఆశాభంగాన్ని కలిగించింది. ఇండియా ప్రభుత్వపుపాత్ర ఆనందాన్ని కలిగించింది. ఆ ఆనందం నిమిషంలో అంతమై, ఆశాభంగం విపరీతమైనది.

పరులశక్తిపై ఆధారపడి, కలహానికి దిగడం ఎంత ప్రమాదకరమో ఈ రంగంలో వెల్లడయినది.

నిజానికి రష్యా బీల్‌నాంలోకంటే అధికంగా, అత్యధికంగా ఈ రంగంలో ప్రవేశించింది. రష్యా, అమెరికా నౌకలు అతిచేరువగా చేరినవి. ఆ దశిలో పులి-మనిషివలె వుండిపోయినవి.

ఈజిప్టుశక్తులు కొన్ని అమెరికన్‌ఓడల తోలికివెళ్ళినవి. తమ తడాఖా చూపిందనది! కాని, రష్యా - అమెరికాలుమాత్రం తలపడలేదు.

'రివిజనిస్టు రష్యా' 'ఇంపీరియలిస్టు అమెరికా' ఆ రంగంలో చేతులుకల్పినవని మునుపే ప్రకటించిన చైనా ప్రస్తుతం మరీమరీ ఆ ప్రచారమే చేస్తుంది. ఆ ప్రచారం చెవులకు యింపుగావుంటుంది అరబ్బీలకు.

• • •

ఈజిప్టు చైనా-రష్యాల విషయంలో ఒలీనంగా వుండడమే (బహిరంగ ప్రక

—కొరవ 8 వ పేజీలో



కావలి మిత్రమండలి - సినీమాకవి శ్రీ ఆరుద్రను, సినీనటుడు శ్రీ ధూళిపాళను సన్మానించింది. చిత్రంలో ఎడమవైపు ఆరుద్ర, కుడివైపు ధూళిపాళ, మధ్యలో సభాధ్యక్షుడు - చిత్రదర్శకుడు శ్రీ అమంచర్ల శేషగిరిరావుగారలను చూడవచ్చు.

మన కార్మిక సంఘాలు

నిరుపేదలలో సంపన్నులు

మన యిన్నులనమ్మె ఎట్లా వచ్చిందో, అట్లా ఆగింది. కారణం? కార్మికుల యూనియన్ల సంఖ్య పెరిగిందిగాని, నైతికస్థాయి పెరగలేదు.

లైన్‌మీద జరిగే పైసంపాదనను అర్పితంగా అవడానికి ఈ యూనియన్లు కలిసి కృషిచేసివుంటే, యివి కలిసి సాగించిన సమ్మె జయం పొందేది.

ప్రయాణీకులకు బస్సులనడిపేవారిపై ఆదరాభిమానాలుంటే, వర్కర్లబలం విపరీతంగా పెరిగేది ప్రభుత్వం-మేనేజిమెంటు సత్వరంగా లొంగేది.

• • •

ఇంకొక ముఖ్యాంశం యిందులో యిమిడివున్నది. యూ. టి. ఓ. లు తమ కోర్కెలను వెల్లడించగానే ధరవరలను గూర్చిన ఒక నీతిని ప్రభుత్వం స్థిరం చేయవలసివుండెను. ధరవరలను అదుపులోకి తేవడానికి అందరి సహకారంతో విశ్వప్రయత్నం చేయవలసివుండెను.

కేవల కల్పంతలు చాలవండీ!

• • •

కార్మిక నాయకులీ వర్కర్ల గొడవలలో గొప్ప తప్పిదం చేస్తున్నారు. కావలెననికాదు-కాలమానాన్ని గమనించలేక!

Worship of the working class కార్మికవర్గారాధన ప్రపంచ రాజకీయాలలో చాలకాలం నడిచింది. దాని ఫలితం తెలిసివచ్చింది. కాని పాతదోరణి పోలేదు.

వృత్తికి-కులానికిగల సంబంధం నశించినా, ఆధునికయుగంలో యింకా కుల

"దేశద్రిమ్మరి"

తత్వాలను పురస్కరించుకొని పిచ్చివారివలె సంచరిస్తున్నామా లేదా? అవిధంగానే ఏకవర్గ ప్రాధాన్యంతో ఉద్యమాలు నడుపవని చరిత్రబోధించినా, పాతపద్ధతులు వీడలేక మన కార్మికనాయకులు తాము బాధపడి మనలను బాధపెడుతున్నారు.

ఈనాడు ఏవుద్యమాలువచ్చినా అవి Multi-Class అనేకవర్గాలు కలిసినవి అయితేనే నెగ్గగలవు. వర్గాల కలయిక అంటే విరోధివర్గాల కలయిక అని అర్థం కాదు. పోషణపొందే వర్గాలన్నీకలిసి పోరాడితేనే అవి జయం పొందగలవు.

• • •

ఈనాటి సమాజంలో వర్కర్లనేవారికంటె పేదలైనవారు ఎందరో వున్నారు. సంఘకావమ బలము అనే పాతంనేర్చి ఈ వర్కర్లు అనేకరంగాలలో జీతనాతాలను, సౌకర్యాలను మిక్కిలిగాపొంది

—కొరవ 8వ పేజీలో

బిర్లాలపై గొడవ-

ప్రతిపక్షాల వేలాంవెర్రి - కాంగ్రెస్‌వాదులపిచ్చి

మన కేంద్రాన్ని రాజాజీ విడిచిపెట్టడు. తపస్సుచేసి, తమిళనాట తన పట్టు నెగ్గించుకున్నాడు ఆ ఫలితం తనకూ తనవారికీ ఆశ్చర్యాన్ని కలిగించివుంటుంది. ఆ ప్రాంతంలోని కాంగ్రెస్ పరిస్థితికంటె కేంద్రంలోని పరిస్థితి బలహీనమైనది. కావున దీనినికూడా ఎగరగొట్టింది అఖిలభారతస్థాయిలో కాంగ్రెసేతర ప్రభుత్వస్థాపన కీర్తిని గడించవలెనని ఆచార్యులవారు సంకల్పించారు.

ప్రథమంలో ప్రతిపక్షాలను కేంద్రంలో అధికార స్వీకారంకోసం ఉత్సాహపరిపించవలెనని స్వతంత్రపార్టీ స్థాపకులు ప్రయత్నం చేశారు. అత్యంతం యింతలో సఫలమయ్యేట్లు కన్పించలేదు. దానికి ఇంకా సమయం పట్టవచ్చును.

ఈలోగా మిత్రభేదం కోసం రాజాజీ ఉద్యుక్తుడైనాడు. కాంగ్రెస్ మెజారిటీతో ఎన్నికైనప్రెసిడెంటును హెచ్చరిస్తున్నాడు: 'నీవు ఎట్లా ఎన్నికైనా దేశానికి పెద్దవు. దేశాన్ని ఆర్థికంగాముంచివేసే ప్రభుత్వాన్ని పిల్చి, సంజాయిషీకోరి, దానిని తొలగించి, జాతీయ ప్రభుత్వస్థాపనకు దారితీయడం నీ కర్తవ్యం.'

ప్రభుత్వంలో కాంగ్రెస్ వున్నది గనక, దానికి పార్లమెంట్‌లో తాత్కాలిక మెజారిటీ వున్నదిగనక దానితోలికి తాము పోలేదని దేశానికి పెద్దయినవాడు పల్కతాలడు.

అంతేగాక, ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి ప్రతిపక్షాలను సిద్ధంచేయడానికి, సూత్నంగా ఒక కనీస కార్యక్రమాన్ని సూచిస్తూ రాజాజీ విజ్ఞప్తిచేశాడు. అటువంటి కార్యక్రమంపైననే రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు నడుస్తున్నవి.

వరల్డ్‌బ్యాంక్‌వెల్ సలహామీద మన రూపాయ విలువను మన ప్రభుత్వం తగ్గించడం సముచితంకాదని నేటి వరల్డ్‌బ్యాంక్

వారం వారం

దేశద్రిమ్మరి

అధిపతి వుడ్స్ అభిప్రాయపైనట్లుగా వెల్లడైనది.

మొరార్జీ బడ్జెట్ అంశాలను సమర్థించడానికి కాంగ్రెస్‌పక్షంవారే తిప్పలు పడుతున్నారు.

ఇటీవల విదేశీ వ్యవహారాలలో కేంద్రం ప్రదర్శించిన వైఖరి ప్రజలకు సమ్మతంగా లేదనవచ్చును.

ఈ వాతావరణంలో అఘటనాఘటన సమర్థుడైన మాజీ గవర్నర్-జనరల్ గాండివ విజ్ఞప్తి ప్రభావం ఎట్లా వుంటుందో చూడవలసియున్నది.

• • •

కాంగ్రెసు రాజ్యాన్ని క్రిందుమీదు చేయవలెననే వేలాంవెర్రి కాంగ్రెసేతరులకు వుంటే, కాంగ్రెస్‌లోనూ-వెలుపలా మరొక పిచ్చి ప్రవేశించింది.

బిర్లాలు దేశానికి నిజమైన అధిపతులైనారు గనక వారిని దుయ్యబట్టడం తమ పవిత్ర కర్తవ్యమని వీరి సంకల్పం.

బిర్లాలపై వచ్చిన ఆరోపణలు ప్రపంచంలో అనేక దేశాలలో ధనవంతులపై వచ్చినవి.

బిర్లాలవంటివారికి దేశంలోని ఆర్థికవిధానంపై ఆధిక్యం కలిగించిన ఆటాలేమిటివి?

టాటాలపై, ఇంకా అనేక ధనస్వాముల బృందాలపై యింతటి తీవ్రమైన ఆక్షేపణలు రాలేవు.

అనగా, ధనవంతులు కావడంలో తప్పులేదు. తమ పలుకుబడిని వారేవిధంగా వినియోగించారనేది ముఖ్యాంశం.

అట్టి ధనవంతులకు ఆస్కారం కలిగిన దైనం?- ఇదిప్రశ్న.

ఒకవంక కాంగ్రెసేతరుల దెబ్బను కాచుకుంటూ కాంగ్రెస్ నడుస్తూవుంటె, కాంగ్రెస్‌లోని ప్రజ్ఞానిధులే కొందరు బిర్లాల పలుకుబడిలో కాంగ్రెస్ మంత్రులై వున్నారని, ఎన్నికలలో బిర్లాలధనం చాలమంది

—కొరవ 8 వ పేజీలో

రుచికి ★★★ రుచికి

నమ్మకమైన మాంసాహార భోజనం

14 సం॥ లుగా మీ ఆదరాభిమానములను పొందుచూ మాంసాహారములో నమ్మకమనే పేరుతెచ్చి అందరికీ అందుబాటులో నడుచుచున్న

హోటల్ - అంబికా

పొగతోటసమీపం :: నెల్లూరు.

ఇచట పొట్టేళ్ళు - కోళ్ళు - చేపలు - రొయ్యలు - గుడ్లు మొదలగు వాయిటములతో నిపుణతగల పనివారిచే పలురకములైన పదార్థములు తయారు చేయించి సప్లయి చేయబడుచున్నది.

— రేట్లు —

1 మాంసంతో పూర్తిభోజనం 1-20. 2 కూరలతో పూర్తిభోజనం 1-40.
2 కూరలతో స్పెషల్‌భోజనం 1-70. సింగల్ క్యారియరు 2-00.
డబుల్ క్యారియరు 3-00.

ఏ రకమైన పదార్థములుగాని - విడివిడిగా ఇండ్లకు పార్సలుద్వారా పంపబడును.

☞ ప్రతి ఆదివారం స్పెషల్ పలావు తయారుచేయబడును.

ప్రొప్రయిటరు:- ఆత్మకూరు సుబ్బరామయ్య.

ఎండలు ఎండలు ఎండలు!!!

భరించలేక జనం అల్లాడిపోతుంటే ఎండలనుండికూడా హాస్యాన్ని పిండవచ్చు నంటుంది 'శంకర్స్ వీక్లీ'!

''మండుచున్నట్టి మాడుచున్నట్టి
మే మాస మధ్యాహ్నకాలమందేని...''

అని, వశాలి-అంటే మన తిక్కవరపు వశాలిరామరెడ్డిగారు తన-'పిడేలురాగాల డజన్'లో వాకబోట అంటాడు.


ఈ చరణంలో కొత్త విషయమేమీలేదు; రోహిణీకార్తె (మేమాసం) ఎండలు మనకు కొత్తేమీకాదు- ప్రతి సంవత్సరం మనం క్రమంతప్పకుండా చవిచూస్తున్నదే. కాని యీ సంవత్సరంమాత్రం నిజంగానే మండుచున్నట్టి, మాడుచున్నట్టి ఎండలనే మనం

బం. గో. రె.

చవిచూశాం. ప్రతిదఫా యీ ఎండల తారస్థాయి యీ మే నెలలో మూడు నాలుగు రోజులో లేక హోరుమంటే వరసగా వారం రోజులపాటో తీక్షణంగా వుంటుండేది. కాని యీ సంవత్సరం దాదాపు మేనెల అంతా, జూన్ వచ్చేదిదాకా ఒకే పద్ధతంగా యీడ్చికొసింది రొండ.

ఏమిటో యీ నంవత్సరం అన్ని విపరీతాలు చూసినట్టున్నాం. మార్చినెలలోనే మాంచి వడగళ్లవాన చూశాం. మార్చినెల అంతంలో లివ్తకాలంపాటుశీతాకంవంటూడా చూశాం. ఇప్పుడు యీ మేనెలలో యీ మిడిసికాసే ఎండకూడా చవిచూశాం.

ఈ 'మాక్సిమమ్' మే ఎండ తాపానికి జనం కుతకుతలాడిపోయి అల్లాడి




"వద్దురాబాబు ఈ ఉద్యోగం"-ఎండ వేడికి అసురుసురైపోతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్!

పోతుంటే మొన్ననే వెలువడిన 'శంకర్స్ వీక్లీ' సంవత్సరాది సంచిక చూసినతర్వాత యీ మిడిసికాసే ఎండలనుండికూడా హాస్యాన్ని పిండుతూ కార్టూనులను ప్రచురించిందే అనిపించింది. ఈ ఎండలనే వస్తువుగా స్వీకరించి ఆ 'శంకర్స్ వీక్లీ' వేసిన కార్టూన్ చిత్రాలను యీ పేజీలోనే ముద్రిస్తున్నాం చూడండి.

శ్రీశ్రీ ''కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా'' సర్వం కవితామయంగా కనపడ్తే 'శంకర్స్ వీక్లీ'కి సర్వం, కడకు ఎండలుకూడా హాస్యమయంగా, వ్యంగ్యవైభవంగానే కనపడ్డంలో తప్పులేదుకదా! ఒక్కొక్కరి తీరుదిసును అట్లాంటిది మరి!

ఏమైతేనేం యీ మేనెలలో మాక్సిమమ్ ఎండలనే చవిచూసాం ఈఎండ వేడిమికి వడదెబ్బతిని చచ్చినజనం మన వైపు అట్టే వున్నట్టులేదుగాని, ఉత్తరాదిన మాత్రం వడదెబ్బతిని చచ్చినవారు ఎక్కువగానే వున్నట్టు పేపర్లలో వార్తలొచ్చాయి. బీహార్ – ఉత్తరప్రదేశ్ – మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో ఆకలి–క్షామం-ఎగసిపీచే సెగగాలులు- ఈ దెబ్బలకు తాళలేక నిలువునా ప్రాణాలువిడిచిన సన్నజనం ఈదేశంలో వున్నారంటే-అంతకంటే విషాదం ఇంకొకటెక్కడుంటుంది ఎక్కడైనా! ఈ విషాదాన్నుండి శంకర్స్ వీక్లీ హాస్యాన్ని, వ్యంగాన్ని రంగరించకల్గిందంటే ఏమనాలి? ఏడ్పులోకూడా నవ్వించగలగడమే



" బయట ఎండవేడిమి అనేది లేకండావుంటేనా నేనెప్పుడో పార్లమెంటునుండి 'వాకౌట్' చేసివుండేవాణ్ణి!"



"ధరలను అరికట్టాలి! ఎండవేడిమి తగ్గించాలి!!"
— ఒక ప్రతిపక్షీయుని మామూలుధోరణి

గదా! ఈ విద్యలేక నవ్వేహాస్యం వాళ్ళొక్కసారి చార్లీచాప్లిన్‌గారి నటనలో కనపడుతుంది. అట్లాంటిదే ఈ శంకర్స్‌వీక్లీ కార్టూన్లలో అప్పుడప్పుడు కనపడు తుంటుంది.

బెజవాడలో యీయేడు మే నెలలో 'మెర్క్యూరీ' 123 డిగ్రీల ఫారన్‌హీటుకుపోయి యీ పాతిక శతాబ్దపు రికార్డును సృష్టించింది. 118 డిగ్రీలకే అల్లాడిపోయే నెల్లూరువాళ్లం అబ్బా బెజవాడ అనుకొన్నాం! అందుకే అది బెజవాడకాదు 'బ్లేజ్‌వాడ' అన్నాడు స్వర్గీయ సి. ఆర్. రెడ్డి. కడప ఎండల్ను గురించి సి. ఆర్. రెడ్డిగారు వొక జోకుని జోకుకారని చెప్తుండేవారు. ''There are only three seasons in Cuddapah - hot, hotter, hottest''- అని అనేవారట సి. ఆర్. రెడ్డిగారు. కడపలో మూడే మూడు ఋతువులు-ఎండ-ఎక్కువఎండ-ఇంకా ఎక్కువఎండ అని!

—తరువ 10 వ పేజీలో



మొరార్జీ తాపం తక్కువా?— బడ్జెట్ తీక్షణతకు వడదెబ్బతిన్న సామాన్యుడు

పద్యాలు-గేయాలు

గొప్పవాడి స్వాగతం

★ ★ రసిక్ ★ ★

[ఇది చదివిన గొప్పవాళ్ల భుజాలు
తడుముకుంటే రచయిత
ఎంతమాత్రం బాధ్యుడుకాడు]

నేను గొప్పవాణ్ణి
గొప్పవాణ్ణి కాదంటె మరీఅయిన
గొప్పవాణ్ణి.
అలాఅని లోకం ఒప్పుకున్న
గొప్పవాణ్ణి
వొప్పుకోనివాళ్లను నొప్పించి
మరీ ఒప్పించిన
గొప్పవాణ్ణి.
గొప్పవాణ్ణి అయ్యేందుకే పుట్టిన
గొప్పవాణ్ణి.
గోతులు తియ్యడంలో,
కొంపలు కూల్చడంలో,
కుట్రలువన్నడంలో,
గ్రూపులు చీల్చడంలో,
నేనే
నన్ను మించిన
గొప్పవాణ్ణి.
వాగ్దానాల విత్తులునాటి
నోట్ల ఎరువుల తోటి
ఓట్లపంట ఒడినింపుకుని
తేరగా, తీగ్గా, మేస్తున్న
గొప్పవాణ్ణి.
ఓనమాలు నేర్చుకున్నా
నేర్చిన బియ్యే, ఎమ్మేలను
ఓటయ్యలుగా చేసి
గడగడలాడిస్తున్నవాణ్ణి
గొప్పవాణ్ణి–
పదవిపున్న అయిదే ఏండ్లలో
పదితరాలదాక
దర్జాగా బ్రతికేలా
దాచేస్తున్న, దోచేస్తున్న
గొప్పవాణ్ణి–
నగరం నడిబొడ్డున
నా జీవితకాలంలోనే
నాస్మృతి చిహ్నాలను
ప్రతిష్ఠించు కొన్నవాణ్ణి
ప్రతిభగలవాణ్ణి
గొప్పవాణ్ణి–
నా సుస్వాగతం
నాకే వినిపించకుండా
లోలోపల పళ్లునొక్కి
నవ్వుతూమీతో
మాటాడగలవాణ్ణి
అందుకే అయ్యాను
గొప్పవాణ్ణి–

పూరింపరా! విజయ సారథీ! మురళి.

శ్రీ ఎ. సి. మౌళి

గొల్లపిల్లలులేరు, గోపికలులేరు,
వెన్నదొంగా! నేడు వేడుకలులేవు.
అతలరటాతులై గాలికే దిలేసు
లోకమంతా మనక చీకటుల మగ్గేను
ఊదరా! ప్రళయ వాయువుపోసి మురళి.

వల్లవీ వల్లభికి వలపుపాటలుకావు
రాధతో నీ విరహవేదనలు కావు
కాళీయఫణి ఫణాగ్రములపై నర్తించు
తీయదతాండవగాన వాహినులురవళించ
ఊదరా! ఫణి గర్వ భంజనా! మురళి.

అలజడులు మబ్బులై ఆకాశమునిండి
కడగండ్ల వడగండ్ల గాలివానలురేగె
దిమ్మెత్తి కాలమే సొమ్మసిలిపోయేను
యమున గుండియలెండి
ఎగసినది గడిగుండ్లు
పాదరా! పాషాణ పటిమ వరదలుగా.

జలధిగుండియ లావటిలి పొవతేల్చిన
దివ్యకాలునినాటి విజయ శంఖధ్వనులు
నరకాసురుని గుండెలరబగిలి మూర్ఛిల్ల
కార్చిచ్చింటా మరుర్ఘుంప నంకెలచిప్పి
పూరింపరా విజయసారథీ! మురళి.

అవని దడతో భూనభోంతరము కరగి
సుడులెత్తిన తుపాను కడలిలా మరగి
అవనీ తలము ముంచి ఆకాశ మంటి
ఉప్పొంగి పోయేట్టు ఊదరా! మురళి.

వీరకృష్ణుల కీతి పిదికలు లేచి
నుడివి ఈ జగమెల్ల చుట్టుకోకముంది
గొంతెత్తి ఈ ధరాగోళ మా క్రోశింప
వదలరా! నీ సుషిర వాద్య వార్నిధుల!

భువిదిరిగి, దివిదిరిగి, భువనాలు తిరిగి
ఈ అఖండమ్మంత ఏకమై తిరిగి
ఏడిల నందుల విలయశివుడు దిద్దితుగగా
పూరింపరా! పార్థసారథీ! మురళి.

బ్రహ్మాండభాండమే వరమువది భాంతమై
నీ మురళికారావ నీరవం శక్తమై
జ్ఞానమే దివ్య మంథానమై, నవసృష్టి
నవనీతమై, స్వర్గ భవనాలవతరింప,
వెన్నదొంగా! ఊదవేలరా మురళి?

—తరువ 10 వ పేజీలో

★★★ పల్లెలవార్తావళి ★★★

విద్యుచ్ఛక్తి సరఫరా

రాపూరు, గూడూరు రైతాంగంఘోష

బ్రాహ్మణక్రాకసొసైటీ ఎన్నిక-ఒక పిర్యాదు
అన్నంబాక-కానిస్టేబిల్‌పై తీవ్రమైన ఆరోపణ
తాళ్లూరుసమితిలో మంత్రి శ్రీ చెంచురామానాయుడు
జనరల్‌స్టోరుకు శాసనసభ్యుని ప్రారంభోత్సవం!
తర్లుబాడు సమితిలో అవిశ్వాస తీర్మానాల గొడవలు

రావూరు రైతుల గోడు

మాది వెనుకబడిన వాటిలో వెనుకబడిన ప్రాంతం. సోమశిలవంటి ప్రాజెక్టును పొంది నన్యశ్యామలం చేసుకునే అదృష్టం లేకపోయినా, విద్యుచ్ఛక్తిని నమ్ముకొని బావులకు మోటార్లు పెట్టుకొని కాయకష్టంజేసి కొద్దో గొప్పో వండించుకొని బ్రతుకుతున్నాం. వరి, నట్ట, రాగి వగైరా పైర్లకుతోడు; నిమ్మ, గజనిమ్మ వగైరా తోటపైర్లుకూడా పెట్టుకున్నాం. ఎండలు మండిపోతున్నాయి. వుష్కలంగా నీళ్ళు కడితేనే పైర్లు నిలవడం కష్టంగావుంది. అలాంటిది ఇరవైరోజుల నుండి విద్యుచ్ఛక్తి దర్శనమివ్వడంలేదు. రాత్రివేళ కొండు గంటలకొస్తుంది; తెల్లవారేటప్పటికి పోతుంది. పగలంతా వుండనే వుండదు. విద్యుచ్ఛక్తి నరవరా వున్నప్పుడు నీళ్ళు కట్టుకుందామా అంటే దీనికి, కష్టం. పోనీ అట్టయినా తంటాలు పడదామా అంటే పాములవంటి విషకీటకాలాది బాధ; ఈ బాధకు గురియైన వారూ లేకపోలేదు. వూరుకుందామా అంటే మాడిపోతున్న పైర్లను చూస్తే కడువు తరుక్కుపోతుంది. రైతుల అవేదన హృదయ విదారకంగావుంది.

విద్యుచ్ఛక్తి నరవరా ఇలా ఎందుకు వుందో తెలియదు. పగలంగా మైకాగనులకు ఇచ్చి, రాత్రివూట వ్యవసాయానికి పదలుతున్నారని వదంతి. ఇదే నిజమైతే అన్యాయం. విద్యుచ్ఛక్తి శాఖ వారు రైతుల ఆక్రందనలను గమనించి, విద్యుత్ నరవరా నక్రమంగా జరుగునట్లు చర్యలు గైకొనవలసిందిగాకోరుతున్నాము. నరవరా ఇక ఏ మాత్రం లేకపోయినా రైతులు తీవ్రకష్టనష్టాలకు గురికాగలరని, ఈ ప్రాంతం దుర్భర జ్ఞానికి గురికాగలదని మనవి చేస్తున్నాము. — ఒక రైతు

గూడూరు ఘోష

గూడూరుతాలూకా గ్రామాలలో విద్యుచ్ఛక్తి నరవరాకు గత 20 రోజులుగా అంతరాయం కలిగినందువలన వుమారు ఐదువేల ఎకరాల రెండవకారు పైరు నర్వనాశనమైనది. కోటప్రాంతంలో వూర్తిగా విద్యున్మోటారుల సహాయంతోనే తెల్లజేవరి తదితరకారు పైర్లు పండుతవి. విద్యుచ్ఛక్తి శాఖాధికారుల తొందరపాటు నిర్ణయము వలననే యీ యిబ్బంది యేర్పడినది. మరొకచోట ఎక్కడో ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినదని, గూడూరు ప్రక్కన (నంబర్లు 53, 93, 143) దిన్‌కనెక్టు చేయబడినవి. విద్యుచ్ఛక్తిశాఖ అందరను గురించి అధికారుల ఫోన్ వర్తమానము వంపే అవకాశముకూడా లేకుండా పోయింది.

వ్యవసాయపు పనులకు నర్వీస్ కనెక్షన్లు తీసుకొనదలచిన రైతులు విద్యుచ్ఛక్తి శాఖ కార్యాలయాలముందు పడిగాపులు కాస్తూ, అనేక అవమానాలకుకూడా గురియగుచున్నారు.

గూడూరు తాలూకా గ్రామాలలో నిష్కారణంగా విద్యుచ్ఛక్తి కోత పెట్టడము జరిగినదని ముఖ్యమంత్రిగారికి, విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులకు, చీఫ్ యింజనీరుగారికి, జిల్లా కలెక్టరుగారికి తదితర పెద్దలకు టెలిగ్రాంలద్వారా తెలుపుకొనడము జరిగింది. వెంటనే యీ పాంతంలో విద్యుచ్ఛక్తిశాఖలో జరుగుచున్న అందరలను తొలగించి రైతాంగం బాధలను నవారించవలసిందిగా కోరుతున్నాము. —నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి.

బ్రాహ్మక్రాక సొసైటీ

అన్ని కులాలకు చెందిన 5 వేల జనాభా కలిగి, మూడు గ్రామాలకు నంబంధించిన ఈ నహకారనంఘ పాలకవర్గ వునరుద్ధరణలో ఒక కులంవారే వద్దారని, ఇది అన్యాయమని, అన్నికులాలకు ప్రాతినిధ్యం వుండని పినంఘమూ విడయవంతంగా నడవదని ఒక నాయకుడుగాడు వ్రాస్తున్నారు. పోర్టరీ నంతకాలతో కొత్త నభ్యులను చేర్పించారనే తమ పిర్యాదును విచారణ చేయకుండానే ఎన్నిక జరిపారని కూడా వారు ఆరోపిస్తున్నారు.

నభ్యులను చేర్పించడంలో, ఎన్నిక-జరపడంలో లోపాలుంటే ఎత్తిచూవవచ్చు; అక్రమం జరిగివుంటే అందోళన చేయవచ్చు; న్యాయం పొందుటకు వలుకు బడివుంటే రాజకీయంగా, లేకుంటే కోర్టు ద్వారా ప్రయత్నించవచ్చు. ఇంకా, నహకార నంఘంలో గ్రామంలో వలుకుబడి గలిగి, గ్రామస్తుల గౌరవాభిమానాలకు పాత్రులై, నిర్దుష్టంగా నడవగల వారికి స్థానం వుండడం మంచిదని నూచించవచ్చు. కాని ఇంకా కులాల వారీ ప్రాతినిధ్యానికి వాదించడం నమంజనమా అని మా ప్రశ్న. రాజకీయ నాయకులనెత్తి, కులతత్వానికి ఇంకేదైనా రూపమిచ్చి, మంచి రంగువూసి వాదించినైనా వాదిస్తే దానికైనా కాసుండునుగదా! వీరికి అదీ తెలిసినట్లులేదు.

పైమైనా ఈ సొసైటీ ఎన్నిక నక్రమంగా, నిష్పాక్షికంగా జరిగిందో లేదో నహకారశాఖవారు విచారించడం కాసుంటుంది.

—కొరవ 12 వ పేజీలో

చక్కెరకు కట కట!


నూళ్లూరుపేటలో రు 4 లు
కనిగిరిలో రు 3 లు

చక్కెరకు కటకటగా వుంది. మామూలు వాడకానికే కొరతగా వుంది; దానికితోడు పెళ్లిళ్లసీజను. ప్రజలు ఇబ్బందులపాలై పోతున్నారు. కంట్రోలుధరకు దరవే గాని, బయట మార్కెట్‌లోమాత్రం కొల్లలుగా వుంది; అయితే ధర మాత్రం రెట్టింపు!

నూళ్లూరుపేటలో విశకాబోలు రూ 4 లని; కనిగిరిలో కిలో రూ. 3 లు వంతున అమ్ముతున్నారని వ్రాస్తున్నారు.

కలెక్టరుగారూ! చక్కెర వంపకం యెట్లావుందో కాస్త విచారించండి సార్!!

RAMCO శీమెంటు రేకులు
అతిశ్రేష్ఠమైనవి
— స్టాకిస్టు —
యం. పెంచలయ్యశెట్టి అండ్ బ్రదర్స్,
నంతపేట — — — నెల్లూరు



ఒంగోలు మునిసిపల్ ఫిల్టర్‌బెడ్‌కు మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారు ప్రారంభోత్సవం జరిపారు. చిత్రంలో ఎడమనుండి కుడికి: పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కృపారావు; మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ కె. రామనాథం; సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ ఎం. వి. ఉస్మాన్; జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా నారపరెడ్డి; శాసనసభ్యుడు శ్రీ వి. సి. కేశవరావు; మంత్రి శ్రీ చెంచురామానాయుడు.

లబో – దిబో 7

సబ్సిడీబావుల బాధలు-
త్రవ్వినవారికి డిమాండు,
త్రవ్వనివారికి ఏమీలేదు!

[మళ్లీ కాలాకాలానికి యీ లబోదిబో శీర్షికక్రింద వొక పాతకథను తన బాధలను వెళ్లబుచ్చుకుంటున్నాడు. రామరాను యీ ప్రభుత్వంయొక్క, ప్రభుత్వాధికారుల యొక్క అవక తవక చేష్టలవల్ల సామాన్య ప్రజానీకం ఎట్లా బాధలమయమై పోతున్నదో యీ లేఖ కొంతకుకొంత అద్దంపట్టి చూపుతున్నది చదవండి. —సం.జ.రై]

కనిగిరి తాలూకా నంగతి తెలియని వారుండరు, ఈ కాలాకాలో కపిలబావులు త్రవ్వించాలంటే కనీసం 3-4 వేలైనా ఖర్చు చేయాల్సివుంటుంది. ప్రభుత్వం ఇచ్చేరు 750లనబ్బి డీ క్రింద తోనివేసినా తన సొంతడబ్బు అంతకు నాలుగింతలు వ్యయపర్చుకోక తప్పదు.

అనలు ఆ 750 రూపాయలు రైతు వద్దకు వచ్చేనరికి మిగిలేది 5-6 వందలు మాత్రమే. కొందరు రైతులు, రైతుల పేరుతో మోతుబరీ అసాములు తాత్కాలిక అవనరాలకు బావులపేరుతో యీ నబ్సిడీల్ను, ఋణాల్ను నంపాదించి మరల కొంతకాలానికి వడ్డీతో వూర్తి మొత్తాల్ను చెల్లించే వారెందరో వుంటారు. పైమైతేనేం అవనరమైన ఆసామికి లభించక, అమాంబాపతు అసాములకు లభించి నద్వినియోగానికి బదులు దుర్వినియోగంపాలవుతున్న నందర్భాలెన్నో వుంటాయి.

కాని నిజంగా బావితో అవనరంవుంది, నకాలంలో త్రవ్వించి పైరు పెట్టుకుని వండించే రైతుల్నుసైతం త్రవ్వించినివారి లిస్టులోచేర్చి అనవనరంగా బాదించే ప్రభుత్వ చర్య ఏమని శలవరసెనో అర్థం కావడం లేదు.

నేను 1962 నంవత్సరంలో వొకబావికి 750 రూపాయలు తీసుకుని వొక నంవత్సరంలోగానే బావిని పూర్తిచేసివున్నాను. వచ్చిన ఆఫీసర్లు తనిఖీలు చేసుకుని పూర్తియైనట్లు తమ రిపోర్టులు తమ పైఅధికారులకు అందించివున్నారు. ఇన్ని జరిగిన తర్వాత వున్నట్టుండి మొన్న మార్చి 4 వ తేదిన నాలుగువందలా తెల్ల్యాయినాలుగు రూపాయల ఇరవై ఐదు పైనెలకు డిమాండు నోటీను వచ్చింది నాపేర. విచారించగా వొక్క నాకేగాదు, నావంటివారెందరికో-అంటే బావులుత్రవ్వించిన వారికెందరికో-యిటువంటి నోటీసులు వచ్చినట్లుతూడా తెల్సింది!

ప్రస్తుతం రిసిన్యూఅధికార్లకు ఇస్తు వసూళ్లు-జమాబందీవస్తుతప్పిపోయి ఇతర పన్ను లమించని కారణంగా కాలంగుజ్జాన్ని గాడిదను వొకే గాటనకట్టేసి ప్రజలను వాపా యిబ్బందుల పాల్జేస్తున్నారు. 3.4 వేల డబ్బు వ్యయవర్చిన

—కొరవ 11 వ పేజీలో

టెండరు నోటీసు

బుచ్చిరెడ్డిపాళెం గ్రామ పంచాయతి కార్యనిర్వాహక అధికారిచే దిగువ నుదహరించబడిన పనికి సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టుదార్ల వద్దనుండి 24-6-67 తేది సాయంకాలం 4 గంటలలోగా తీసుకొనబడును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయుకాలంలో అడిగి తెలుసుకొనవచ్చును.

పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తము	చెల్లింపవలసిన ధరావతు
(1) బుచ్చి - చెన్నూరిరోడ్డుకు గ్రావెల్ మెటలురోడ్డు వేయుట.	రూ. 17,000/-	రూ. 850/-
పని పూర్తిచేయుకాలము	31-11-1967 తేది లోపల.	

పి. రామసుబ్బారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - బుచ్చిరెడ్డిపాళెం పంచాయతి.

నెల్లూరు వుచ్చిల్లో విలక్షణుడు

శ్రీ వి. సి. ఆరోగ్యం

శ్రీ వి. సి. చికిత్స పొందుతున్నారు. 17 వేది హైదరాబాదుకు పోవాలనే ప్రయాణం మానుకున్నారు. తిరగకూడదని, మాట్లాడకూడదని, పూర్తి విశ్రాంతి అవసరమని డాక్టర్ల సలహా. "డాక్టర్లు మాట్లాడవద్దంటారు. నేను మాట్లాడకుండా ఎట్టుండేది?" అని నందర్నాభిమానులతో వి. సి. చరితావం. వరామర్శకు వచ్చి పోయేవారి సంఖ్య ఎక్కువగావుంది; వి.సి. మాట్లాడడమూ ఎక్కువగానేవుంది. తిరగడంమాత్రం తగ్గించినట్లుందిగాని, ఇటీవల మీనంబాకం విమానాశ్రయంవరకు పోయి వచ్చారట హాస్పిటల్‌లో చేరినప్పటికంటే ఇప్పుడు బాగున్నాడని నిన్న చూచివచ్చిన ఒకరు చెప్పారు.

వి. సి. మాటలు తగ్గించాలంటే, చూడడానికి పోయేవారు తగ్గడం అవసరం. అపని మనంచెయ్యగలిగితే వారు ఇంకొంత త్వరగా కోలుకుంటారు.

శ్రీ వేమయ్యకు గుండెపోటు

ఇటీవల అనారోగ్యంతో నర్సింగు హోంలో చికిత్స పొందుతుండిన కావన నభ్యుడు శ్రీ నర్రా వేమయ్యగారికి నిన్న గుండెపోటువచ్చి, పెద్దాస్పత్రిలో చేర్చబడినారు. శుక్రవారం వుదయం విచారించగా వారి పరిస్థితి నిన్నటికంటే కొంత మెరుగని తెలిసింది.

శ్రీ వేమయ్య కమ్యూనిస్టేగాని; కమ్యూనిస్టుగా వుండతగని శాంతస్వభావి; అన్ని వర్గాలతో, అందరివ్యక్తులతో స్నేహసౌహార్దంగా మెలిగే నంయమన దృక్పథంగల వ్యక్తి. తన రాజకీయవ్యతిరేకుల అభిమానాన్నిగూడా పొందగలిగినవ్యక్తి. జీవ వంతమైనచర్చలు, వృద్ధులు, ప్రజాసాన్ని హిత్యంతో నిర్విరామంగా వనిచేస్తూ శాసన నభ్యత్వానికి పార్థకతనుగూర్చే కొద్ది మందిలో ఒకరు. వేమయ్య నత్వరం కోలుకొని, ప్రజాసేవారంగంలో మామూలుగా పనిచేయగలగాలని మా అకాంక్ష.

జిల్లాకు బియ్యం కొరత

ఎక్కడో బీహారు, మధ్యప్రదేశ్ ప్రమ మంటున్నాము; కేరళలో కొరతంటున్నాము; వాటన్నిటికీ బియ్యం నరవరా జేసే నెల్లూరుజిల్లాలోనే బీభత్సకరత పీర్పడుతుందా మీమిటి?

ఇప్పుడు నెల్లూరులోవున్న బియ్యం నిల్వలుచూస్తే ఆ పరిస్థితి తప్పదేమోనని పిస్తుంది. గతనంవత్సరం ఈ నమయంలో 17 వేల టన్నులు నిల్వవుంటే, ఇప్పుడు 3 వేల టన్నులు మాత్రమే వున్నాయి. వ్యాపారస్తులు – మార్కెటింగుసొసైటీవద్ద పేరి మరో 4 టన్నులు వుండవచ్చు. అంటే ఇవ్వాళ మొత్తం 7 వేల టన్నులుమాత్రమే వున్నాయన్నమాట. మనజిల్లా అవనరాలకు నెలకు 1500 టన్నులు కావలసివుంటుంది. అంటే ప్రస్తుతం 4 నెలలకు నరిపోయే పత్యంమాత్రం వున్నాయన్నమాట. అంటే అక్టోబరు, నవంబరు, డిసెంబరు మానాలలో కొత్త-పాత మధ్య బియ్యానికి కట కటలాడిపోవలసి వస్తుందన్నమాట!

ఈ పరిస్థితి ఎందుకు కలిగిందీ అంటే; మద్రాసుకు పోయిన మన ముఖ్యమంత్రి గారికి, అన్నాదురై అంతటివాడు నవరి వారంగా వచ్చి స్వాగతమిచ్చి, పుష్పమాలలతో ముంచెత్తి, హారతి పట్టేనరికి; బ్రహ్మానందరెడ్డిగారు వంతుపాంతరంగులై ఒక వరం పారేశారట. ఏమని? మద్రాసుకు కావలసిన నెల్లూరుబియ్యం నప్లయి చేస్తామని. ఆ ప్రకారమే 12 వేల టన్నులు ఎగుమతయ్యాయి. గత నంవత్సరం 3 వేల మాత్రమే పంపబడ్డాయి. దొంగతనంగా రవాణా అయ్యేవి వుండనే వుంటాయి గదా! ప్రొక్యూర్‌మెంటు చేయడానికి రైతులవద్ద తగినంతగా నిల్వలు లేవు; ఇనవరిలోనే మంది ధరవుండినది కాబట్టి రైతులు అమ్మేనుకోవడం జరిగింది. అందువల్ల ప్రొక్యూర్‌మెంటుకు శేనర్లు వగైరాలు దొరికితే దొరక వలసిందేగాని, మొలగొలుకులు దొరకవు. ఈ పరిస్థితుల్లో గడ్డుమాసాలు ఇంకెంత గడ్డుగావుండబోతాయో చెప్పలేము. జిల్లా అవనరాలను గమనించకుండా ప్రభుత్వం బియ్యాన్ని బరాయి రాష్ట్రానికి తరలించడం అక్షేపణీయమైన విషయం. ఇప్పుడే జాగ్రత్తపడి నిల్వలను పెంచే మార్గం చూడవలసిందిగా కలెక్టరుగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

దొంగనంటరుధర

నెల్లూరు, కోవూరు తాలూకాల్లో ఇటీవల విశేషంగా వ్యాప్తిలోకివచ్చిన ధాన్యపురకం దొంగనంబర్లు (6522). ఈ నంవత్సరం మొలగొలుకులు అడుగుకు ఈరకం ఎక్కువగావేశారు; బాగ పండిందికూడా. ఇది లోబనానికి బాగువుంటుందని, మొలగొలుకుల్లో బాగకలిసిపోతాయని అంటారు. అందువల్లే దీనికి శేనర్లధర(రూ 387-50) నిర్ణయమైనా, బి.కె.ఎం. ధర (రూ 420) అమ్మింది. ప్రభుత్వం దీనికి ప్రత్యేకంగా ధర నిర్ణయించినకారణంగా, మిల్లర్లు శేనరి ధరకే కొంటున్నారట. ఇది అన్యాయం. రైతు పక్షపాతియైన తిమ్మారెడ్డిగారి హయాంలో ఇట్లా జరగడం మరీ అన్యాయం. వంటవచ్చిన ఈ నమయంలో ధర నిర్ణయించకుండా తర్వాత నిర్ణయిస్తే అది వ్యాపారులకు లాభసాటిగా వుంటుందిగాని రైతునష్టపోతాడు. తక్షణం ధరనిర్ణయించి రైతుకు నహాయపడవలసిందిగా కోరుతున్నాము.

అగ్రహారామా?- నరకకూపమా?

ఇంతవరకు సెంట్రల్ బ్యాంకు వెనుక గాంధీజీ పేరుతోవుండే పవిత్ర నుబ్రహ్మణ్యస్వామిదేవాలయప్రాంతం మోకాటిలోతు మురికినీటితో నరకప్రాయంగా వుండేది. ఇప్పుడు ల్యాండు మార్టిగేజ్ బ్యాంకివుండే కాసుశెలవారి అగ్రహారం దానికితోడైంది. వీధి ముదుగునీటి నిలయంకావడమటుంచి, పాత ఇళ్ళకంటాళ్ళు ఆసీను వెనుక కాల్వ మంది ఎగబిమ్మే దుర్గంధం అచ్చట కాపరాలుంచేసేవారి ప్రాణాలు తోడేస్తున్నది. ముక్కులు-నోరు మూసుకున్నా, లోపల ప్రవేశించి తిక్కవుట్టిస్తున్నది. సిమెంటు గోడలుకట్టిన ఈకాల్వను మూసివేస్తే, పాడులకు ఈ దుర్గతి తప్పిపోతు గదా.

పాఠశాలా?- పాప పంకిలమా?

కాసుశెలవారి అగ్రహారమంటే క్షావకం వస్తున్నది. ఇక్కడొక మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలవున్నది. తనబిడ్డను చేర్పుటకు పోయిన ఒకతండ్రి ఈ పాఠశాల భవనదుస్థితినిచూచి నెత్తి నోరు బాదుకుంటూ చెప్పాడు. ఇది పాఠశాలకాదు, నెల్లూరుపౌరులు చేసుకున్న పాపానికి ప్రతిబింబం అన్నాడు అవేదనతో. నేలకు గచ్చులేదు; గోడలకు పూతలేదు; సూర్యచంద్రులు కాండవిస్తుంటారు; పాములు, తేళ్లు పుట్టలకు కొదువలేదు; నేడో రేపో బిరిగి పిల్లల నెత్తినబడే స్థితిలోవుంది-అంటాడు. ఈ స్వతంత్ర భారతదేశంలో, భావిపౌరులను పనేవారు ఇలాంటి భూతగృహాల్లోనా చదువుకోవలసింది అని ప్రశ్నిస్తాడు. ఈస్కూలు, అజంట్లో నలభైపిల్లనుండి వుందట.

ఏమండీ, మునిసిపాలిటీవారూ! అతండ్రి అవేదనను అర్థంచేసుకుంటారా? నత్వరం వీధైనావర్య దీనుకుంటారా?

గాంధీజీకి వెలుగు

వట్టణ అందానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాడు; మంది మార్బులను భద్రపరుచుకుంటున్నాడు – మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ మూర్తుజా. తెలంగాణావాడు కాబట్టి సౌందర్యప్రియుడే కాదు; ఉర్దూ నంస్కృతి వరుడుకూడా!

ట్రంకురోడ్డు కూడలిని (బ్యాంకు రమివంటి) విశాలం చేయడమేకాదు; గాంధీజీ విగ్రహానికి స్థానబలం కల్గించి, చక్కని బ్రాకెట్‌మర్యాదనిచ్చింది, వ్యర్థకాల్టుఅమర్చి, విగ్రహాన్ని దీప్తివంతం చేశారు. ఇంకా యిలాంటి చర్యలు కొన్ని తలపెట్టినట్లున్నారు. దీనికి శ్రీ మూర్తుజా అభినందనీయుడు.

అదినరే; దాదాపు లక్షరూపాయలు ఖర్చయినా, కాన్ర విశాలమైనదనుకున్న నెల్లూరు నార్తుబస్టాండు, మళ్ళీ మొదటికి వచ్చిందేమిటి? అడవిగా, అరాజకంగావుంది. ఒక్కసారి చూడమని స్పెషల్ ఆఫీనరు గారిని కోరుతున్నాము. దుస్థితిలో, మరీ మరీ దుస్థితిలో వున్న రోడ్లు అనేకం వున్నాయి. వాటి విషయంలోకూడా శ్రద్ధ వహించమని మనవి.

సెంట్రల్ బ్యాంకుకు ఐ. ఎ. ఎస్. ఆఫీసరు

నెల్లూరు సెంట్రల్ బ్యాంకుకు ఎన్నాళ్ళ నుండో ఐ. ఎ. ఎస్. ఆఫీనర్ను వేయాలనే ప్రభుత్వ పంతం యిన్నాళ్లకు నెగ్గినట్లున్నది. హైదరాబాదు నచివాలయరంగంలో వుంటున్న శ్రీ ప్రేమలు అనే వొక ఐ. ఎ. ఎస్. ఆఫీనరు నెల్లూరు సెంట్రల్ బ్యాంకుకు స్పెనల్ ఆఫీనరుగా నియమించబడ్డారు. వారంరోజుల క్రితమే చార్జిటీనుకోవల్సింది, యింతదాక అంతులేదు ఆయన. నెల్లూరు బ్యాంకు అనేకలకి భయపడిపోయాడా? ఈయనరాకుంటే మరొక ఐ.ఎ.ఎస్. ఆఫీనర్ను వేస్తారేమోచూద్దాం. వచ్చే అధికారి యాశిధిలశల్యమైవున్న సెంట్రల్ బ్యాంకుకు కాస్తయినా వూపిరిపోయగలుగుతారా?

హైకోర్టులోరిట్

శాసనమండలి నభ్యులైన శ్రీ అప్పికట్ల బోసెఫ్‌గారు నెల్లూరు జి. వ. నభ్యులుగా పాల్గొనే దానికి వీలులేదనికోరుతూ హైకోర్టులో రిట్ వేయబడింది. స్టే ఇవ్వబడలేదుకాని రిట్‌మాత్రం అడ్మిట్ చేసుకోబడింది. నెల్లూరు జి. వ లో బలాబలాల పరిస్థితిదృష్ట్యా యీ 'స్టే'కు విశేష ప్రాధాన్యమేవుంది.

చట్టమెట్టున్నదో ఏమోకాని- జిల్లాయేతరులకు జిల్లానంఘాల్లో స్థానమిప్పించే నంప్రదాయం – ఆధారం యిప్పుడు ప్రారంభమైందేమికాదు. ఒక్క నెల్లూరు జిల్లాలోమాత్రంజరిగిందికూడాకాదు. దాని ఇంతవరకూ ఎక్కడా కోర్టుకెక్కిందిలేదు.

బీహారుక్షామం- వ్యాపారుల ఔదార్యం

బీహారు క్షామపీడితుల నహాయార్థం నెల్లూరు వాణిజ్యమండలివారు 154 బస్తాల బియ్యాన్ని – అంటే, రూ 9000 ల విలువగల బియ్యాన్ని – వంపి తమ ఔదార్యాన్ని ప్రకటించుకున్నారు.

ఈ సార్థకకృషిచేసిన వాణిజ్యమండలి వారిని అభినందిస్తున్నాము.

మారంరెడ్డి దశరథ రామరెడ్డి మరణం

కావలి న్యాయవాది; ప్రముఖ మైకా వ్యాపారి శ్రీ మారంరెడ్డి రామరాఘవరెడ్డి గారి తండ్రి శ్రీ దశరథరామరెడ్డిగారు 7 వేది మద్రాసులో మరణించారు. వారి వయస్సు 57 నంవత్సరాలు మాత్రమే.

తండ్రిని కోల్పోయిన శ్రీ రామరాఘవరెడ్డికి, వారి కుటుంబీకులకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

అరే! ఇంతవిచక్షణా!

ఈరోజు వుదయం బారెక్కువదగ్గర వారిక్షాలో పున్నరతట్టలు దండిగా వేసుకొని పోతుంటే 'వోవర్‌లోడ్' అని రిక్షావాణ్ణి ఒక పోలీస్‌కానిస్టేబుల్‌గారు అటకాయించారు నరిగ్గ అనమయానికే మకోరిక్షాలో ముగ్గురెక్కి వెళ్తూవుండినారు. దాన్ని అవ

3 తుండాలు చేయబడిన స్త్రీ శవం!

అచూకీలో పోలీస్ కుక్కాఫలమైంది

మనుబోలు – గూడూరుమధ్య, ట్రంకురోడ్డు 86/4-86/5 మైళ్ళమధ్య గత గురువారంనాడు మూడుతుండాలై కుళ్ళిపోయిన ఒక స్త్రీ శవంకనుపించింది. రెండు కాళ్ళు గోతవునంచులు, పొడకత్తి, ఒకకాళవు బ్రహ్మాండా నక్కనే వడివుండినది.

నడుముమీదకు ఒకటిగా, నడుమునుండి మోకాళ్ళవరకు ఒకటిగా, కాళ్లుమాత్రం వేరుగా-నరకబడివుండినవి. ఆమెవయస్సు పాతికేళ్లు వుండవచ్చు. 5 అడుగులపొడవు దామనదాయ, దేవదార్వంగల స్త్రీగా కన బడుతుంది. ఒక్కబాడితప్ప, ఆమెశరీరం నగ్నంగావుండినట్లు తెలుస్తున్నది. ఆమె ఎవరైందీ గుర్తించలడలేదు శవంకనుగొన బడిన నాలుగైదు రోజులముందు హత్యగావించబడి వుండవచ్చునని అభిప్రాయ పడుతున్నారు.

ఈ హత్యానేర పరిశోధనకై పోలీస్ కుక్క 'లూసీ' ని శుక్రవారంనాడు తెప్పించారు గాని, శరీరం పూర్తిగా కుళ్ళిపోయిన కారణంగా అది విఫలమైంది. డి. ఎస్. పి., నెల్లూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు వగైరాలు శవం పడివున్న స్థలానికి వచ్చి చూచిపోయారు.

వెంకటాచలం పోలీస్ కేసును రిజిస్టరు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నది.

— మా. గూ. ది.

దానికైతే అపాడుకాని అదేదో అధికారి గారి యిలాకా మనుషులని చెప్పేనరికి దాన్నవదిలేసి దీన్నిమాత్రం దబాయిస్తుండినాడు. ఇదీ లోకంపోకడ!

నెల్లూరు బజారు

మొలగొలుకులు వుట్టి (8½ కి.)		460-00
జి. జి.	,,	460-00
దొంగనంబర్లు	,,	400-00
వేరుశెనగ	(కొత్త-వుట్టి)	540-00
కూరగాయ	10 కిలోలు	13-00

యూనిఫారం గుడ్డలు

అన్నిస్కూళ్ల స్టూడెంట్సుకు అనేక సరికొత్త రకాలు స్కూళ్లు తెరవటకు ముందునుండి విరివిగా తెప్పిస్తున్నాము.

మాడరన్ స్టోర్సు

బ్యాం: డి. వి. చలవతిగువ్వ,
డి.సి.యం. బెన్నీ, మెట్టూరు మరియు కాఫీ డిలర్సు – నెల్లూరు.

— ఫోన్ నెం. 421 —

రూ. 14 లకె రూ. 134 ల

ట్రైనింగ్ టేబిల్ 4 కుర్చీల సెట్టు

నెలకు రూ 14 లు. 11 నెలలు

5-వ స్కీము మొదలు 8-7-67

రావు అండ్ గుప్త

ట్రంకురోడ్డు – నెల్లూరు.

మీ కాలాన్ని, ధనాన్ని పొదుపు చేయుటకు "లికో" బొగ్గును వాడండి.

స్థాపితం :: 1966. ★ ఫోన్ :: 489.

పెద్దబజారుకు మార్చబడినది - [వి ఆర్. కాలేజివద్దనుండి.]

ఎచట చూచినా! ఏనోటవిన్నా!! ఎవరు పలికినా!!!

"ప్యూపిల్సు" ప్యూపిల్సు' కారణం?

పేరులో క్రొత్తదనం! బోధనలో నేర్పరితనం!!
నడిపింపులో చురుకుదనం! ఫలితాలలో హెచ్చుదనం!!
ఒకే సంవత్సరంలో 300 మంది విద్యార్థులు – ఎందుకో!
మా కృషి! మా పద్ధతులు!! మా ఫలితాలు!!!

ప్యూపిల్సు ట్యూటోరియల్ కాలేజి

పెద్దబజారు (ఓల్డ్ పోలీస్‌స్టేషన్‌వద్ద) **నెల్లూరు.**

S. S. L. C; MATRIC; 7th form & P. U. C

తరగతులకు గ్యారంటీ కాండ్లుగలవు (ప్యాను లేక ఫ్యాను).

లేబొరేటరీ, లైబ్రెరీ, హాస్టలు వసతులు

ఉద్యోగులకు రాత్రి తరగతులు. బాలికలకు ప్రత్యేక క్లాసులు
స్కాలర్‌షిప్పులు. లేడీ టీచర్లు.

క్లాసులు ప్రారంభించబడినవి-రండి! చేరండి!! సీట్లు తగుమాత్రమే.
వివరములకు-ప్రాస్పెక్టస్ 25 పైసలు.

-ప్రిన్సిపాల్,
పి. టి. కాలేజి – నెల్లూరు.

పెండ్లిండ్లు

ఎం. ఎల్. ఏ. పుత్రిక పెండ్లి

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ఆంధ్ర అసెంబ్లీ అనన్యయోగాన్ని పొందుతూ వస్తున్న శాసన సభ్యుడు – ఎక్కడా, ఎప్పుడూ, పెదవి కదిలించి పల్లెత్తు మాటమాట్లాడి ఎరుగని మంచివాడు – సన్నగా చీకురుపుల్లమాదిరిగా ఆకాశమంత ఎత్తుగల్గినవాడు – పాతకాలపు పెద్దమనిషి అయిన కొండపి ఎం.ఎల్.ఎ. శ్రీ దాగంటి రోశయ్యనాయుడుగారి కుమార్తె సౌభాగ్యవతి హనుమాయమ్మను, తన మామగారైన శ్రీ పోలు చినవెంకటసుబ్బయ్యగారి కుమారుడు శ్రీ లక్ష్మీనరసయ్యకు యిచ్చి తిరపతిలో మొన్న 2 తేది వివాహం జరిపించారు; ఈ పెండ్లితో పాటుగానే తన మామగారి మరో కుమారుడు రామయ్యకు, కాకాని చినబ్బిగారి గారి కుమార్తె నారాయణమ్మ నిచ్చి అదే ముహూర్తానికి వివాహం చేయించారు.

పాపం, దగ్గరుండి యీ పెండ్లిండ్లయితే చేయించారు కాని, ఆ దంపతులు కంకణాలు విప్పకముందే పరుగుత్తుకునివచ్చి నెల్లూరులో జరుగుతుండిన జి. ప. సమావేశంలో పాల్గొని స్టాండింగ్ కమిటీల పోటీలలో పాల్గొనవలసివచ్చింది.

శ్రీ రోశయ్యనాయుడుగారు మంచి భగవద్భక్తులుకూడా ననిపిస్తున్నది. ఈ పెండ్లిండ్లను పురస్కరించుకుని మొన్న 14 తేది కామేపల్లిలో తన స్వగృహంలో సత్యనారాయణస్వామి వ్రతం, వెంకటేశ్వరస్వామి పూజ –సమారాధనలు జరిపించి విందుచేశారు. సమితి రాజాలు, సర్పంచ్‌లు, రాజకీయోప జీవులు అంతా వచ్చి ఆయన ఆతిథ్యాన్ని స్వీకరించారు.

లెక్చరర్ కుమార్తె వివాహము

వర్థి వి. ఆర్. కాలేజి లెక్చరరంటే సరిపోదు; కేవలం లెక్చరర్ అన్నా సంతృప్తి లేదు; లయన్స్ క్లబ్బు అధ్యక్షుడుగాబట్టి లయన్-లెక్చరర్ ఎన్. మస్తాన్‌రెడ్డి ఎం. ఎ. బి. ఎల్. అంటేనే నిండుగావుంటుంది. శ్రీ మస్తాన్‌రెడ్డిగారు తనకుమార్తె నిర్మలను కరేడు శ్రీ లింగారెడ్డి సుందరరామరెడ్డి కుమారుడు, ఎం. బి. బి. ఎస్. డాక్టరు వెంకటరమణారెడ్డిగారికిచ్చి మొన్న 14 తేది వుదయం కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం వైభవంగా జరిపించారు. మస్తాన్‌రెడ్డిగారు ఒంగోలీయులు గనుక, ఒంగోలు రాజకీయనాయకుడు, గుంటూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రికి ముఖ్యుడు అయిన రొండా నారపరెడ్డి గారుకూడా పెండ్లికివచ్చారు.

మధ్యతరగతి పెండ్లి

వి. ఆర్. కాలేజి ఆఫీసుగుమాస్తా శ్రీ జి. భక్తవత్సలం కుమార్తె సాయినిర్మలను నెల్లూరు శ్రీ గోగుల రంగనాథం కుమారుడు శ్రీ రాఘవరావుకు యిచ్చి వి. ఆర్. కాలేజిలో వివాహం జరిపించారు.

మనిషి మంచితనం, స్నేహపరత్వం యిట్టాటిసందర్భాల్లో వెల్లడవుతుంటుంది. నెల్లూరు మధ్యతరగతి ముఖ్యులైన వారంతావచ్చారు. ఇంత విస్తృతమైన పరిచయ-స్నేహసంపదను 'భక్త' ఎప్పుడు సంపాదించుకోగలిగారా అని అందరికీ ఆశ్చర్యంవేసింది.

భారీ వివాహం

గండవరం మాగుంట శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిగారి కుమార్తె మనోహరికి, విశాఖపట్నం శ్రీ పి సత్యారెడ్డికుమారుడు;మద్రాసు శ్రీ పి సుందరరామరెడ్డి సోదరుడు, విశాఖపట్నం పోర్టుట్రస్టు ఎక్సిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వెంకటరమణారెడ్డికి యీ 14 తేది కోవూరు 'సుందరమహల్' లో భారీయెత్తునే వివాహం జరిగింది. సినీనటి 'రాజశ్రీ' కూడా పెండ్లికివచ్చి అందర్నీ ఆకర్షించింది.

అడ్వొకేట్ సోదరుని వివాహం

జీవితంలో సంతృప్తి అనేదానిలోనే ఆనందం–అనే సూక్తికి వుదాహరణవంటి వ్యక్తి; లౌకిక వెనుకులులేని నిష్కపటి అడ్వొకేట్ పి. వెంకటరత్నం సోదరుడు, గూడూరు జి. ప. స్కూలు టీచరు చిరంజీవి సుబ్రహ్మణ్యానికి, నెల్లూరు శ్రీ వి. పిచ్చయ్యగారి పుత్రిక సుశీలమ్మకు మొన్న 11 తేది వేణుగోపాలస్వామిదేవాలయంలో వివాహం జరిగింది.

కళ్లద్దాల అబ్బాయి పెండ్లి

నెల్లూరు ప్రఖ్యాత కంటిడాక్టరు సర్వేపల్లి వెంకటసుబ్బయ్యగారి సోదరుడు-లక్ష్మీ కళ్లద్దాలషాపు యజమాని శ్రీ వెంకటశేషగిరిరావుగారి అబ్బాయి, అడ్వొకేట్ శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యంగారికి, వేలూరు శ్రీ చెన్నూరు రాధాకృష్ణయ్యగారి పుత్రిక వత్సలకు మొన్న 14 తేది వధువు యింట వివాహం జరిగింది.

క్లాస్‌మేట్ - ఇంజనీర్ల వివాహం

రెండుతరాలపాటు కావలి కోవూరు కమ్యూనిస్టు శాసనసభ్యుడు, ఇప్పుడు లెఫ్టు-రైట్ గొడవల్లో గోత్రంలేకుండా పోయి, మొన్న అల్లూరుసీటుకు ఆశపడి, సెక్రటేరియేట్ గా పోటీచేసి ఓడిపోయిన శ్రీ బస్వారెడ్డి శంకరయ్య కుమార్తె సుగుణకు (ఎల్.ఆర్.ఇ. రేడియో ఇంజనీరు); శ్రీ కందుల రామరెడ్డి కుమారుడు వెంకటరెడ్డి (ఎల్. ఎం. ఇ.) కి ఈరోజు వుదయం ఇందుపూరులో వివాహం జరిగింది

రాజధాని పెండ్లి

'జమీన్‌రైతు' మాజీ సహాయసంపాదకుల, కాంగ్రెస్‌రాజకీయులోలుడు, ప్రస్తుతం లాడీ బోర్డీయుడు అయిన శ్రీ కె. ఎల్. సింహా కుమార్తె రూప్సిలక్ష్మీకి; విజయవాడ శ్రీ ఆర్. వెంకటేశ్వరశర్మ కుమారుడు సీతారామాంజనేయశర్మ (బి. ఎ.) కు హైదరాబాద్ సృనతుంగ హైస్కూలులో గత మాసాంతంలో వివాహం జరిగింది.

ఇందుకూరుపేట వివాహం

ఇందుకూరుపేట ప్రముఖుడు శ్రీ గరిబాల మురళీధరగారిసోదరుడు శ్రీధర్‌కు; ఒంగోలుతాలూకా విడుగుండ్లపాడు శ్రీ మారెళ్ల కోటిలింగంగారికుమార్తె శ్రీలక్ష్మికి విడుగుండ్లపాడులో ఈ 14 తేది వివాహం జరిగింది.

ప్రిన్సిపాల్ కుమార్తె పెండ్లి

అతీంద్రియశాస్త్ర విషయా సక్తులు, సౌమ్యులు, కళాభిమానులు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. గుప్తగారి పుత్రిక నాగలక్ష్మినీ; కావలి శ్రీ ఒ. సిహెచ్. సుబ్బారావుగారి కుమారుడు, జమ్‌షెడ్‌పూర్ టాటా పుట్ట్యాక్టరీ ఇంజనీరు బాబురావుకిచ్చి లక్ష్మీపురంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల భవనంలో ముచ్చటగా పెండ్లిచేశారు.

చిత్తూరుజిల్లా పెళ్ళి

నెల్లూరు నేపథ్య రాజకీయజ్ఞుడు శ్రీ కాకాణి రమణారెడ్డి అల్లుడు, నెల్లూరు ప్రొబెషనరీ ఇన్స్పెక్టరుగా వుంటూ గుంటూరుకు బదిలీ కాబడి, యిప్పుడు మళ్ళీ నెల్లూరుకు బదిలీ కాబడిన శ్రీ జయరామరెడ్డి సోదరుడు, పూనా ఐ. ఆర్. డి. బి.పున్నతోద్యోగంలోవున్న శ్రీ సుబ్బారెడ్డికి, తిరుపతి శ్రీ పి. పిచ్చిరెడ్డిగారి కుమార్తె జానకికి చిరుతానూరు దేవస్థానసత్రంలో గత మాసాంతంలో వివాహం జరిగింది.

మరికొన్ని పెండ్లిండ్లు

నెల్లూరు శ్రీ కోగంటి వెంకటాచార్యుల గారబ్బాయి, కనిగిరి స్టేట్ బ్యాంకు గుమాస్తా వేదాంతమాధవునకు (బి. ఎ), వేటపాలెం కె. నంబత్కుమారాచార్యుల గారి అమ్మాయి శ్రీదేవికి వేటపాలెంలో గత నెలలో వివాహం జరిగింది.

జిల్లా సెషన్స్‌కోర్టు శిరస్తదారు శ్రీ ఎస్. నారాయణస్వామిగారి అబ్బాయి హరనాథ మోహన్‌కు, గూడూరు రాధామైకా సప్లయిస్‌లోని టి. జయరామ్‌గారి సోదరి, కీ. శే భాగవతుల రామమూర్తి కుమార్తె వరలక్ష్మికి వాకాటి సంజీవిశెట్టి హాస్టలులో మొన్న 11 తేదిపెండ్లి జరిగింది.

— —

జనవాణి

LETTER BOX

శివారెడ్డి పద్యాలు

మూడు వారాల్కితం కావలి జమీన్ రైతులో 'మనం, మనం బర్నలిజం' అనే శీర్షికక్రింద-వొక స్త్రీల చెరసాలలో వంద లాదిస్త్రీలు గర్భవతులైన విషయంపై ఆ వ్యాసకర్త చాల చక్కగాను, తమాషాగాను వ్యాఖ్యచేస్తూ వ్రాశారు. ఆ అంశం పైనే శివారెడ్డిగారు మళ్ళీ అకుపద్యాలు వ్రాయడం పరమదండుగకాదా? అయన వ్రాశారే అనుకోండి, వాట్ని మీరు ప్రచురించడమేమిటి? ఒకవారం చదివిన విషయమే మరువారంకూడా చదవమంటారా? అదీగాక శివారెడ్డి యింతకాలానికి దాను మతి పాడిన 'పిలచినబిగువటరా' పాట విన్నట్టుంది. నగుబాటు. దానిపైకూడా వొక పద్యం లంకించుకొన్నాడు! రాను రాను శివారెడ్డిగారు పద్యాలు చప్పగా తయారుగావడం విచారంగావుంది. అట్లనే దమయంతిదేవిగారి రచనల్లోకూడా రాను రాను సారంకాని,స్వారస్యంకాని వుండడం లేదు. వీటిబదులుగా యితర వ్యాసాలు, వ్యాఖ్యలు, వార్తలు, కథలు, ప్రచురించడం పాఠకులకు బాగుంటుంది. ఈమధ్య గిద్దలూరు గోపాలరావు వ్రాసినకథ 'ముద్దాడని పెదవులు' కమ్మగుండింది.

కోవూరు —రావి శారదాదేవి

(లోకో భిన్నరుచిః అన్నారు చెల్లీ! మీకు రుచించనిది అందరికీ రుచించదను కోవడం పొరపాటుగదూ! శివారెడ్డిపద్యాలు కోసంగా పత్రికచదివే వారున్నారు. దమయంతీదేవి వ్యాసాలకు అభినందనలు కురిపించేవారున్నారు. మీవలెనే అభిప్రాయపడేవారూవున్నారు. అన్నీ అందరికీ నచ్చవు. ఏరచయితా అందరినీ మెప్పించలేరు. సరేనా? -సం.)

వియత్నాం ఫోటోలు: మరొక ప్రతివాదం

ఆపదసమయంలో తోడ్పడినవారికి కృతజ్ఞత చూపడం మానవత్వమే కాని మరే ఆలోచనలేకుండా విశ్వాసం చూపడం కుసకలక్షణ మనిపించుకొంటుంది. మన దేశానికి సాయంచేసిన దేశాలకు కృతజ్ఞత తెలపడం మనవిధి అనేది నిజమే అయినా విచక్షణారహితంగా ఆయా దేశాలను సమర్థించుతూపోతే అంతర్జాతీయ రాజకీయాల్లో మనపాత్ర, ప్రతిపత్తి వూహించుకోలేం. 'కాళోజీ' గారన్నట్లు– ఎదుటివాళ్లను అవునవుననుకొంటూ పోదలిస్తే కావల్సింది 'తల' కాదు, 'తోక'.

జమీన్‌రైతులో అమెరికావారి వియత్నాం ఫోటోల ప్రచురణగూర్చి వ్రాసిన పాఠకురాలి వుత్తరం; దానిమీద శ్రీ కె. ఎం. రెడ్డి వ్రాసిన జవాబుచూసిన తర్వాత సమస్యను నాకు తోచిన విధంగా వివరించడం నబబనిపించింది.

తండ్రి –బిడ్డలకు, వుపాధ్యాయుడు–శిష్యులకు, పత్రిక –పాఠకులకు స్వాక్షికభావాలను మాత్రమే ప్రబోధించడం నేరంగా భావిస్తే మొరటుతనమనుకోరని ఆశిస్తాను. ఏదో వొక పార్టీకి చెందిన పత్రిక అని పేరు పెట్టుకుంటే తప్ప, పత్రికలు దేనినైనా ముందు నిష్పక్షపాతంగా వివరించి తర్వాత వారి అభిప్రాయాలివ్వడం ధర్మం. వియత్నాంమీద –అమెరికన్ ప్రముఖ జర్నలిస్టు వాల్టర్ లిప్‌మన్ సైతం అమెరికావారిని విమర్శిస్తుంటే; వివరాలేమీ లేకుండా పాక్షికభావంతో కొన్ని ఫోటోలు –వొకసారి మాత్రమేకాదు-ప్రచురిస్తే విమర్శించడం నబబేనని భావిస్తాను. శ్రీ రెడ్డిగారు సలహా యిచ్చినట్లు 'విష్ఠం' తిని పూరుకుంటే మనదేశానికి భవిష్యత్తు వుండబోదు; తిండిగింజల లోటుకన్నా భావదారిద్ర్యం ఎక్కువకాగలదు.

విశాఖపట్నం ఒక పాఠకుడు

[ఈ వియత్నాంఫోటోల ప్రచురణపై ఒక విశాఖపట్నం పాఠకురాలు వ్రాసిన లేఖ, ఆ లేఖపై మా వ్యాఖ్య–వాటిపై చెలరేగిన చర్చను ఇక ఇంతటితో ముగించబోతున్నాం అని అనబోయేసమయంలో శ్రీకాకుళం పాఠకునినుండి మరో వుత్తరం వచ్చింది. అది మరువారం. -సం.జ.రై]

— —

JAWAHAR BHARATHI-KAVALI,

NELLORE DISTRICT

(Formerly Kavali College, KAVALI)

The College will be re-opened after summer vacation on **19-6-67** and admissions will be held from the same date for the follwing courses.

Pre-University:

Part I (a) - English & Human achievement
(b) - Telugu or Sanskrit or Hindi

Part II (1) Mathematics & physical sciences
(2) Physical sciences & Natural Sciences
(3) World History & Higher Telugu
(4) Elements of Economics & Civics
(5) Elements of Commerce & Accountancy.

Degree Courses: B. A., B. Sc., & B. com

Part I (a) English. (b) Telugu or Sanskrit or Hindi
(These are common to all degree courses)

B. A.

Part II (1) Economics, statistics & Accountancy
(2) Economics, History & Politics
(3) History, politics & Telugu
(4) History, Politics & English
(5) Mathematics, Economics & Statistics

B. Sc.

Part II (1) Mathematics, Physics & Chemistry
(2) Botony, Zoology & Chemistry

B, Com:

Part II Commerce subjects with economics and statistics as special subjects.

Hostel:

Separate hostel facilities for men and women are available.

Special coaching for backward students.

Students can learn painting, Drawing and othe hobbies in their spare time.

Scholorships:

Number of scholorships of varying amounts are available for deserving students. Financial assistance will be given to meritorious and deserving students from the Students' Aid Fund.

For application form and prospectus the Rector may be addressed.

N. B: If sufficient number of students do not join any one group, that combination will not be opened.

M. Ramanuja Rao Naidu,
Rector.

K. V. Gopalaswami,
Principal.

Kavali, 12-6-67

నెల్లూరు సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

E. P. 11 of 67. Sos. 255 of 66.
సింగెట్టి వెంకటరమణయ్య —వాది.
అన్నం రామయ్య —వ్యతివాది.

వ్యతివాది తగు యిందుకుంద నమాదు చేయబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారినొదుట 26-6-1967 తేదిన బహిరంగమైన యాలం జరుపబడును.

అస్థిషెడ్యూలు:- నెల్లూరు తాలూకాలో కోటవల్లె గ్రామంలో వ్యతివాది తగు అస్థి వివరం:- సె 437 రు వట్టా దాఖలా కోరుమాగాణి సర్వె నె. 34/2 రు, యు 2-49 సెంట్లులో వ్రతివాదికి వాటుకు అనుభవంగల యు 0-15 సెంట్లు, సిస్తు రూ. 2-25 పై. గల భూమికి వద్దులు:- [తూ] శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానం తగు తూమి [ద] పొదుదల కాల్వ [ప] అన్నం దినలక్ష్మయ్య పొగుబడిచేసే బ్రాహ్మణుల తగు తూమి [వు] పొత్తు నారాయణ - కోటయ్యగారల భూములు. ఈ చతుశ్శీను వద్దులలోని పై కనిన యు 0-15 ట్టు తూమి. ఈఅస్థి మహారు క్రయం రూ. 400/- లు.

ఈ అస్తిమీద ఏలాటి తాకట్టున్నులేవు.

— ఎ. రామనాధం—వాదిఅడ్వకేటు.

కాకినాడ ప్రిన్సిపల్ సబార్డినేట్ జడ్జివారి కోర్టులో

So. 41 of 65. E. P. 356 of 66.
పెండ్యాల శివోద్యమ్మ —వాది.
యినుగంటి రంగారావుగారి కుమారుడు వెంకటరావు ... —వ్యతివాది.

వాది ఈ నెంబరు బాకీ రాబట్టుకొనుటకుగాను వ్యతివాది తాలూకు యిస్తిహారు దాఖలా ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని వేలముకు దరఖాస్తుచేయగా పై కోర్టువారు 12-7-67 తేదీకి వేలంవాయిదా వేసినారు. కావలసినవారు నదరు తేదినవగలు 10 గంటలకు నదరు కోర్టువారి యెదుట హాజరై యిస్తిహారు షరతులకు లోబర్చి పాడుకొనవచ్చును. నంబాయిషీ వాదివకీలుగారి ఆఫీసులో పొందగలరు.

షెడ్యూలు:—

పెద్దాపురం తాలూకా, వ్యక్తిపాడు నమిరికిస్ట్రారులో చేరిన వెల్లుర్తి గ్రామం తాలూకు నివేశనస్థలం. అందులోని పెంకుటింటికి హద్దులు:- డోర్ నె. 11 రు 154 అసెస్సుమెంటు నె. 112 రు: [తూ] రాజవీధి గ. 15 లు, మీటర్లు 13.71 [ద] వుమ్మడి మార్గము గ. 18 లు, మీటర్లు 16.46 [ప] నూతికివెళ్లు వుమ్మడిమార్గము గ. 13 లు మీటర్లు 11.88 [వు] దొంత మూరు వెళ్ళే రోడ్డు గ. 20 లు మీటర్లు 18.28. నదరు హద్దుల మధ్యస్థమైన నివేశనస్థలం. అందులోని పెంకుటిల్లు, తల్పులు, ద్వారబంధములు వగైరా నహాయాలము కాబడును.

వాది కిమ్మతు రూ. 1500/- లు.
అమీనా కిమ్మతు రూ. 6000/- లు.

— రాచకొండ లక్ష్మీనారాయణ,
వాది అడ్వకేటు.

నర్సరావుపేట అడిషనల్ మునసబ్ మేజస్ట్రేటు కోర్టులో

So. No. 615 of 1966

దొడ్డా వెంకటనుబ్బయ్య —వాది.
యేరువ భద్రారెడ్డి - సాకి - రంగారెడ్డి పాళెం ... —వ్యతివాది.

వ్యతివాది అనువారికి:-

యిందలి వాది పై నెంబరున సివిల్ పైనల్ ప్యాంశరీనోటునుబట్టి దావా దాఖలుచేయగ నీకు నోటీసు నిమిత్తం 6-7-1967 తేదికి వాయిదావేసియున్నారు. గనుక మీకుగల అభ్యంతరణలు పై కోర్టువారికి మనవిచేసుకోవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానింపబడును.

— సల్లపాటి వెంకటేశ్వర్లుచౌదరి,
వాది అడ్వకేటు.

శివారెడ్డి పద్యాలు

సర్దుబాటు సమాధానము

ఎవరో నన్నుగూర్చి వీడేదో వాగారు
పాయినతడవ యెట్ట ప్రొద్దుబోక,
నంగవంగ కొంత నంతాయిషిస్తున్న
స్నేహితుల కపీలు వేసుకున్న.

తిట్టినోళ్ళు పాతచుట్టాలు, మము దయ్య
బట్టినోళ్ళు వోల్డు ఫ్రెండ్సు మనకు,
వరుసమెచ్చుకొనుకు ప్రాశేయపడబోదు
వోగొబాగా కలము అగబోదు.

పాయినదాన్నిగూర్చి ప్రొద్దాన్తమానమ్ము
పిల గోతుతారు? చాలు యింత
మటుకు, నర్దుకుంపె మర్యాదయుభయత్ర
క్షేమకరమునాయ్ను రామచంద్ర!

నాకు యోగ్యతుంపె, నాకు వ్యక్తిత్వమ్ము
నేదివుంపె, వంట్లో నెత్తురుంపె
వల్లెయార్తా వివిపనినాకు, సీలాగె
చెన్నపట్టణంలో సెటిలుగాన?

చదువు సామ, వవరు
అధికారముండొచ్చు
అస్తియుండవచ్చు అయ్య సీకు,
నవ్వుతారు ప్రజలు నాయోగ్యతనుగూర్చి
తాము దుయ్యబడితె, తప్పనంపె.

స్వారస్యమ్ము నెఱుంగని
వారి నమక్షమున కైతవాకొనుమెల్లఁ
నాటీరత్నము నురతము
గోరి నవుంసకునిముగ్గ గొఱికినబాపే!

పెక్కురు మత్కవితానతి
నక్కున గదియించి తాము ఆనందంతో
పొక్కుచు పోలుచునుంపె
వొక్కరు కాదన్న మాకువులకెందులకో?

తమరు ముద్రలేస్తె, తప్పెటవాయిస్తె,
తుడుముగొడితె మీరు తూదిసెపితె
అతడు గొప్పవాడు, అది లేకపొయినోడు
పనికిమాలినోడు, ప్రకృతి సీకు!

పరులనిందింప వేనాడు పాలువడను
ఆత్మస్తుతిమాకు యేనాడు అవనరంల
అయితె కొన్నింట యీరెండు అతిశయూరు
అక్కఱబడ్డి పిటితొ వొక్కొక్కవ్వ.

భక్తి జాదిపోస్తె బమెర పోతనగాను
బ్రహ్మరథముబడితె భట్టుగాను
కాదనంపె తాము కవినిగారయపోను
యేను, యీ లడాయి యెందుకింక!

గొవ్వుబుట్ట! తవ్వువొవ్వుకోమంటావు
నన్ను, మిదికప్పా నాదికప్పా
తేరతోసి గిర్రుదేల్చాక పదిమంది
వొవ్వకుం టపాల్టి దెవ్వకుంట.

మనప్రధానమంత్రి

పశ్చిమాసియాలో ప్రళయాగ్ని విలయకాండవము, గాలికనురు డజనుమంది యిండియాజవాన్లు దండగ్గజద్వారు దిక్కు మొక్కువాళ్లరక్కదెవరు.

మనప్రధానమంత్రి మధ్యవర్తిత్వమ్ము నెత్తినేసుకుంది నేలవిడిది సాముజేస్తువుంది ప్రైగ్గవుంకిపోల అతికిపోద్ది అమిత మెతువుమనను.

అదుకుందివద్ది అతిక్లిష్టనమయంలో, కాటరంలో తిండిలోటుదీర్చె అమెరికాను మనము అనుకరిస్తుండాలె లోకగోసిమన్నం లేకపోతె.

పార్లమె: బ్లొవున్న ప్రతికూలవక్షాలు ఎఱ్ఱదళముదక్క ఎవరుగూడ యిష్టపళ్ళ, యేటికెదురీదలంటుంది యిందిరమ్మ అమెరికదురులేదు!

— —

కార్మికసంఘాలు

(3 వ పేజీ కొరవ)

వారు. ఈ నరుపేదలసీమలో పిశే గొప్ప నంపన్నులు – అడుగువవుండి పైకివచ్చే వారిలో.

ధరలు పెరిగినందున, తమకందిన సౌలభ్యాలు చాలక బలప్రదర్శనంచేసి ఇంకా అదాయాలను పొందవలెనని ఈ 'నంవన్నులు' ప్రయత్నిస్తున్నారు. ఇందులో దాగిలిన పేద ప్రజాసీకానికి గల Interest శ్రద్ధ వీమున్నది?

అందువలన ప్రభుత్వం –వర్కర్లు మేనేజిమెంటు –వర్కర్లు పెలుగులాడుతూ వుంపే, ప్రజలనే వారు దిక్కుతోచక చూస్తూవుంటారు. పెనుగులాడే వారిలో ఎవరు బలవంతులయితే వారు నెగ్గుతారు. ఇందులో సోషలిజం వీ వైపున వున్నదో?

' ' '

ఈప్రభుత్వం, మేనేజిమెంట్, వర్కర్ల నంఘాలు –అస్థి వునర్నిర్మాణం కావలెను –సోషలిస్టు పథకం మనలక్ష్యమైతే.

అనుభవం మిద మనకు చేరువలో వున్నది, యుగొస్లావియా విధానం అని తోస్తున్నది.

మన వరిస్థితుల కనుగుణంగా దానిని అవలంబిస్తే మనకు శ్రేయస్కరమైన మార్గం లభిస్తుంది.

' ' '

లేకుంపె, రాజాజీ హెచ్చరించినట్లుగా, ఫెరావో గందరగోళం పేరిట ప్రథమంలో పశ్చిమ బంగాళంలో, పిదప మిగిలిన రాష్ట్రాల్లోకొక్యం కలిగించుకొ దానికి కేంద్రానికి అవకాశం కలుగుతుంది.

క్రమేపీ ఎంతవద్దన్నా పాసిజంవంటి పద్ధతి అమలుకు వస్తుంది.

అందువలన సామాన్యప్రజల హితైషులు తొగరూకులై మెలగవలసియున్నది.

' ' '

ప్రజలందరికి (Multi-class) కావలసిన ఒక నమన్యపై నంయుక్త సోషలిస్టు పార్టీ బొంబై నగరంలో ఒక కొత్త సౌధాన్ని అమలుకు తెచ్చింది.

ఇది ఒరిస్సాలో విద్యార్థులు ముఖ్యమంత్రిపై ప్రదర్శించిన ప్రశాంతమైన ఫెరావో వంటిదికాదు. ఆంధ్రప్రదేశ్‌లో విరజిమ్మబడిన నమ్మెవంటిదికాదు. పాతకాండ్ కాదు.

కొత్తరకమైన కాండ్. కామ్ కాండ్. (పనిచేయనివ్వనిచర్య)!

పాలు నవ్వయిచేసే ప్రాణెక్టునడిపే అధికారులను పనిచేయనివ్వరు–వారిని చుట్టుముట్టి! వారిని కొట్టరు, తిట్టరు! ప్రజల అవేదనను అవిధంగా ప్రదర్శిస్తారు.

' ' '

ఇదంతా దేనికి దిన్నం?

మా అభిప్రాయంలో ఒక ప్రణాళిక నుంచి మరొక ప్రణాళికలోకి ప్రయాణిస్తూ మనం frustration to frustration నైరాశ్యంలోనుంచి నైరాశ్యంలోకి పోతున్నాము.

దేశంలో అందరం మునువటికంటె కాగానే తింటున్నాం, తిరుగుతున్నాం–కాని ధరలు మండిపోతుంపే వొళ్ళు మండుతున్నది.

ఎవరినీ నూ తీవంలేదు, ఉత్సాహం లేదు. అందరికి అనంతృప్తే. ఏ మహాపురుషుడు వచ్చి మనల్ని కృత్రిమావస్థలో నుంది తప్పింది, ఆపాసింవలె, ఐక్యవలె మనదేశంలోనం అందరం కృషిచేసే దేశాన్ని పైకితేవడానికి సాయపడతాడో గదా!

— —

లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

టనలో), రష్యామాంద్యానికి కారణమా?

ఈతివ్వ తన సీమలోని కమ్యూనిస్టులను నిర్దాక్షిణ్యంగా శిక్షించడం రష్యా మాంద్యానికి కారణమా?

యుద్ధమనగా అనుపవైకవేద్యమై యుద్ధవైముఖ్యాన్ని వృద్ధిపరచుతున్న రష్యా సామాన్యప్రజల ధోరణి రష్యా మాంద్యానికి కారణమా?

కాను, అమెరికాతో నమానంగా నుర్తించిన ఇజ్రాయిల్ నాశనంకావాలని వాజర్ గబుక్కునఅనడం రష్యా మాంద్యానికి కారణమా?

' ' '

ఈ యుద్ధవు గుణపాఠం ఏమిటి?

ఇటువంటి ప్రాంతీయయుద్ధాలెన్నిజరిగినా, వాటిలో బాపిడి అగ్రరాజ్యాలు ప్రవేంచ యుద్ధానికి దిగవు.

శక్తిం అరాధించినవాడు ధన్యుడు. అట్టని తనశేమని గర్వించరాదు. అట్టా గర్వించినవానికి గర్వభంగం తథ్యం.

ఒకదేశం మరొకదేశాన్ని నాశనం చేయశేదు.

మనకు – దేశాలమధ్య – కక్షలు విపరీతంగావున్నా, వాటిని తమ చిత్తం వచ్చినట్లు సాధించుకోవడం అసాధ్యం. ప్రవంచ నంస్థ, అగ్రరాజ్యాలు అంకపనిజరగనివ్వవు.

— —

వారంవారం

(3 వ పేజీకొరవ)

నెగ్గినారనీ, మురార్కావంటివాణ్ణి రాజస్థాన్‌లో ఒక విద్రాకుటుంబీకుడు కావలెనని ఎదిరించి ఓడించాడనీ అన్నారు.

విద్రాలు ధనవంతులు, దేశభక్తులు, వలుకుబడిగలవారు, అన్నిరంగాలలో ముఖ్యులైన అనేకమందిని తనలో వేసుకునివున్నవారు. ఏ పక్షం అధికారానికి వచ్చినా, అకుటుంబీకులకు నష్టం వుండదు.

ప్రత్యక్షంగా లేకపరోక్షంగా అకుటుంబవ సాయంపొందని రాజకీయ హేమాహేమీ లేడంపే నమ్మండి.

మహాదరిద్రంగా ఇంకా జనం మన దేశంలో వుండి బాధ పడుతున్నారు గనక (మునువటికంటె అన్ని తరగతుల లోనూ, విద్వాంద్లతో నహా సంపన్నత్వం పెద్దినవ్వటికి), ఇటువంటి ధనవంతులపై వచ్చే నీలావనిందలు వినోదాన్ని, కుర్ర కాలక్షేపాన్ని, జనాసికినవ్వయిచేయగలవు.

ఏది ఎట్టున్నా, స్వతంత్రపార్టీ ధనవంతులపార్టీ అనే వాక్యం యిక మీద కాంగ్రెస్ వైవునుంది వినిపించదు.

అన్ని పార్టీలలో ధనవంతులు, మధ్యతరగతి, పేదలు వుంటారు. అట్టా వుంపేనే అది ఒక పార్టీ అవుతుంది. కాంగ్రెస్ నంస్థ వరిశుద్ధిగావడం, ఇతర పార్టీలు నిశికిన్నిల్చే వ్యక్తులను ఆదరించడం అత్యవనరం.

' ' '

పశ్చిమ ఆసియా రంగాన 'మన' పక్షం ఓడిందని తెలియకమునుపే మన పార్లమెంటులో ఒక విన్న ఇజ్రాయిల్ –ఈతివ్వ 'యుద్ధం' రేగింది. విజయం వరాజయం ఎవరికీ రాకుండానే ఆ 'రణరంగం' ముగిసింది.

ఈ విషయంలో డాక్టర్ రామమనోహర్‌లోహియా నుడువు గమనింపదగినది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అయన అన్నాడు: 'మనం స్వతంత్రమైన పాలసీం అనునరించవలెను. మీరు శరీరాన్ని అమెరికాకు, ఆత్మను రష్యాకు బదవ పెట్టినారు.' కమ్యూనిస్టులకు 'ఇజ్రాయిల్ నిర్మాణంలో పాశ్చాత్య రాజ్యాలతో బాటు రష్యాకూడా భాగస్వామి అని మరువకండి అని హెచ్చరిక చేసినాడు.

విశ్వతమైన మన విదేశీ నిపికి ఈ వాక్యావళి చక్కని విధినుతు.

— —



ఉన్నత శిక్షణార్థై అమెరికా వెళ్ళిన నెల్లూరు ఇంజనీరు

రూర్కెలా వుక్కుఫ్యాక్టరీలో పని చేస్తున్న నెల్లూరీయుడైన ఇంజనీరు శ్రీ నన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గత మాసాంతంలో వున్నత శిక్షణార్థై అమెరికా వెళ్ళారు. రూర్కెలాలో పనిచేస్తూ వున్నత శిక్షణార్థై అమెరికా వెళ్లడం చంద్రశేఖరరెడ్డికి యిది ప్రథమ పర్యాయమేమికాదు. 1962 లో కాబోలు కొకసారి వెళ్ళారు. ఎనిమిదేళ్లక్రితం రూర్కెలా వుక్కు కర్మాగారంలో కొక మామూలు ఇంజనీరుగా చేరిన శ్రీ చంద్రశేఖరరెడ్డి యిప్పుడు ముఖ్య ఇంజనీరుగా ప్రమోషన్ పొంది మళ్ళీ అమెరికా వెళ్లడం నంతోషించదగిన విషయం.

నాలుగో పంచవర్ష ప్రణాళికా కాలంలో రూర్కెలా వుక్కుకర్మాగారం వుత్పత్తి 1 మిలియన్ టన్నులనుండి 1.8 మిలియన్ టన్నులకు పెరుగనున్నది. కేవలం యిప్పుడున్న విధానాలను విస్తరింపజేసి వుత్పత్తిని పెంచడమేగాకుండా కొన్ని కొత్త యూనిట్ల నిర్మాణాన్నికూడా ప్రారంభించబోతున్నారు.

ఎలక్ట్రానిక్ బ్లెన్డింగ్ –అంపే వుక్కు ముక్కలపై ఎలక్ట్రోడిపాజిట్ ద్వారా తగరపు పూత పూసే విధానమన్నమాట. అట్టనే గాల్వనైజింగ్ లైన్సు –అంపే వుక్కు షీట్లపైన జింకుకోటింగ్‌వేసే విధానమన్నమాట - ఈ రెండు కొత్త యూనిట్లను ప్రైవేటు అక్కడ యేర్పర్చబోతున్నారు.

ఈ ఎలక్ట్రానిక్ బ్లెన్డింగ్‌లో వున్నత శిక్షణనుపొందిరావడానికై కేంద్రప్రభుత్వం శ్రీ చంద్రశేఖరరెడ్డిని అమెరికాకుపంపింది. అమెరికాలోని శానప్రాన్సిస్కో దగ్గర కాలిఫోర్నియాలోవుండేమెన్లోపార్క్ యు.ఎస్. స్టీల్ కార్పొరేషన్ నంస్థవద్ద నాలుగు నెలల పాటు శిక్షణపొందివస్తారు.

శ్రీ చంద్రశేఖరరెడ్డి-బోవూరు శ్రీ నన్నపరెడ్డి నారాయణరెడ్డి కుమారుడు; వి. ఆర్. కాలేజి పిజిక్స్‌లెక్చరరు శ్రీ ఎన్. రామవరెడ్డి, వరిగొండ ప్రయిమరీ హెల్త్ సెంటర్ డాక్టరు శ్రీ మోహనరామరెడ్డి గారలసోదరుడు. శ్రీ చంద్రశేఖరరెడ్డి మాపాతక కుటుంబం నభ్యులు. పెళ్లిచేసుకుని, అతర్వాత అమెరికా వెళ్లాలనుకొన్నాడు కాని, అమెరికాకైతే మళ్ళీవెళ్లడం జరిగింది కాని పెండ్లిమాత్రం చేసుకోలేదు!

తెనాలి Aii నము కోర్టులో

O. P. No. 116 of 1966.

బొడ్డపాటి హరినారాయణ — పిటిషనరు.
బొడ్డపాటి వ్యకావతి —రెస్పాండెంటు.

To:

బొడ్డపాటి వ్యకావతి - పాదివంట

నమితిలో గుమాస్తా - శ్రీకాకుళంజిల్లా.

ఈ నెంబరు పిటిషనరు పిటిషను వరిహార నిమిత్తం ఈ పిటిషను దాఖలుచేయగా మీకు నోటీసు నిమిత్తం 26-6-67 తేదికి వాయిదా వేసినారు. గాన మీరు అక్కడ వున్నయెడల న్యాయముగాగాని, వకీలుగారి ద్వారాగాని పై కోర్టుకు వగలు 10½ గం॥ లోపల తెలువుకొనవలసినది. లేనియెడల మిమ్ము Exparte చేసి పిటిషను అంగీకరించబడునని తెలియపర్చడమైనది.

— మాధవపెద్ది నాగభూషణం,
పిటిషనరు అడ్వకేటు.

ఏమైనా భారతీయ చిత్రాలు ఇంకా బాల్యదశలోవున్నాయి

—హైదరాబాదులో సోవియట్ సినిమాబృందం

రష్యా చిత్రప్రదర్శనోత్సవాల సందర్భంగా నలుగురు రష్యా సినీప్రముఖులు భారతనగరాలను దర్శించడం జరిగింది. ఈ ప్రతినిధివర్గంలో యుక్రెయిన్ సినిమటోగ్రఫీ కమిటీ అధ్యక్షుడు ఎస్. పి. ఇవనోవ్, నిర్మాత-దర్శకుడు బి. దనల్లా, నటీమణులు శ్రీమతి సాకొలావా, మెలెఖోవా సభ్యులు. వీరికి మద్రాసులోని వివిధ ఫిలింసంస్థలు, వ్యక్తులు గౌరవసన్మానాలు జరిపారు.

మొన్న మంగళవారం సాయంత్రం వుడ్‌లాండ్స్‌లో శ్రీ బి. మధుసూదనరావు, జగ్గయ్య, గుమ్మడి, జమున ప్రత్యేకమైన విందుచేసి, ప్రత్యేకబహుమతులు అందచేశారు. శ్రీమతి జమున, రాముకారియల్, కాంచన, గుమ్మడి మొదలైనవారుయిచ్చిన బహుమతులలో గాజులు, దంతం వడవలు కూడావున్నాయి.

'పదండిముందుకు' చిత్రం మాస్కో వుత్సవాలకు వెళ్లినపుడు శ్రీ మధుసూదనరావు, శ్రీ గుమ్మడి, శ్రీమతి జమున మాస్కో వెళ్ళివచ్చారు. అలాగే రష్యా నిర్మాత, దర్శకుడుకూడా వెళ్లారు.

ఈ సన్మానవిందులో పార్లమెంటు సభ్యుడు, 'పదండిముందుకు'సారథిఅయిన శ్రీ జగ్గయ్య తన సహజ గంభీరధోరణిలో భారత - రష్యాదేశాలమధ్య నెలకొనివున్న, నెలకొంటున్న రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను వివరించారు. ఆయన వుపన్యాసం విని, సినిమాకళాకారులు అంత బాగా రాజకీయాలగురించి మాట్లాడగలరా అని ఆశ్చర్యపోయారు సోవియట్ సినీ ప్రతినిధులు.

జమున, ఆరుద్ర మొదలైనవారు సోవియట్ కళాకారులను అభినందిస్తూ ప్రసంగించారు.

ఈ సోవియట్ ఫిలిం వుత్సవాలు హైదరాబాదులో, బొంబాయిలో జరిగాయి. మద్రాసులో ఫిలింప్రదర్శనలు జరగలేదు!

హైదరాబాదు ఫిలింపరిశ్రమపై సోవియట్ ప్రతినిధుల అభిప్రాయం?

హైదరాబాదులో ఫిలింవుత్సవాల ఏర్పాటుకు సోవియట్ తరపున వచ్చిన సినిమాప్రముఖుల ప్రతినిధివర్గనాయకుడు ఇవనోవ్ అక్కడ సినిమా అభివృద్ధిగురించి తన అభిప్రాయాలు చెప్పారు.

"భారతదేశంలో సోవియట్ చిత్రాలపట్ల ఆసక్తివున్నది. సాంకేతికనిపుణులు మా చిత్రాల్ని ప్రశంసిస్తారు. కాని మా సినిమా కళ స్వరూపస్వభావాలు అర్థంచేసుకోవడం లేదు. అందుకే మాతోపాటు రకరకాల చిత్రాలుతెచ్చాము. వాటినిగురించి వివరిస్తున్నాం.

"మేము కొన్ని భారతీయ చిత్రాలు చూశాము. వాటిలో మానవత గొప్పగా వున్నది. మీ చిత్రాలలోని జానపదసాంప్రదాయాలు బాగానచ్చాయి. మీ పరిశ్రమ యింకా యెక్కువ వాస్తవికచిత్రాలను, సాంఘికసమస్యాచిత్రాలను నిర్మించాలి. నేడు మనల్ని యెదుర్కొనేసమస్యలు మన చిత్రాలలో కనిపించాలి.

"మీ చిత్రాలలో సాంకేతిక పాటవం బాగానేవున్నది. కాని కొన్ని స్టుడియోలలో వున్నపరికరాలు, సాధనాలు అధునాతనం కావు. ఏమైనా భారతీయ చలనచిత్రాలు యింకా బాల్యదశలోనే వున్నాయి. ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో వర్ధిల్లి. మీ నటీనటులలో, నిర్మాతలలో ప్రజ్ఞావంతులు చాలామంది వున్నారు."

ఆయన సోవియట్ దేశంలో చలనచిత్ర కళ గురించి చెప్పారు. అక్కడ నాలుగు

చిత్రజగత్
శార్వరి

స్టుడియోలలో ఏటా 17 కథాచిత్రాలు, 50 వైజ్ఞానిక చిత్రాలు, 100 డాక్యుమెంటరీలు తీస్తారట. సినిమానిర్మాణం, దర్శకులు, నటీనటుల ఎన్నిక విషయంలో స్టూడియోలదే సంపూర్ణాధికారం.

సిడ్నీ ఉత్సవాలకు అంతస్తులు

1965 చిత్రాలలో రాష్ట్రపతి రజత పతకం పొందిన తెలుగుచిత్రం అంతస్తులు. మొన్న సోమవారం విమానంలో ఆస్ట్రేలియాలో జరిగే ఉత్సవాలకు వెళ్లింది.

* అంతస్తులు సిడ్నీయాత్ర-ఎదురైన కొన్ని చిక్కులు
* కొత్తహీరోను సానబెడుతున్న జి. వరలక్ష్మి
* శ్రీప్రొడక్షన్సువారి చిత్రంలో కొత్తతారలు
* సత్యజిత్‌రే చిత్రంలో దొంగనోట్ల బెడద

సిడ్నీలో అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాలు జరుగుతున్నాయి. చిత్రంతోపాటు నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్, కథానాయకుడు శ్రీ నాగేశ్వరరావు వెళ్లారు. ఈచిత్రంసిడ్నీలో పోటీచిత్రాలలో లేదు. మంచి చిత్రాల ప్రదర్శన స్థాయిలో వున్నది.

అంతస్తులు చిత్రానికి రాష్ట్రపతి బహుమతి రావడమేకాక, ఆంధ్రప్రభుత్వం ఏటా యిచ్చే బంగారునంది వచ్చి ఆయేటి మేటి చిత్రం అయింది. ఆదే సంవత్సరంలో ఉత్తమ తెలుగుచిత్రంగా ఫిలింఫేర్ అవార్డు అందుకున్నది.

సిడ్నీ యాత్రకు బయలుదేరేముందు నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్ పత్రికల వారికి, తన యూనిట్ సభ్యులకు అశోకా హోటల్‌లో విందుచేశారు.

ఈ చిత్రాన్ని ఇంగ్లీషులో సబ్‌టైటిల్స్ వేయించడానికి 20వేల రూపాయలు ఖర్చు చేయవలసివచ్చింది. మొత్తం తొమ్మిదివేల అడుగులకు కుదించారు. అంటే అనేక పాటలు, డాన్సులు పోయి కథ మంచి పట్టులో సాగుతుంది.

అంతస్తులు చిత్రాన్ని అయితే ప్రభుత్వం సిడ్నీ వుత్సవాలకు ఎన్నికచేసిందిగాని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీ రాజేంద్రప్రసాద్‌ల ప్రయాణానికి విదేశీద్రవ్యం అనుమతించలేదు. రెండురోజుల క్రితం వరకు ప్రయాణం అనుమానాస్పదంగానే వున్నది. పోటీకిలేని చిత్రానికి విదేశీద్రవ్యం ఎందుకు ఖర్చుచేయాలని ప్రభుత్వం భావించిందేమో. అయితే సిడ్నీలో సబ్‌టైటిలింగ్‌కోసం రు 20 వేలు ఖర్చుచేసిన నిర్మాతలు ఏం అనుకోవాలి? సిడ్నీ ఉత్సవాలలో తన చిత్రం ప్రదర్శించినంత మాత్రాన నిర్మాతకు ఒరిగేదేమీలేదు, వచ్చే లాభం అంతకన్నలేదు. కనీసం విదేశాలలో తనచిత్రం ప్రదర్శించబడి, మన్ననలు పొందడంచూచే అవకాశం నిర్మాతకు లేకపోతే ఈ ఫిల్మోత్సవాలకు చిత్రాలు పంపడం దండగ.

పోటీకానిచిత్రాలతోనిర్మాణబృందాన్ని పంపకపోతే ఏ నిర్మాత తన చిత్రాన్ని పంపడు. దానిమీద డబ్బు ఖర్చుచేయడు. ప్రభుత్వం యిలాంటి విషయాలలో కాస్త ఆలోచించాలి.

శ్రీ నాగేశ్వరరావుకు ఇది విదేశాలకు వెళ్లడం రెండవసారి. అమెరికా ఆహ్వానంపై ఒకసారి వెళ్లివచ్చారు. శ్రీ నాగేశ్వరరావు ఆదివారంనాడే ఊటీనుండి వచ్చారు. అన్నపూర్ణ 'పూలరంగడు' చివరిదశలో అక్కడ వారంరోజులపాటు నిర్విరామంగా షూటింగులకు హాజరైనారు.

మరో కొత్తహీరో రాజకుమార్

బాబూమూవీస్‌వారి రామ్మోహన్, వాహినీవారి చంద్రమోహన్‌లవలె రాజకుమార్ అనే యువనటుని జి. వరలక్ష్మి తమ చంద్రశేఖరా ఫిలిమ్స్‌వారి 'మూగజీవులు'చిత్రంలో సానబెడుతున్నది. సానబెడితేగాని రత్నం కూడా రాణించదని సామెత. జి. వరలక్ష్మి వంటి సాధకురాలి చేతిలో రాజకుమార్ మెరుగులుదిద్దుకున్నాడనే 'మూగజీవులు' చూచినవారు చెబుతున్నారు.

ఈ చిత్రానికి మహాకవి శ్రీశ్రీ వ్రాసిన పాటలకు కోదండపాణి సంగీతం బాణీలు సమకూర్చారు. పి. సుశీల రెండు పాటలు పాడింది. అందులో ఓ కవిగారూ! అనేది ఒకటి. 'అమ్మా' అనేపాట జి. వరలక్ష్మిపై చిత్రీకరించడం జరిగింది.

ఘంటసాల ఒకశ్లోకం, రెండుపద్యాలు రికార్డుచేశారు. 'మనిషి మూగైతే, మనసు మూగవునా' అన్నది ఈచిత్రానికి ప్రాణం.

చిత్రంలో తారాబలం: ప్రసన్నలక్ష్మి పురఫ్ 'రత్న', నాగయ్య, ఛాయాదేవి, సుందరరాజ్, రమణారెడ్డి, త్యాగరాజు, బాలు, శివరామకృష్ణయ్య, సారధి, రాజబాబు, మోదుకూరిసత్యం, లక్ష్మీకాంతమ్మ, సెరాపెల్ (స్వీడన్‌వది).

కథ, మాటలు: జి. వరలక్ష్మి.

కెమెరా: భాస్కర్. ప్రకాశ్‌బాబు.

ప్రొడ్యూసర్: సెన్‌దామత్రై, లీలాప్రసాద్.

తిరిగి శ్రీ ప్రొడక్షన్స్

శాంతినివాసంవంటి వుత్తమ చిత్రాలు నిర్మించినసంస్థ శ్రీప్రొడక్షన్స్. ఇటీవల రాజ్యలక్ష్మిప్రొడక్షన్స్ మొదలైనసంస్థలు కారణంగా వెనకపడి, తిరిగి ముందడుగు వేస్తున్నది. పేరుపెట్టని ఈసంస్థచిత్రనిర్మాణము పూర్తి అయింది. మూడుపాటల చిత్రీకరణమాత్రం మిగిలింది. ఇటీవల వ్రసాద్‌స్టుడియోలో షూటింగుతో 13 రీళ్లపని ముగించారు.

కృష్ణ, చంద్రమోహన్, కాంచనలు షూటింగులో పాల్గొన్నారు. కృష్ణ ప్యూన్‌గా, చంద్రమోహన్ మానేజరుగా, కాంచన టైపిస్టుగరల్‌గా సెట్ పని ముగించారు.

ఈచిత్రంలో అనేకమంది క్రొత్తవారికి ఛాన్సు లభించింది. సాంకేతికశాఖల్లో చాలామంది ప్రధానపాత్ర వహించారు.

వి. రామచంద్రరావు అనే కొత్త దర్శకుడు పరిచయం అవుతున్నారు. ఈయన ఓ డజనుమంది ప్రతిభావంతులైన దర్శకులవద్ద శిక్షణపొందాడు. రాజలక్ష్మి సంస్థలో శ్రీ కూ.డికి అయిదేళ్లు అసిస్టెంటుగావున్నాడు. అలాగే వెంకటరత్నం అనేవ్యక్తి కెమెరా నిర్వహణలో ప్రధానపాత్ర వహిస్తున్నారు.

అన్నిటికన్న ముఖ్యం అల్లరి, చిల్లర పాత్రలువేసే వాణిశ్రీకి ఈ చిత్రంలో గౌరవనీయమైన పాత్రలభించింది. వాహినీవారి 'రంగులరాట్నం' పరిచయం చేసిన చంద్రమోహన్ శ్రీ బి. ఎన్. రెడ్డిగారి నారవాన్ని నిలబెడుతున్నాడు. కృష్ణ ఆంధ్ర 'జేమ్సుబాండ్' ముద్రతో 'గూఢచారి 116' ఫేమ్‌తో ముందంజవేస్తున్నాడు. వైవిధ్యంగల పాత్రలకు కృష్ణ సాహసంతో న్యాయం చేకూర్చడం సంతృప్తికరంగావున్నది.

ఈచిత్రంలోనాగభూషణం, నాగయ్య, చదలవాడ, రావి కొండలరావు, కె. వి. చలం, జి. యస్. మూర్తి, సంధ్యారాణి తక్కినతారాగణం. సంగీతం:చలపతిరావు, సంభాషణలు: రాధాకృష్ణ, పాటలు: ఆరుద్ర, సి. నా. రె., నిర్మాతలు: సహజానంద్.

సత్యజిత్‌రాయ్ చిత్రంలో దొంగనోట్లు

రాయ్ 'నాయక్'చిత్రంలో ఒక స్వప్న దృశ్యం వున్నది. హీరో ఉత్తమకుమార్ రైల్లో పోతూవుండగా తన చిన్నతనంలో సినిమాహీరోకావాలని కన్నకలలు, హీరో అయినాక సంపాదించేడబ్బు, ఆ డబ్బుతో మనిషి పతనం చిత్రీకరించిన ఒక స్వప్నంలో నోట్లవాన కురుస్తుంది. ఐదు రూపాయలనోట్లనుండి వేయిరూపాయల నోట్లవరకు కనిపిస్తాయి అవి తయారుచేసి ముద్రించడం దొంగతనంగాజరిగింది.

దాదాపు రెండులక్షల రూపాయల వరకు ఈ దొంగనోట్ల ముద్రణ; వాటి మార్పిడి కొంతవరకు జరిగింది. ఆ సందర్భంలో ఎనిమిదిమందిని అరెస్టుచేశారు.

ఒక నిర్జన ప్రాంతంలో హీరో ఈ నోట్లపై ప్రయాణంచేస్తాడు. చివరకు, ఒక ఊబిలో దిగబడిపోతాడు. ప్రభుత్వం అనుమతి లేకుండా నోట్లను ఇలా వినియోగించడం, దొంగనోట్లు ముద్రించడం నేరం కదా మరి!


మంచి తాతయ్యగా రేలంగి

డి. బి. నారాయణగారి 'ప్రయివేట్ మాస్టారు' చిత్రం పూర్తికావస్తున్నది. శారదా స్టూడియోలో త్వరితగతిని షూటింగు జరువుతుంటూంది. ఈ సాంఘిక చిత్రంలో ఓ కలవాని అరబిక్ష పేదవాణ్ని ప్రేమించడం, పెళ్ళాడడం కథ. అలా ప్రేమించగా, ఆతండ్రి ఆగ్రహిస్తాడు.

కలవారి అమ్మాయిగా కాంచన, ఖరీదుడుగా గుమ్మడి, పేద యువకుడుగా రామ్మోహన్, తాతగా రేలంగి నటించారు. కాంచన, రామ్మోహన్‌ని పెళ్ళాడడంలో గుమ్మడికి కోపంవచ్చి వారిని ఇంటినుంచి తరిమివేస్తాడు. అయితే రేలంగి మంచితనంతో ఆనవకగవతులు అకస్మాత్తుగా డబ్బుకలవార్తె, చిన్న యింటినుండి పెద్ద బంగళాకు మారుతారు. కాంచన పుట్టిన రోజుపండగ అతివైభవంగా జరుపుతాడు. ఆ పుట్టినరోజు పండగకు కాంతారావు, అంజలిదేవి, రమణారెడ్డి, సూర్యకాంతం, పద్మనాభం, వాణిశ్రీలు వస్తారు. ఈ రోవలోసాగుతుందిచిత్రం. ఈచిత్రం డైరెక్టరు విశ్వనాథ్, మాటలు ముళ్లపూడి.

అయిదుభాషల్లో ఒకేచిత్రం

ప్రసాద్‌ఆర్టు పిక్చర్సువారి 'మాదిపిల్ల మాపిళ్లై' సెన్సార్ అయి విడుదలకు సిద్ధంగావున్నది. దీనికి మూలం ఇల్లరికం. ఎ. వి. పి. సంస్థ 'ఇల్లరికం' క్రమంగా హిందీలో శశురాల్, కన్నడంలో 'మనె అళియ', మళయాళంలో 'కళత్త్‌లాన్'గా వచ్చింది. ఇప్పుడుతమిళచిత్రంతయారైంది. రవిచందర్, జయలలిత ప్రధాన పాత్రధారులు. —తరవాత 10వ పేజీలో



'గొల్లభామ కథ' పురఫ్ భామావిజయంలో దేవిక

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 12-00
6 మాసములకు ,, 7-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

భూముల విక్రయం

కోవూరు తాలూకా, చంద్రశేఖరపురా గ్రామ సమీపంలో ట్రంకురోడ్డులో మాగాణికి లాయికీలయి, కలిగిరి రిజర్వాయరునూ ఛానల్ ఆయకట్టుభూమి య 11½ లున్నూ, న్యూ ఛానల్ ప్రక్కన మెట్టపైరకు అనువైన య 14½ లున్నూ విక్రయించబడును.

పెళ్ళకూరు చంద్రశేఖర రెడ్డి,
వేమ్సుగార్డన్సు - నెల్లూరు.

కోవూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 33 of 1967.

ముదివర్తి పుల్లమ్మ —వాది.
దేవరకొండ సోమయ్య —ప్రతివాది.

దేవరకొండ సోమయ్య అనువారికి:-

నీపైన దావాచేసి యున్నందుకు నీకు నోటీసు నిమిత్తం 27-6-67 తేది వాయిదా వేసియున్నది. గనుక ఆరోజు పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై నీకుగల ఆక్షేపణలను తెలుపుకోవలసినది. లేనిచో నీ పరోక్షమందు దావా తీర్మానించబడును.

— యస్. యల్. వి. రమణారెడ్డి,
వాది వకీలు.

నర్సరావుపేట మునసబ్ కోర్టులో

So. 65 of 58. E. P. 211 of 66.

బాగి పూర్ణహనుమంతరావు-డిక్రీహోల్డర్.
చింతలపూడి పెదహనుమయ్య-జె. డెట్టర్.

ఈ నెంబరులో జె డెట్టరు తాలూకు, స్థిరాస్థిని 17-7-67 తేదిన పై కోర్టువారి యెదుట వేలము జరుగును. గనుక పాట దారులు యెవరైనా పాడుకొనవచ్చును.

షెడ్యూలు :—

గుంటూరు జిల్లా, నర్సరావుపేట తా॥ వేమవరం గ్రామంలోని ప్రతివాదితాలూకు జప్తియయి వేలం కావలసిన స్థిరాస్థివివరం: డి. నెం. 27/2 రు బ్లాకు, య 130-60 సెంట్లులో ప్రతివాది తాలూకు య 3-00 సెంట్లు అగ్రహారం భూమికి హద్దులు:- [తూ] కాసా వీరమ్మ వగైరా [ద] బాగి ఆదినారాయణశర్మ వగైరా [ప]గరికపాటి చినవెంకటసుబ్బయ్య - పాత్తూరి వెంకట సుబ్బయ్యవగైరా [ఉ]బాగి వెంకటేశ్వర్లు. యీ మధ్య య 3-00 సెంట్లు.

సర్కారుపాట రూ. 900/- లు.

—యస్. యస్. యస్. సోమయాజులు,
అడ్వకేటు.

బనగానిపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. 67 of 53. E. P. 54 of 65

పెద్ది సుబ్బారెడ్డి ... —వాది.
బుక్కల తిరుపేలు - హరివరం } —ప్రతివాది.

ఈ నెంబరులో జప్తిఅయిన ఆస్తులను డిక్రీబాకీకిగాను వాది యేలంకోరి మనవి చేసినాడు. ప్రతివాదిఅయిన నీకు ఆక్షేపణలు వున్న 26-6-67 తేది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

—కె. మద్దులేటిరెడ్డి - అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
•
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు

ఎండలు! ఎండలు!!

(4 వ పేజీ కొరవ)

బెజవాడ ఎండ యీ సంవత్సరం 123 డిగ్రీలకు పోయిందంటే - గత 30 ఏళ్ళల్లో అక్కడ అమాత్రం ఎండ కాయలేదంటే- సామాన్యమైన విషయంకాదు. ఈ భూప్రపంచం పుట్టిన తర్వాత ఆసియా ఖండంలో రికార్డయిన అత్యధిక వుష్ణోగ్రత కంటే బెజవాడలో మొన్నకాచిన ఎండ కేవలం మూడుడిగ్రీలు మాత్రమే తక్కువ! ఇంతవరకు ఆసియా ఖండంలో రికార్డయిన అత్యధిక వుష్ణోగ్రత 126 డిగ్రీల ఫారన్ హీట్ - పాకిస్తాన్‌లోని జకోబాబాద్‌లో కాచిందట ఆ ఎండ! అనుమానం వున్నవారు 'రీడర్సు డైజస్టు' వారి 'గ్రేట్ వరల్డు అట్లాసు' చూడవచ్చు కావల్సివుంటే.

అట్లనే యీ ప్రపంచం మొత్తంమీదనే ఉత్తర అఫ్రికాఖండంలోవుండే లిబియా లోని ఎల్ అజీజియాలో 136.4 డిగ్రీల ఫారన్ హీట్ అత్యధికవుష్ణోగ్రత రికార్డయింది (రీడర్సు డైజెస్టువారి గ్రేట్ వరల్డు అట్లాస్-కెప్టెన్ డేవిడ్ సి హోమ్స్ వ్రాసిన 'దిస్టోరీ ఆఫ్ వెదర్' అనే పుస్తకాన్నిబట్టి చూస్తే యీ అజీజియాలో 136 డిగ్రీలే అత్యధిక వుష్ణోగ్రత అనివుంది).

ఇక వివిధఖండాల్లోని అత్యధిక వుష్ణోగ్రతలు చూడండి: ఉత్తర అమెరికాలోని కాలిఫోర్నియా 'డెత్ వాలీ'లో 133.9 డిగ్రీలు ('ది స్టోరీ ఆఫ్ వెదర్' అనే పుస్తకాన్నిబట్టిచూస్తే 134 డిగ్రీలు, దక్షిణ అమెరికా అర్జెంటీనాలోని రివడావియాలో 120 డిగ్రీలు; యూరోప్‌లో స్పెయిన్‌లోని సెవిల్లీలో 124 డిగ్రీలు; ఆస్ట్రేలియాలో క్వీన్సులాండ్‌లో క్లాంకర్రీలో 127.5 డిగ్రీలు; అంటార్కిటికా గ్రహామ్‌లాండ్‌లో హోప్‌బే లో 57 డిగ్రీలు.

అట్లనే యిక వివిధఖండాల్లోని కనిష్ట వుష్ణోగ్రతలు చూడండి: అంటార్కిటికాలోని వాస్టాక్‌లో -125.3 డిగ్రీలు (ది స్టోరీ ఆఫ్ వెదర్ అనే పుస్తకాన్నిబట్టిచూస్తే 126.9 డిగ్రీలు) ఆసియాలోని సైబీరియా వెర్కొయాన్స్కలో -89.9 డిగ్రీలు; అమెరికాలో యుకాన్‌లోని స్నాగ్‌లో-81 డిగ్రీలు; యూరోప్‌లో రష్యాలోని వుస్ట్-ష్చుగోర్‌లో -67 డిగ్రీలు, దక్షిణ అమెరికాలోని అర్జంటీనాలోని కలోనియా సర్మియంటోలో -27 డిగ్రీలు, అఫ్రికాలో మొరాకోలోని ఇఫ్రేన్‌లో-11.4 డిగ్రీలు. అంటే మానవులు నివసించే యీ భూప్రపంచంలో వుష్ణోగ్రత 136.4 డిగ్రీల నుండి -126.4 డిగ్రీలదాకా మారుతూ వస్తున్నది.

ఇక యీ భూప్రపంచం దాటి విశ్వాంతరాళంలోకి వస్తే- భూగోళానికి పువరితలంగా నూరు, నూటయాభైమైళ్ళ ఎత్తున్న వాతావరణమే వాళ వికిరణంపవన్ యంత్రంగా పనిచేస్తూ మన రోజువారీ వుష్ణోగ్రతను క్రమబద్ధంచేస్తూ కాపాడుతున్నది. ఈ వాతావరణాన్ని దాటుకొని యింకా ఎత్తుకు అంతరిక్షంలోకి పోయేకొద్దీ వుష్ణోగ్రత తగ్గుతూ క్రమంగా-400 డిగ్రీల దాకా పోతుంది. ఇక్కణ్నుంచి మళ్ళీ సూర్యగోళంవైపు యింకా లోతుకువెళ్తే లక్షల, కోట్ల డిగ్రీలు వుంటుంది సూర్యగోళం వుష్ణోగ్రత. 8 వేల డిగ్రీల వుష్ణోగ్రతలో కాని వజ్రాలు ఆవిరికావు. దీనితో పోల్చి చూస్తే, ఈ భూతలంమీద వుష్ణోగ్రత ఇంత దాక 136.4 డిగ్రీలకు దాటిపోలేదు; -126.4 డిగ్రీలకు తగ్గనూలేదు.

సూర్యునిచుట్టూ భూమి తిరగడంలో కొంచెం సూర్యునివైపు క్రిందికిదొర్లి జరిగి తిరగడమంటూనంటే విస్తీర్ణమైనసముద్రాలు, నదులు-ఇవన్నీ ఆవిరైపోయి యీ భూతలమంతా పటాపంచలైపోతుందట. అట్లనే సూర్యగోళానికి కాస్త ఎడంగా-అంగారక గ్రహంవైపు- జరిగి తిరగడమంటూ జరిగితే యీ భూతలమంతా ఎముకలుకొరికే చలి ఆవరించిపోతుంది, మహోదధులన్నీ గడ్డకట్టుకొని ప్రాణకోటి అంతా నాశనమై పోతుందట.

ఆ ఘోరమైన అవాంతరాలేవీ యిప్పట్లో జరగకూడదనే ఆశిద్దాం. ఇంకా కొన్ని వందల, వేల సంవత్సరాలదాకా యీ అవాంతరాలు జరగవనే శాస్త్రజ్ఞులుచెప్తూనే వున్నారు. మరి ఆలోగా మనకీ ఎండల-వానల తారతమ్యాలు తప్పవేమోనని పిస్తుంది.

అయితే మన యీ విపరీతమైన ఎండలకు వొకకారణం చెప్తున్నారు. ఉన్నచెట్లు, అడవులన్నీనరుక్కొనివస్తూ నాశనంచేస్తూ వస్తున్నాంగనుకనే యీ ఎండధాటి ఎక్కువవుతున్నదని శాస్త్రజ్ఞులుచెప్తున్నారు. ఈ పది, పదిహేనేళ్ళ వనమహోత్సవాల్లో వేసిన చెట్లలో ఏ వెయ్యోవంతు బ్రతికినా యెండలు యిట్లా మిడిసిపాటేపడి కాపని చెప్తున్నారు. మరి మనం శాస్త్రమెరిగి నడుచుకొనేదెప్పుడోగదా!

— —

పద్యాలు గేయాలు

(4 వ పేజీ కొరవ)

పంచ పెనుభూతాలు

శ్రీ కె. రంగనాథం

దేశమంతటా వ్యాపించింది
అధికార వ్యామోహం
ఎందుకో నాయకుల కింత
మితిమీరినదాహం?

దిగంతాలు వ్యాపించింది
ఆశ్రితజన పక్షపాతం
వైద్యుల కగోచరమా
ఈ ఉద్ధృత పక్షవాతం?

నలుమూలలా ప్రాకింది
కటిక చీకటిబజారు
దీనిలో విక్రయాలు
కలిగించవా మనకు బేజారు?

లోకమంతా ప్రాకింది
ఘోర లంచగొండితనం
ఎప్పుడు పోతుందో
ఈ పగటి దొంగతనం?

వాడవాడ వ్యాపించాయి
కులమతతత్త్వాలు
వీటితోనే పోవా
మన జనసత్త్వాలు?

విద్యార్థీ !

శ్రీ నేతి శివరామశర్మ

పరీక్ష నీపాలిటిబోశిక్ష-
అది ఉరిశిక్షకన్నా పెద్దశిక్ష-
కక్షతో నీకిస్తాడు పేపరు-
పరీక్షాధికారి-
నీకుకావల్సింది-నీవు-
మార్కుల తేవాల్సింది
కాగితాల పరీక్షలోకాదు-
జీవితాల పరీక్షలో-నెగ్గాల్సింది-
పరీక్ష పేపరుగాదు-
జీవితాన్ని ఊపరదావరగా-
జరుపుకోకలిగినశిక్షణ-
అదే నీపాలిటి జ్ఞానభిక్ష-
రేపు పెద్దవాడివై-నీవునీ-
పక్షాల నిర్మించుకొని-
ప్రతికక్షుల నెదుర్కొడానికీ-
కక్షసాధింపుకుకాదోడానికి-నేర్పాల్సింది
దక్షత-దానిలో నీవు
-సుశిక్షితుడవయ్యావంటే-
నీయింటిముందుకొస్తు-చేయవచ్చు
విదేశాలలో పికార్లు-నీకురింది
పుకార్లువిన్నా విచింపుకోగూడదు-
నీకంటికి-నీకిలో నేను
నికారన్నునంటే నీవన్ను
ఉన్నరంటుంది-అది నీపాలిటికొక
కర్పు అవుతుంది-
పలికితే పడపలేవు-
పలక్కపోతే వెరుదు అపోతుపు-
పలికిపలక్కుండా-ఉలికీ ఉలక్కుండా
నీదుట్టూవున్న-దుర్మార్గుల
అభూయిత్వపు శీతల పవనాలకు-
గుండె లొంగక్క-నీలోనీవు గొణక్క-
ఊరదంపుడు నాకెందుకనుకోకు!
ఊకలేనిదే నూకలేదు-
నిప్పులేక పొగరావట్టే-
ఉప్పులేక రుచిరాదు-
కొంతస్వార్థం కొంతపరార్థం-
స్వార్థంపరార్థంగా అర్థంచూపగలిగే
సామర్థ్యాన్ని సంపాదించు-
లోకంలో నీవు బతుకి-
పరుల బ్రతికించడమనేది పరీక్షలో-
సుశిక్షితుడవై-కావాలి పరీక్ష-
చదువుకాస్తి చదవడానికి
దక్షతలేని నీకు-
గుమాస్తాగిరి కాకూడదు శ్రీరామరక్ష!

పన్నీరు పూలు

శ్రీ ముదివర్తి కొండమాచార్యులు

(అక్కినేని నాగేశ్వరరావుగారు యిటీవల కోట-వాకాడులకు వచ్చిన సందర్భంలో వ్రాసినపద్యాలు.)

చెక్కినొక్క పాలబుగ్గ
చిన్నివయసున్న చిత్రసీమలో
మక్కువ చే నేటికి సు
మారొకటిన్నరవంద వేసముల్
చక్కగవేసి ప్రేక్షకుల
'దాంగుబుకా'యన అక్కినేని! న
ల్దిక్కుల కీర్తినర్తకిని
ద్రిప్పితి; వెంతటి భాగ్యశాలివో!

నీదుజట్టును నీబొట్టు నీదుకట్టు
నీదునడతీరు నీపల్కు నిగ్గుజగ్గు
అనుకరింపనివార లీ యాంధ్రభూమి
కాగడాపెట్టి వెదకిన కానరారు.

చల్లనివేళలో మనసు
చల్లగ కమ్ములుచల్లగా నినున్
పల్లెల పట్టణాల పసి
పావ మొదల్ ముదివగ్గ దాక ప్రే
మొల్లసితాత్ములై కనుచు
ప్రీతి వహింత్రు; సినీజగత్తులో
తెల్లనిపించు మేటినటు
లేరు డి వొకరుండవే గదా!

కవిగా గాయకుడవుగా
అవనీ చక్రేశుడవుగ అంబేదవుగా
వివిధాకృతులం దాలిచి
నవయశ మార్జించినావు నటకవతంసా!

కనులు వీనులు లేని కటిక దైవముగుండె
మంచుకైనది కరగించు శక్తి
అంకెకురానట్టి అడుగుజ్జాలకు
కళ్ళెముల్ వేయు శృంగారశక్తి
నేలపదిద్రోహుల స్వాంతమ్ము లుడికించి
దేశసేవకులుగా దిద్దుసొంపు
అమ్మలకోసమై ఆత్మజీవితమును
తృణముగాత్యజియించు తెంపుపెంపు
సహజశోభలుగుల్కు నీ నరననటన
తలపు లూరగ తిలకించి తప్పిదారి
త్రాగుబోతుగ జూదరిగాగ నిన్ను
తెలుగుప్రజచూచిరా? ఎంతో కలతగాంత్రు.

అనఘా! జీవనంబు సార్థకము; వి
ద్యానంస్థ లెన్నింటికో
ఘనదానంబు లొసర్చినావు; ప్రవచన
త్కారంబులజ గాండివా
ర్జునమే పిందగు త్యాగభోగములు; కెం
తే నాయురారోగ్యతో
ఘనముల్ మీ కగుతన్ శ్రియఃపతి కృపా
సాంగావలోకమ్మునన్.

— —

చిత్ర జగత్

(9-వ పేజీ కొరవ)

ప్రసాద్‌ఆర్టు పిక్చర్సువారు ఆరవంలో విజయచిత్రవారి 'పెన్నైనిపలిమ' చిత్రాన్ని 'బ్రహ్మచారి'గా తయారు చేస్తున్నారు. ఓ కళాశాల విద్యార్థి పెళ్లివద్దని శీఘ్రించుకొనడం చివర ప్రేమప్రవాహంలో పడి పెళ్ళి అనే ఒడ్డుచేరడం ఇతివృత్తం. నటీనటులు శ్రీ నాగేశ్వరరావు, జయలలిత. డైరెక్టర్: టి. రామారావు మాటలు రాధాకృష్ణ.

మధు పిక్చర్సువారి మోటారు సుందరంపిళ్ళె

తమిళంలోతీసిన మోటారు సుందరం పిళ్ళె చిత్రాన్ని ఆధారంగా మధుపిక్చర్సువారు తెలుగులో చిత్రం ప్రారంభించారు. శ్రీ నాగేశ్వరరావు, కాంచన ఇందులో ప్రధానపాత్రధారులు. వీరుకాక కృష్ణ, విజయనిర్మల, చలం, రామలింగయ్య వున్నారు. నిర్మాత మల్లికార్జునరావు, డైరెక్టరు మధుసూదనరావు. హైదరాబాదు సారథిలో తయారయ్యే ఈచిత్రాన్ని నవయుగవారు విడుదలచేస్తారు.

కాళహస్తి డాక్యుమెంటరీ

చిత్తూరుజిల్లా కాళహస్తిపై శ్రీ ఎస్. దుర్గారావు డాక్యుమెంటరీ తీస్తున్నారు. ఈ డాక్యుమెంటరీచిత్రంలోని పాటలను శ్రీమతి సావిత్రి పాడగా, సంగీతదర్శకుడు శ్రీ రాజేశ్వరరావు సూపర్ వైజ్ చేశారు.

డాక్యుమెంటరీచిత్రంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు వ్యాఖ్యానం వినిపిస్తారు.

నిశిరాత్రి 12 గంటలకు

ప్రేమా మూవీస్ వారి తొలి అపరాధ పరిశోధకచిత్రం నిశిరాత్రి 12 గంటలకు పూర్తి అయింది.

తారాగణం: కాంతారావు, రాజనాల రామ్మోహన్,రామకృష్ణ, సుకన్య, వాణిశ్రీ.

కథ; మాటలుకూర్చిన శ్రీ కె. వి. ఆర్. ఆచార్య దర్శకత్వంకూడా నిర్వహించారు. శ్రీ ఆచార్య కొంతకాలంపాటు విఠలాచార్యగారివద్ద సహాయకులుగా పనిచేశారు.

సురేశ్‌వారి 'స్త్రీజన్మ'

సురేశ్ కంబైన్సువారు 'పూమాలై' అనే తమిళచిత్రం ఆధారంగా స్త్రీజన్మ నిర్మిస్తున్నారు.

ఇందులో శ్రీ ఎన్. టి. రామారావు, కృష్ణ, పద్మనాభం, నాగయ్య, రాజబాబు, ప్రభాకరరెడ్డి, అంజలీదేవి కృష్ణకుమారి, గీతాంజలి, విజయలక్ష్మి, రమాప్రభ నటిస్తున్నారు.

డైరెక్టరు: కె. ఎస్. ప్రకాశరావు.

కాంచనతో ఏడురాత్రులు

'గూఢచారి 116' హిందీ వెర్షన్‌లో నటిస్తున్న కాంచన మరో హిందీ చిత్రంలో నటించే అవకాశం లభించింది. దానిపేరు 'సెవెన్ నైట్స్ ఇన్ మిడిల్ ఈస్ట్'. ఇది ఇస్తాంబుల్, బీరూట్, ఈజిప్టు, టెహరాన్, బాగ్దాద్,కువాయిట్, తదితర మధ్యప్రాచ్యదేశాలలో షూటింగు జరుపుకుంటుంది.

— —

కుష్టు-బొల్లి
సర్వమేహవ్యాధులకు దివ్యౌషధము.
రెడ్డి అండ్ కో., (Regd
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా.
బ్రాంచి:
ట్రంకురోడ్డు - నెల్లూరు.
వేలుమొదలియార్ సత్రంపాప్రక్కన

కూనిరాగాలు



'లోకలిస్ట్'

సివిల్ లిబర్టీస్ సంఘాలు

సివిల్ లిబర్టీస్-ఈ పేరుతో నెల్లూర్లో పూర్వం కొంతకాలం వొకవ్యతిక నడుస్తూ వుండేది. దాన్ని గురించికాని, దాని ఎడిటర్ను గురించికాని కాదు నేనిప్పుడు చెప్పాలనుకున్నది! ఇండో-చైనా యుద్ధ సందర్భంగా లెఫ్టకమ్యూనిస్టు నాయకుల్ను జైళ్లలో కుక్కినప్పుడు - సివిల్ లిబర్టీస్ సంఘాలంటూ కమ్యూనిస్టు కార్యకర్తలు పత్రికల్లో కొంత హంగామా చేయడం జరిగింది. ఈ తతంగాన్ని గురించికూడాకాదు నేనిప్పుడు చెప్పాలనుకున్నది. మరి దేన్ని గురించి? నిజమైన సివిల్ లిబర్టీస్‌నుగురించే!

కొన్ని సంవత్సరాలక్రితం డాక్టర్ రామ మనోహర్ లోహియాగారు నెల్లూరు వచ్చినపుడు వొకసభలో వుపన్యసిస్తూ- "Love for humanity-respect for authority-Anger for injustice and inefficiency"- అని వొక నినాదాన్ని విన్పించి యీ సివిల్ లిబర్టీస్ ప్రాధాన్యతనుగూర్చి మహోద్విగ్నమైన వుపన్యాసం చేశారు. ఆయన వుపన్యాసం యిప్పుడు చెవుల్లో రింగుమంటున్నది. అప్పుడు నేనెంతో చిన్నవాణ్ణి. ఆయనచెప్పిన ఐడియా సగంఅర్థమైనట్టూ, సగంఅర్థం కానట్టూ మెదడులో దోబూచులాడింది. ఆయన చెప్పిందింతకూ ఏమీ లేదు. వాడవాడలా సివిల్ లిబర్టీస్ సంఘాలంటూ ఏర్పడి పౌరహక్కులకోసం పోరాడే మనస్తత్వం జనంలోయేర్పడాలనిమాత్రమే! ఆ చైతన్యం రానిదేమనదేశం, మనసమాజం బాగుపడదనికూడా వాక్రుచ్చారు లోహియా గారు.

లోహియా ఈమాటచెప్పి పదినంవత్సరాలు కావస్తున్నది. అప్పుడుచెప్పినమాట ఈనాటికీ నిజంగానే కనపడుతున్నది. ఈనాడు మరింకా నిజంక్రింద కనపడుతున్నది. ఎంత నిజంగా కనపడుతున్నదో అంత అధ్వాన్నంగా కనపడుతున్నది పరిస్థితి!

సివిల్ లిబర్టీస్-అంటే ఇంతకూ అదేదో బ్రహ్మాండమైన విషయమేమీకాదు. చాలా మామూలువిషయం. సివిల్ లిబర్టీస్ అంటే పౌరహక్కులు. ఈ పౌరహక్కులకోసం సంఘాలేమిటి? అని అనుకోవచ్చు. అట్లా అనుకోకూడదనే యింత వుపోద్ఘాతం!

ఇక అసలువిషయానికివస్తాం. పౌరహక్కులతోబాటు పౌరబాధ్యతలుకూడా వున్నాయి నిజమే. కాని మనకు స్వాతంత్ర్యంవచ్చి 20 సంవత్సరాలు నిండబోతున్నా మన పౌరహక్కులేమిటో, మన పౌరబాధ్యతలేమిటో తెల్సుకోలేనంత అనాగరిక, బార్బరిక్‌స్థాయిలో వున్నది మన సమాజం! నేడు ప్రతిస్థాయిలోకూడా పౌరజీవితం ఘోరాతిఘోరంగా వుంటున్నది. సామాన్యపౌరుడు పన్నుచెల్లిస్తున్నాడుకాని, ఆ పన్నులకు తగిన ప్రతిఫలాల్ని పొందలేకపోతున్నాడు. నిస్సహాయుడై నోరులేనిజీవమైపోతున్నాడు. ఆ పన్నులుకూడా కట్టక నిర్లక్ష్యులై సొమ్ము పిరుచుకతిరుగుతున్న మహానా పౌరుల సంగతి యిక్కడ ప్రస్తావించనక్కరలేదు. పన్నులుకట్టడం పౌరునిబాధ్యత ఆ పన్నులకుతగిన ప్రాథమిక ప్రతిఫలాలు పొందడం పౌరునిహక్కు. కాని నేటి సమాజపరిపాలనలో ప్రతిచోటా ఈ పౌరహక్కులకు భంగమే వాటిల్లుతున్నది. మన నిత్యజీవితంలో ఈ పౌరహక్కులనేవి భగ్నమైపోతున్నవి. ఈ భగ్నమైపో తున్న హక్కులకోసం ప్రయత్నించేందుకు, పోరాడేందుకు ప్రతిఒక్కరికీ భయం.

ఉదాహరణకు మన మామూలు జీవితమే తీసుకుందాం; మామూలు మునిసిపల్‌జీవితమే తీసుకుందాం. పన్నులు కడుతున్నాం, లైసెన్సులు, ఫీజులు కడుతున్నాం. చచ్చినట్టుకడుతున్నాం. కుయ్ కయ్ అనకుండా కడుతున్నాం. కాని వీటికి ప్రతిఫలంగా సామాన్యపౌరులు పొందుతున్న ప్రతిఫలం ఏమిటి? మున్సిపల్ గబ్బు- మురికి; రోడ్లదుమ్ము; అనారోగ్య వాతావరణం; అధికార్ల అలసత్వం-ప్రాథమిక సౌకర్యాలను కల్పించడంలోనే మన పరిపాలనాధికారులు శ్రద్ధచూపడం లేదు- ఇంక పౌరహక్కులేమిటి?

పలానా వీధిలో మురికి కాల్వలు పొర్లి గబ్బు గొడుతున్నది, జనానికి నిద్ర పట్టడం లేదు; ఆ వీధిలో పౌర జీవితమే నానా చండాలమై పోయింది -అట్లాంటప్పుడు ఆ వీధిలో నివసిస్తున్నజనం నోరుమూసుకొని పడివుండాల్సిందేనా? మున్సిపల్ టాక్సులు యే బాకీలేకుండా కట్టినా యీ దుర్భరపరిస్థితిని ఆ వీధి పౌరులు సహిస్తూ పూరుకోవల్సిందేనా? మున్సిపల్ అధికారులకు రిపోర్టుచేసినాకూడా గబ్బు నానాటికీ ఎక్కువైపోతూ వుంటే యేంచేయాలి? ఈ గబ్బువల్ల ఆ వీధి జనం ఆరోగ్యం చెడిపోతున్నదంటూ మున్సిపాల్టీమీద కేసు పడేస్తే, కేసు పడేసి మున్సిపాల్టీ వాళ్ళకు బుద్ధిచెప్పి గబ్బు పోగొట్టే విధానానికి నాంది పలికిస్తే-అది సివిల్ లిబర్టీస్‌కోసం పోరాడ్డం అవుతుంది!

ఇట్లా ప్రతి స్థాయిలో, ప్రతి సందర్భంలో అధికారుల అలసత్వపు నిర్లక్ష్యతలవల్ల పౌరులకు యిట్లాంటి యిబ్బందులు ప్రతిచోటా సంభవిస్తున్నాయి. ఇట్లాంటి యిబ్బందులను ఎదుర్కొంటూ పౌర హక్కులకోసం పోరాటాలు సాగించాలి, -యీ సివిల్ లిబర్టీస్ సంఘాలు ప్రతి పట్టణంలో యేర్పడి ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగాలపై ధ్వజమెత్తాలి -అనేదే ఆరోజు లోహియా చెప్పిన వుపన్యాస సారాంశం! పౌరుల్లో యీ మాత్రం చైతన్యం రానిదే ప్రభుత్వోద్యోగులు పళ్ళు పంది పనచేయరు, నిత్యజీవితంలో మన యిబ్బందులుతీరవని వుద్బోధించారు.

ఇదంతా ఎందుకు చెప్పవల్సి వచ్చిందంటే -మొన్న 11 తేదిదాకా దాదాపు నెలా 10 రోజులపాటు టౌనుహాల్లో ఎగ్జిబిషన్ పేరుతో రోజూ రాత్రి 11 గంటలదాకా మైక్‌బెట్టి రికార్డులేస్తూ నాయిస్ న్యూసెన్సుచేస్తూ చుట్టుపట్లవారును రోజూ నిద్రలేకుండా చంపుతుంటే దాన్ని మాన్పించే దానికి పౌరులుగా మనమేమి చేయగలిగాం? ఇది చాలా బార్బరిక్‌మైన విషయమని పత్రికల్లో ఎంత మొత్తుకొంటే మాత్రం పోలీసులు కదిలారా? ఆ నాయిస్ న్యూసెన్సును మాన్పించారా? పైగా మీ యిష్టం వచ్చినట్టు నాయిస్‌న్యూసెన్సు చేసుకోండి -అని ఎగ్జిబిషన్‌ను పొడిగిస్తారా? పౌరహక్కులను నెల్లూరు పోలీస్ యింతకంటే 'ఇన్సల్టు' చేసినసంఘటన యిటీవలెప్పుడూ జరిగినట్టులేదు.

ఇద్దరు ముగ్గురు లాయర్స్ అన్నారు కూడా -కోర్టులో ఎవరైనా కేసు పడేస్తే చాలు పోలీసుకు బుద్ధివచ్చేటట్లు కోర్టే యీ మైక్ న్యూసెన్సును మాయించేది అని. కాని పౌర హక్కులకోసం పోలీస్‌మీద కేసుపెట్టే 'పిచ్చివాళ్లు' ఎక్కడున్నారు మనలో! అందుకే పోలీస్ యిట్లా బరితెగించి పోయింది.

నాకు తెల్సి యిట్లాంటి కేసులను పెట్టిన వొకరిద్దరు లేకపోలేదు. ఈమధ్య -అంటే వొక సంవత్సరం కావస్తున్నది. -కలెక్టరాఫీసు వెనుక వొక హోటల్ వోపనింగ్‌నాడు మైక్ బెట్టి రికార్డులేస్తూ పూదర బెడుతుంటే ప్రక్కనేవున్న సబ్ కోర్టు న్యాయమూర్తిగారు వొకరు కేసు పెట్టింది 'నాయిస్‌న్యూసెన్సు' చేసినందుకు శిక్షకూడా వేయించారు!

గతంలో 'జస్టిస్‌మ్యాక్' దొరనెల్లూరు రైల్వేస్టేషన్‌ప్లాట్‌ఫారంపై ఒకగుంట తవ్వివున్నందువల్ల తట్టుకొనిపడి, రైల్వేమీద డ్యామేజస్‌కేసుపెడ్తే వారికి వెయ్యిరూపాయలు కాపోలు కట్టివ్వమని కోర్టు ఆదేశించింది. ఇక పతేనరి, 'సివిల్‌లిబర్టీస్' ఫేమ్ కే. కే. కొండ్లపూడి ఆదిశేషారెడ్డిగారు ప్రభుత్వాధికారులపై పెట్టిన కేసులు చరిత్రప్రసిద్ధికెక్కినవి!

ఇట్లా పౌరులలో సివిల్‌లిబర్టీస్‌కోనం పోరాట మనస్తత్వంరానిదే-మన ప్రభుత్వాధికారుల్లో పేరుకొనిపోయిన సోమరితనం వదిలిపోదు విద్యాధికులైన పౌరులు ఇట్లా ముందుకొచ్చి సివిల్‌లిబర్టీస్‌కోనం పోరాడే దానికి సివిల్‌లిబర్టీస్‌సంఘాలు యేర్పర్చనిదే మనయిబ్బందులు తీరేటట్టులేదు. ప్రభుత్వాధికారులు బరితెగించిపోవడమూ తగ్గేటట్టు లేదు!

——

ఈవారం విశేషాలు

(2 వ పేజీ కొరవ)

మావో శిష్యులు -పిల్లతెల్లవంటి 'రెడ్ గార్డ్సు' యిక్కడకూడా పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు ప్రభుత్వ అసరాతో పుట్టుకొస్తున్నారా అనిపిస్తున్నది!

. . .

ఈ అల్లకల్లోలంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే జాలివేస్తున్నది. ఆయన కమ్యూనిస్టులు-ప్రత్యేకించి లెఫ్ట్ కమ్యూనిస్టులు వన్నిన వుచ్చులో యిరుక్కొని వూపిరాడకుండా పడివున్నాడాఅనిపిస్తున్నది. కమ్యూనిస్టు తీవ్రవాదులే యీ పరిస్థితులకు బాధ్యులని వొకప్రక్క ప్రకటిస్తున్నారు. మరొకప్రక్క చట్టబద్ధమైన పరిపాలనకు విఘాతమేమీ వాటిల్లడం లేదంటున్నాడు! బెంగాల్‌లో రాజ్యం చేస్తున్న అరాచకం వల్లారేదెవ్వరు? అక్కడ శాంతి నెలకొనేదెప్పుడు? ఈ మావో శిష్యులైన అతివాద కమ్యూనిస్టుల ఆటకట్టించేదెవ్వరు?

. . .

మరో ఆందోళనకరమైన విషయమేమిటంటే మన సరిహద్దు ప్రాంతాల్లో దాదాపు అన్నిచోట్ల యిట్లాంటి విపరీత పరిస్థితులే కనపడుతున్నాయి; కొండజాతులవారే అందుకు కారణంగా పేర్కొనబడుతున్నారు. మైదానప్రాంతాల్లోని ప్రభుత్వాలు, ప్రజలు వీళ్ల వ్యవహారాలు సరిగా పట్టించుకోవడం లేదా? వీళ్ళ అసంతృప్తికి కారణమెక్కడ? ఈ సమస్యను రూపుమాపేందుకు దీర్ఘకాలికచర్యలేమిటో ఆలోచించాలి. అది సత్వరం జరగాలి. సరిహద్దు ప్రాంతాల్లోని ఈ అసంతృప్తి-అరాచక పరిస్థితులు శత్రుదేశాలకు పండ్లగ పంటికిగదా!

. . .

రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా కేంద్రమైనా తన బాధ్యతను గుర్తించి తగు కట్టుదిట్టంచేయాలి! మొన్న లోకసభలో యీ బెంగాల్ అరాచకాలపై చర్చ జరిగినప్పుడు యీ ఆందోళనే వ్యక్తమైంది. అన్నిపక్షాలకుచెందిన పార్లమెంటరీ ప్రతినిధివర్గం వొకటి యీ బెంగాల్ కల్లోల ప్రాంతాలకెళ్ళి పరిశీలన జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది సత్వరం జరగవల్సినపని!

. . .

మనవారు రానురాను తుగ్లకులైపోతున్నారు. అర్థంపర్థంలేని సూచనలన్నీ పార్లమెంటులో విన్పించి తమ బుద్ధిహీనత్వాన్ని చాటుకొంటూ వున్నారు. పార్లమెంటు సమావేశాల్ని సంవత్సరానికొకపర్యాయం వొక దక్షిణాదినగరంలో -బీలైతే బెంగుళూరులో జరిపించడం మంచిదన్నారు హనుమంతయ్య. ఇట్లాచేస్తే వుత్తరాది -దక్షిణాది అనే వైషమ్యాలు పోతాయని ఆయనవాదం! ఈ పైపై సర్దుబాట్లవల్ల కలిగేదేనా జాతీయ సమైక్య భావమనేది! ఒకవేళ ఆయనకు జాతీయ సమైక్యతనేది కావల్సివుంటే ఆయన మైసూరువాడు కాబట్టి బెంగుళూరుకు కాకుండా త్రివేంద్రమో, లేక వీ మద్రాసో, లేక హైదరాబాదో సూచించివుండాల్సింది! సూచనచేయడంలోకూడా ప్రాంతీయ తత్వాన్ని వీడలేదే!

——

లబోదిబో

(5 వ పేజీ కొరవ)

వారిమీద సైతం దాడిచేస్తూ, అప్పులు జనువుతున్నారు. అదేమంటే జిల్లా కలెక్టరుకు పిటీషను పెట్టుకుని 'స్టే' తెచ్చుకోమంటున్నారు.

ఈ జరిగిన అన్యాయాన్ని జిల్లా కలెక్టరుకు పిటిషన్‌ద్వారా తెలియచేస్తూ స్టే యిప్పించాల్సిందిగా మార్చి 7తేది నాడు రిజిష్టరుపోస్టులో రూపాయ బిళ్లతోసహా అంటించివంపగా 10తేది ముట్టినట్లు తిరుగు రశీదువచ్చింది. కాని ఇంతవరకూ ఏ అంగీకరణనచ్చలేదు. ఏప్రెల్ 29 తేది మాత్రం కందుకూరు ఆర్.డి.ఓ. కనిగిరి తాసిల్దారు యిద్దరూవచ్చి బావి పూర్తిగా త్రవ్వబడిన విధం స్వయంగాచూచి తమఆశ్చర్యం ప్రకటించి- ఐహుశా మీరునకాలంలో త్రవ్వించనందున మీకు 'రికవరీ డిమాండు' యివ్వివుంటారేమో- అని అన్నారు.

బావి త్రవ్వించనివారి విధంవేరు. మెట్ట తాలూకాల్లో రైతు ఆర్థికయిబ్బందులనుబట్టి నాకేకాలంలో వేలుడబ్బుపెట్టి పనిపూర్తి చేయించ లేరు గనుక అంచెలంచెలుగా త్రవ్వించినవారుకూడా కొందరు లేకపోరు. అట్టి రైతులను బాధించి వారిసారం పిండే దానికి తలపడ్డం అధికారులకుభావ్యంకాదు. సబ్సిడీ పొందేదానికి మొదట ఎంత ప్రయత్నం, తతంగం జరగాల్నో పూర్తయినట్లు గుర్తింపు పొందేదానికి కూడా అంత తతంగం తప్పనిసరికావడం విడారకరంకాదా?

ప్రభుత్వం నా విషయంలో యింత అన్యాయానికి పూనుకొంటుందని నేను ముందు వూహించలేకపోయాను. ఇప్పటికి యిద్దరు తాశీల్దార్లుచూచి బావి పూర్తి చేసినట్టు ఇన్‌స్పెక్షన్ రిపోర్టులుకూడా కలవు ఉదాహరణకు 1965 సంవత్సరం డిసెంబరు నెల 11 తేది నాడు కనిగిరి తాసిల్దారుగారు ఎల్. వో. 44/60-61 అయ్యవారిపల్లి-ఎస్. నెం. 492/2 ఫైల్ నెంబరుక్రింద శ్రీ పి. జె. రెడ్డి నేను త్రవ్వినబావి పూర్తి వివరాలను పొందుపరుస్తూ వ్రాసిన ఇన్‌స్పెక్షన నోట్సు దీనికి ప్రత్యక్షసాక్షం.

కాని ఇట్లాంటివి ఎన్నివుండి ఏం ప్రయోజనం? మొన్న మే 29 తేది రెండెడ్లబండి నౌకరానిని జప్తుచేయుటారు మూర్ఖంగా. నాగోడు ఎవరికిచెప్పుకోవాలి? లబోదిబోమని నెత్తినోరు బాదుకోవాల్సిందేనా? కలెక్టరుగారైనా యీ విషయాలు మనసుకు తెచ్చుకుని తగుచర్య తీసుకుంటారా?

జిల్లాస్థాయిలో యితర తాలూకాల సంగతేమోకాని కనిగిరి తాలూకాకు సంబంధించి మాత్రం యీ బాధలనుభవిస్తున్న మరికొందరు రైతులున్నారని మాత్రం తెలుస్తున్నది. ప్రభుత్వంమీద కేసువెట్టి కోర్టులచుట్టూ తిరిగి ప్రభుత్వం పరువుకడిగేయడమే నాకు గత్యంతరమా? హా! రైతులకు ఎంత కాలివాలం వచ్చిపడింది!!!

కనిగిరి —తూమాటి కృష్ణమూర్తి

——

ఇందుకూరుపేట టీచర్లు

ఇందుకూరుపేటసమితి టీచర్సుయూనియన్ మహాసభ నెల్లూరులో ఇటీవల జరిగింది. యూనియన్ కార్యవర్గానికి అధ్యక్షుడుగ శ్రీ ఋ. పలవతి, ఉపాధ్యక్షుడుగ శ్రీ వై. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి-కోశాధికారిగా శ్రీ కె. వి. సుబ్బయ్య, సహాయకార్యదర్శిగ శ్రీ వి. రామకృష్ణయ్య; సభ్యులుగా-శ్రీయుతులు వి. వెంకటేశ్వర్లు, ఎం. కోటయ్య, వి జోసెఫ్, పి. మహలక్ష్మయ్య, జి గోపాలసుందరం, బి. శరువెంగళయ్య, వి. కృష్ణయ్య, సిహెచ్. రంగయ్య, బి. నారాయణయ్య, ఆర్. ఇన్నయ్య, కుమారి జి. శ్రీలక్ష్మి.

——

కోవూరు డి॥ ము॥ కోర్టులో

K. Sc. No 408 of 1965.

E. P. No. 138 of 1966.

సోమిశెట్టి వరసిహులు —వాది.

తక్కా పెంచలయ్య — ప్రతివాది.

వేలంప్రకటన:- ఈ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాది కా॥ స్థిరాస్తి పై కోర్టు వారి యెదుట 17-7-67 తేదిన పగలు 11 గంటల మండి సా॥ 5 గంటల లోపల యేలము జరుపబడును. పాటదారులు పాట పెట్టుకునేది.

షెడ్యూలు :-

1-వ ఐయిటం:- కోవూరు తాలూకా, వెంకటపురం గ్రామములో ప్రతివాదికి హక్కు అనుభవం గల స్థిరాస్తి వివరం:- నె. 36 రు, పట్టా మాగాణి సర్వే

నె. 41-A/3 రు,	య 0-29	ట్లు
నె. 41-B/3 రు,	య 0-59	ట్లు
నె. 41-C/3 రు,	య 0-88	ట్లు
నె. 41-D రు,	య 0-11	ట్లు
నె. 41-E రు,	య 0-25	ట్లు
— కుల్లు:-	య 2-12	ట్లు

య 2-12 ట్లులో ప్రతివాది కుటుంబమునకు హక్కుగల య 1-06 సెంట్లుకు హద్దులు:- [తూ]రావూరు సుబ్బమ్మభూమి కొంతవరకు - మేకల వెంకటసుబ్బయ్య భూమి కొంతవరకు [ద] పారుదల కాల్వ [ప] వోదూరు గోపాలరెడ్డి భూమి [ఉ] డొంక. ఈ హద్దులలోని తూర్పు భాగం య 1-06 ట్లులో ప్రతివాది కుమారుడు, యిద్దరుకుమార్తెల భాగం 3/4 పోను ప్రతివాదికి హక్కుగల ¼ భాగం నమిష్టిన య 0-26¼ సెంట్లు.

వాది కిమ్మతు రూ. 260/-

అమీనాకిమ్మతు రూ. 795/-

2-వ ఐయిటం:- కోవూరు తాలూకా, వెంకటపురం గ్రామంలోని నె. 27 రు పట్టా దాఖలా మాగాణి సర్వే నె. 94/2-B/1, య 2-28 ట్లులో య 1-35 ట్లులో ప్రతివాది కుటుంబమునకు హక్కుగల 0-67½ సెంట్లుకు హద్దులు:- [తూ] పారుదలకాల్వ కొంతవరకు, వాతుప్ప చంద్రయ్యభూమి కొంతవరకు [ద] పాశెవు పెంచలమ్మ భూమి [ప] పాతుదలకాల్వ [ఉ] పాలెపు చెన్నయ్య మాగాణి. ఇందులోని 0-67½ సె.ట్లులో ప్రతివాదికి హక్కుగల నమిష్టిన య 0-14 3/8 సెంట్లు. యీ భూమిని 4-5-1965 తేదిన ప్రతివాది వాడకుప్ప నారాయణకు రూ. 500/- లకు 6% వంతున వడ్డీ పెట్టిన ఆయకం బాకీ లోబడి.

వాది కిమ్మతు రూ. 150/-

అమీనాకిమ్మతు రూ. 450/-

—ఉదాలి సుబ్రహ్మణ్యం.

వాదివకీలు - కోవూరు.

పల్లెల వార్తావళి

(5 వ పేజీ కొరవ)

అన్నంబాక రిపోర్టు

గూడూరు కాలాకా అన్నంబాక వాసి శ్రీ డీటు వెంకారెడ్డి కోట పోలీసుకు ఒక రిపోర్టు చేశారు–

రిపోర్టు జరిగింది నెల్లూరులోని ఒక పోలీస్టేషన్‌లో పనిచేస్తున్న ఒక కానిస్టేబిల్ మీద. ఆరోపణ– తనను హత్య చేయుటకు ప్రయత్నించారని, రిపోర్టులోని కథనం సారాంశం: నన్ను మాయోపాయంతో నెల్లూరుకు రప్పించారు. నెల్లూరుకు వచ్చిన నేను అమోసాన్ని గ్రహించి, భయభ్రాంతుడనై వెంటనే మా గ్రామం బయలుదేరాను. నేను పోతుండిన బస్సు వెనుక ఒక మోటర్‌సైకిల్‌మీద ఇద్దరు వస్తుండినారు. నేను గూడూరునుండి వేరే బస్సులో శేషవరం వద్ద దిగి అన్నంబాక పోతుండినాను. అది చీకటిపడేనమయం. ఆ మోటార్ సైకిల్ అక్కడికి వచ్చింది. దానిమీదవున్న ఇద్దరూ ముఖానికి మునుగు వేసుకొని వుండినారు. అందులో ఒకడు రాతితో నా తలమీద కొట్టాడు. ఇంకొకడు మాడు గద్దలు గుద్ది కత్తి తీశాడు. నేను పడిపోయాను. రాతితో కొట్టిన వ్యక్తి కత్తితో పొడవపోతుండిన వ్యక్తితో "చచ్చినవాణ్ణి ఏమి పొడుస్తావు" అన్నాడు. ఇంతలో నాకు స్పృహ పోయింది. తర్వాత ఏమి జరిగిందీ నాకు తెలియదు"— ఇదీ డీటు వెంకారెడ్డి రిపోర్టు సారాంశం. తనమీద ఆ కానిస్టేబిలు –మరొకరు పగబూనడానికి కారణమేమిటోగూడా వెంకారెడ్డి అందులో వుదహరించాడు.

వెంకారెడ్డిచేసినఆరోపణలు చాల తీవ్ర మైనవి. ఇలాంటివిషయాల్లో పోలీస్ ఏమి చేయాల్నో మనం చెప్పవలసిన అవసరంలేదు.

దర్శిలో నాయుడుగారు

మునిసిపల్ ఆటపీ కాలామాత్యులు శ్రీ చెందురామా నాయుడుగారు గత మాసాంతంలో రెండురోజులపాటు తాళ్లూరు సమితిలోని వెంకటావురం, ముండ్లమూరు, తాళ్ళూరు, తూర్పు గంగవరం, పొతకమూరు గ్రామాలు సందర్శించారు. వెంకటావురం –దర్శి రోడ్డుకు, ముండ్లమూరు ఆయుర్వేద ఆస్పత్రికి ప్రారంభోత్సవం జరిపారు; పొతకమూరు హైస్కూల్లో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తాళ్లూరు, తూర్పు గంగవరం వగైరాలలోకూడా వుపన్యసించారు. నాయుడుగారితోబాటు పొదిలి కాననసభ్యుడు శ్రీ కాటూరు నారాయణస్వామి, దర్శి మాజీ కాననసభ్యుడు శ్రీ దరిశాల రమణారెడ్డి, తాళ్లూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యగారలుకూడా వర్యటించారు.

వెంకటావురం గ్రామస్తులు నాయుడుగారికి ఒక విషయం విన్నవించుకున్నారు; సిళ్లల్లో ఫ్లోరిక్ కలసి వున్నందువల్ల, అది త్రాగి, ఆరోగ్యంకేక, జీవచ్ఛవాలుగా బ్రతుకుతున్నాం. ఈ విషయంలో సహాయపడండి –అని విజ్ఞప్తిచేశారు. నాయుడుగారు తప్పక సహాయ పడగలనని చెప్పారు. సమితి అధ్యక్షుడు శ్రీ వెంకయ్య వీధి ఎట్టున్నా విద్యుచ్ఛక్తి విస్తరణకు సహాయపడవలసిందిగా నాయుడుగారికి ప్రతి సభలోనూ విజ్ఞప్తి చేశారు. ముద్దమూరు సభలో వందాయతి అధ్యక్షుడు శ్రీ బోడపాటియల్ల మందయ్యకూడా మాట్లాడారు. అట్లవే పొతకమూరు సభలో శ్రీ అప్పణాచారి వుపన్యసించారు. –ఓ. వి.

కనిగిరి స్టోరు

మంత్రులొక చెడ్డపేరు – పాత దొడ్డి ప్రారంభోత్సవానికైనా రెడీ అంటారని. అది నిజమే. స్వామికార్యం, స్వకార్యం చక్కబెట్టుకోడానికి మంత్రులకు, అధికారులకు యిలాంటి కార్యక్రమాలు చాల సహాయపడుతుంటాయి. రాష్ట్రాధికారులు తిరువతి సేవించిందాలన్నా, మద్రాసుకు పోవాలన్నా సాధారణంగా నెల్లూరు జిల్లా విజిటో, ఇన్‌స్పెక్షనో వుంటుంది. జిల్లా అధికారులు మద్రాసుకు పోవాలంటే నూళ్ళూరుపేట క్యాంపులు, తిరువతికి పోవాలంటే నాయుడుపేట క్యాంపులు వుంటుంటాయి. స్వంతవనిని స్వామికార్యంగా నెరవేర్చుకోవడమే యిది!

ఇదంతా ఎందుకు ట్టావకంవద్దించంటే –కనిగిరిలో ఒక "జనరల్ అండ్ ఎలక్ట్రికల్ స్టోర్సు"కు ఒక కాననసభ్యుడు ప్రారంభోత్సవం జరిపాడనేవార్త చూచిన తర్వాత జ్ఞానకాలొచ్చాయి. ఇది తప్పని మేము చెప్పము. ప్రజాస్వామ్యం, ప్రజలు ఏమికోరితే ప్రతినిధులైనవారు అది చేసి తీరాలి. శాసించే యింతికి పంపేస్తారు. అమధ్య యింకో అభ్యానం నాకంట బడింది. కి. వ. చేర్మెన్ గారుకుంటాను, ఏదో కాంపౌండు గోడలకు శంకుస్థాపన చేస్తారని, అందరినిరావలసిందని ఆహ్వానపత్రం పిలుస్తున్నది. మంత్రులు పాటిదొడ్డ ప్రారంభోత్సవానికి అంగీకరించినా, కి. వ. చేర్మెన్ ప్రవాహీగోడ ప్రారంభోత్సవానికి నమ్మకించినా, కానన నభ్యుడు పొడర్ల అంగడి ప్రారంభించినా– ఓట్ల కక్కుర్తికి లోబడే! అందువల్ల ఇలాంటి అల్పస్వల్ప కార్యక్రమాలకు విలువైన కాలాన్ని వ్యర్థంచేస్తున్న వీరిని నిందించడంకంటే, అవరిణత ప్రజాస్వామ్య దుష్ప్రభావంగా పరిగణించి మిన్నకుండడం బాగుంటుంది.

ఇంకతూ అకనిగిరి జనరల్ స్టోరు ఎవరిదంటారా? శ్రీ జల్లా వెంకటేశ్వర్లు అనే ఒక 'సోషల్ వర్కరు'ది. దానిని ప్రారంభించిన కాననసభ్యుడు శ్రీ పులి వెంకటరెడ్డి. ఈ ప్రారంభోత్సవానికి హాజరైన మహాశయులు, మహిళామణులు తలాఒక వస్తువుకొని విజయశీర్వాదాలు అందజేశారట. ఇదీనంగతి!

కనిగిరి చక్కెర కొరత

చక్కెర కలికానికిగూడా కనపడడం లేదు. బయటమాత్రం కిలో రూ. 3-00 లవంతున ఎంతైనా దొరుకుతుంది. రవ్వ కోటా కనిగిరికి వచ్చిందీలేనిది అధికార్లకు తెలియవలసిందేకాని, ప్రజలకు తెలియదు. ఆదిగే దిక్కేదీ? —ఒకకార్డు.

పొదలకూరు పిడ్కోలు

నెల్లూరు ఆర్. డి. ఓ శ్రీ టి. వి. చలపతిరావు బదలీ సందర్భంలో, 5 తేది, పొదలకూరునమితి వారికి పిడ్కోలు నవ్వానం జరిపింది. ప్రెసిడెంటు శ్రీ కాకాణి రమణారెడ్డి చలపతిరావుగారిని మాలాలంకృతునిజేసి, ప్రశంసావాక్యాలు పలికారు. వి. డి. ఓ. శ్రీ రాధాకృష్ణమూర్తి వువన్యసించగా, ఎన్. ఇ. ఓ. శ్రీ రమణయ్య ధన్యవాదములు చెప్పారు.

మొత్తానికి సమితి అధ్యక్షుడు శ్రీ రమణారెడ్డి అధికార్లలో బలే పావులరండీ!

అవిశ్వాస తీర్మానాలు!

తాళ్లూరు సమితిలోని వందాయతీలకు సంబంధించి అవిశ్వాసాల గొడవ ఒక్కసారిగా తలెత్తినట్లుంది. సమితిరాజు మారకం, మాజీరాజు రాజకీయాలలో మార్పు ఈ హడావిడికి కారణమేమో!

పెద వుయ్యాలవాడ సర్పంచ్ శ్రీ వెంకటసుబ్బయ్యగారిపై అవిశ్వాస తీర్మానం శేవడింది. ఇద్దరు సభ్యుల సభ్యత్వాన్ని రద్దుజేస్తూ డివిజనల్ వందాయతీ ఆఫీసరు తీర్పుజేసినా; కలెక్టరుగారు సమావేశానికి వుత్తరువు యిచ్చారట. అభయనజాస్తే, అవిశ్వాస తీర్మాన సమావేశానికి ఒకే ఒక సభ్యుడు వచ్చాడట. ఇక అవిశ్వాసమూ లేదు, గివిశ్వాసమూలేదు–వెంకటసుబ్బయ్యగారి పదవి స్థిరపడిపోయింది.

' ' '

రాయవరం ప్రెసిడెంటు శ్రీ గాయం మునలారెడ్డిపై అవిశ్వాసతీర్మానం ప్రతిపాదింపబడింది. రిట్‌ద్వారా అవిశ్వాసతీర్మాన సమావేశం జరగకుండాచేయాలని ప్రయత్నించాడుకాని, విఫలుడై, తనకు తానుగానే రాజీనామాయిచ్చి గౌరవంగా వైదొలగాడు. సర్పంచ్‌ఎన్నికకు లేదీనిర్ణయించమని ఒకవర్గం, వద్దని మరోవర్గం అధికారవర్గంపై ఒత్తిడితెస్తున్నట్లుతెలుస్తున్నది.

' ' '

అరవిల్లిపాడు ప్రెసిడెంటు శ్రీ చెన్నారెడ్డి వెంకటసుబ్బారావు పై 13-4-67 తేది అవిశ్వాస తీర్మానం శేవడింది. సర్పంచ్‌సుబ్బారావుగారు అవిశ్వాసతీర్మాన వలితం ప్రకటించకుండా హైకోర్టు స్టే తెచ్చారు. కాని కందుకూరు ఆర్. డి. ఓ గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. 9 మంది సభ్యులకుగా 7 మంది హాజరైనారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 6 మంది ఓటు చేశారు. హైకోర్టు స్టే వుత్తరువు రద్దుకు కొందరు సభ్యులు రిట్ వేసి అనుకూలమైన వుత్తరువు తెచ్చారు. ఆ విషయం ఆర్. డి. ఓ. 8-5-67 తేది కలెక్టరుగారికి తెలియవరచగా, కలెక్టరుగారు నరసింహారావును అధ్యక్షుడుగ తొలగిస్తూ 5-6-67 తేది వుత్తరువు చేశారు. ఈలోగా అతను 25-5-67 తేది జరిగిన సమితి స్థాయి సంఘానికి హాజరగుటకు అనుమతించారు.

ఇలావున్నాయి రాజకీయాలు అంటాడు ఒక విలేఖరి. రాజకీయాలు కాదివడబోసిన సీవే ఇట్టుంటే ఎట్లా మిత్రమా!

'సాగర్‌విల్లా' సమావేశం

ప్రవయేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నెల్లూరుజిల్లాశాఖ సమావేశం ఇటీవల మైపాడు 'సాగర్‌విల్లా'లో డి. ఎం. ఓ. డాక్టరు నారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. కాననసభ్యుడు శ్రీ అన్నదాత మాధవరావు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఈ ప్రవయిటు ప్రాక్టీషనర్ల వాదాన్ని సమర్థిస్తూ ఇలాఅన్నారు–

"అనుభవం ప్రధానంగాని, డిగ్రీలు కాదు. హంపీశిల్పాలు, కంభంచెర్వు పిడ్గీలున్న ఇంజనీర్లు కట్టారు? ఈవాటి బి. ఇ. లు, ఎం. ఇ. లు కట్టిన కడెం డ్యాములు, కాళంగి రిజర్వాయర్లు కూలిపోతున్నాయిగాని, అనుభవము–అనివేశము కలిగిన పూర్వవువారుకట్టినది కూలిపోలేదే! మీరందరూ బాగ అనుభవంగడించి, మానవకారుణ్యాభావంతో గ్రామసీమలకు సేవజేయండి. కాననసభలో వ్యాప్తావించి మీ కష్టనివారణకు కృషిజేస్తామ".

ఇకడి ఎం. ఓ. నారాయణరెడ్డిగారు వృత్తిలో ఈర్ష్యానూయలుమాని, అనుభవంగల డాక్టర్లవద్ద శిక్షణపొంది ప్రజలకు సేవచేయవలసిందిగా ప్రాక్టీషనర్లకు సలహాయిచ్చారు.

తర్వాత రాష్ట్రసంఘ అధ్యక్షకార్యదర్శులు వువన్యసిస్తు, 30 సంవత్సరాలు దాటి, వాల్గవ ఫారం చదువుకొని, వదేళ్లు అలోవతి వైద్యంతో అనుభవంగల ప్రవయిటు ప్రాక్టీషనర్లకు ఆంధ్రప్రభుత్వంకూడా రిజిస్ట్రేషన్ ఇచ్చి, రూరల్ డిస్పెన్సరీలలో వీరిని డాక్టర్లుగా నియమించి వారి సేవలను వుపయోగించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

జిల్లా సంఘానికి అధ్యక్షుడుగ శ్రీ జి. ఎన్. రాజేశ్వరం (నెల్లూరు), ఉపాధ్యక్షుడుగ శ్రీహరినారాయణ (కావలి), కార్యదర్శిగ శ్రీ బాబురావు (మైపాడు), సంయుక్త కార్యదర్శిగ శ్రీ కృష్ణమూర్తి (నాయుడుపేట) ఎన్నుకోబడిదారు.

–ఓ. వి.

సానుభూతి

జిల్లా గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ వల్లూరు దశరథరామయ్య (వల్లూరు –నెల్లూరుతాలూకా) తండ్రి శ్రీ రామానాయుడు కాలధర్మం చెందారు. శోకవ్యగ్ర.

తండ్రిని కోల్పోయిన శ్రీ దశరథరామయ్యకు మా సానుభూతి.

ఐచ్ఛి స్కాలర్‌షిప్పు

ఐచ్ఛి హైస్కూలు విద్యార్థుల స్కాలర్‌షిప్పులకుగా శ్రీ వెజవాడ గోపాలరెడ్డిగారు పిర్వరదిన నిధి 1966-67 లో రూ 102-50 లు వడ్డీరూ, అందులోనుండి రూ 57-50 లు ఇద్దరువిద్యార్థులకు స్కాలర్‌షిప్పు ఇవ్వగా రూ 1810 లు నిల్వశేలినట్లు శ్రీ మేనకూరు వరదారెడ్డిగారు తెలియజేస్తున్నాడు.

వరదారెడ్డిగారు నిధిమొత్తాన్ని పెంచుతున్నారుగాని, వడ్డీ అయినా పూర్తిగా స్కాలర్‌షిప్పులకు వినియోగించడం లేదే అనే మా పాత విమర్శను పునరుద్ఘాటిస్తున్నాము. ——

పంచాంగం

వృష్టి

జూన్ 22 తేది మొదలు జూలై 7 తేదిలోగా వర్షించు యోగములు కలవు.

ఆరుద్రకార్తె

జూన్ 22 తేది మధ్యాహ్నం 2-15 గంటలకు ఆరుద్రకార్తె ప్రవేశం

వీరువాక

జూన్ 22 తేది వీరువాక పూర్తిమ. ఇందు వృషభపూజచేసి వ్రవంగ వంటకు వీరువాక భూకృషిచేయుట పూర్ణవంటలకు హేతువు.

జూన్ తిథులు

17	శని	దశమి	రా	8-42 గం వ.
18	ఆది	ఏకాదశి	సా	6-06 గం వ.
19	సోమ	ద్వాదశి	మ	3-34 గం వ.
20	మంగళ	త్రయోదశి	మ	1-10 గం వ.
21	బుధ	చతుర్దశి	మ	11-17 గం వ.
22	గురు	పూర్ణిమ	ఉ	9-43 గం వ.
23	శుక్ర	కృష్ణపాడ్యమి	ఉ	8-32 గం వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

——

అత్యుత్తమ శిక్షణకు - ప్రత్యేక శ్రద్ధకు - మంచి ఫలితములకు
17 సంవత్సరములుగా పేరుపొందిన విద్యాసంస్థ

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజ

51, (మంటపాలు) అచారిపీధి–నెల్లూరు (స్థా: 1950)

అడ్మిషన్లు ప్రారంభమైనవి – వెంటనే చేరండి.

ఆంధ్రమెట్రిక్, S. S. L. C. ఎస్. వి. మెట్రిక్.

క్లాసులు : 21-6-67 నుండి ప్రారంభం

బాలికలకు ప్రత్యేక తరగతులు గలవు - 3-వఫారము చదివినవారు 1 సంవత్సరములోను - 1, 2 ఫారములు చదివినవారు 2 సంవత్సరములలోను S. S. L. C. ప్యాసగునట్లు చేయగలము.

బాలురకు తక్కువ ఖర్చుతో భోజనవసతిగల హాస్టలు గలదు, మా దిర్టట్యుటోరియల్ అనుభవమే మీకు గ్యారంటీ.

చేరండి – తప్పక విజయము పొందగలరు.

— డి. శ్రీనివాసరావు — (ప్రిన్సిపాల్.)

కనివిని ఎరుగని ఘనవిజయమును సాధించిన కాలేజి!

లక్ష్మీ ట్యుటోరియల్ కాలేజి

(స్టేటుబ్యాంకు ఎదురుగా – కలెక్టరుఆఫీసువద్ద)

ఆచారిపీధి — నెల్లూరు.

మార్చి మెట్రిక్యులేషన్ పరీక్ష ఫలితములు:–

పి. వి. రమణయ్య	– ఫస్ట్‌క్లాస్	–	5012
సుబ్బరామిరెడ్డి	– ఫస్ట్‌క్లాస్	–	5212
Md. నలామ్‌అలీ	– సెకండ్‌క్లాస్	–	10097
సి. పోలిరెడ్డి	– సెకండ్‌క్లాస్	–	5180

మిగిలినవారు థర్డ్‌క్లాసులో పాసైరి - క్లాసులు వచ్చినవారందరు 4-వఫారంలోవుగా చదివి మా సంస్థయందు 10 నెలల ఉత్తమశిక్షణతో మొట్టమొదటి సారి పాసైరి - 3-వఫారం వరకు చదివినవారిని ఒక్క సంవత్సరములో మెట్రిక్యులేషన్ లేక S. S. L. C. (బాలికలు) పరీక్షలో కృతార్థులగునట్లు చేయుటకు హామీ యివ్వగలము – P. U. C. 7-వఫారము, S. S. L. C. మెట్రిక్యులేషన్ (ఆంధ్ర అండ్ వెంకటేశ్వర) క్లాసులు జరుగుచున్నవి.

వెంటనే చేరి విజయము పొందండి

వివరములకు:– జి. శ్రీనివాసరావు - ప్రిన్సిపాల్.

Edited, Printed and Published by N. Sree Ramamurtahy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)